# క్రైస్తవ ప్రాథమిక పాఠములు

(క్రైస్తవుడగుటకు ప్రతివ్యక్తి తప్పక నేర్చుకోవలసిన పాఠములు)

# Basic Lessons of CHRISTIANITY

(Lessons every one should know to become a Christian)



**CHRISTIAN GROWTH PUBLICATIONS**
Rajahmundry.

First Print —————— 2019 Aug. 12 —————— 1000 copies

Rs. **50**/-

**CHRISTIAN GROWTH PUBLICATIONS**
© Church of Christ, Rajahmundry.

*For more copies and many other books and Tracts*

**CHRISTIAN GROWTH PUBLICATIONS**
C/o. CHURCH OF CHRIST
# 58-24-22, Sanjeevayya Nagar, Near CTRI, Panasachettu Centre,
**RAJAHMUNDRY - 533 105,** E.G.Dist., A.P., S.India.
s_johnpreacher@yahoo.com svijpra@yahoo.co.in
Ph. : + 0883 - 2463541, +09346952065, +07032087752

# FORWARD

*Bible is the book of GOD given to all mankind of this world. It is the only book of God to us. If you Read the Bible and Pray, you will Grow Grow Grow. Closed Bible never opens your mind.*

*God reaveled us all the things which are needed for mankind to know in the Bible. It is the only book, which helps us to know about our life and the purpose of life and destiny of life. It is our duty to study to know the facts of the God's word.*

*We should learned the word of God in a proper and systamatic study. Every preacher should also know the word of God in proper and systamatic way to preach and to save the souls. It really helps us to live christian life until the death.*

*S. Vijaya Prakash, my son, learned these lessons, mainly from Bro. B. Joshua of Eluru and from B. Jeevan of Vijayawada. I am thankful and grateful for them to make my son a good preacher.*

*This book will help you to know the word of God in a order. I hope that all of us use this book in preaching and teaching the word of God to save many souls and for the edification of your local church. However, the Bible is the ultimate authority to stand.*

*And I am thankful and grateful to all the brothers & sisters who worked to publish this book.*

*Thanking you,*

*Your Brother in Christ,*

Dt.12-08-2019 **- *Sannikanti John.***

# Acknowledgments

*Greetings to all. Since many years I have been thinking to make Basic Bible Lessons available to all. These lessons are not my own. Though I am a son of a preacher and have been learning the word of God since my childhood. I could not able to learn the Word of God fully and in a order.*

*After learning this basic lessons from Bro. P. Issac of Visakhapatnam for the first time, when I was studying in Andhra University. I realised that it is the systamatic study of the bible to learn. After learning from him for the first time I learned these lessons from B. Joshua garu of Eluru and from B. Jeevan garu of Vijayawada in Timothy Bible School, Jangareddy gudem and in many places over many years. I have started teaching these lessons as soon as I started preaching work and got good results by converting people.*

*I am thankful and grateful to many preachers and teachers, who has influenced me. When I was studying in Piedmont Road School of Preaching, Visakhapatnam, Bro. Ken Perkins of GA, USA and Bro. B. Alfred of Sathiwada has taught me the word of God.*

*I am grately influenced by Bro. Damon I. Vincent of MO, USA, who has influenced me lot and encouraged me in preaching the word of God and in leading the congregation. He encouraged me to visit Orissa state, India to Preach.*

*I am thankful and grateful to brothers & sisters in christ, who helped me in prepare in this book, my mother Sis. S. Mary, my brother-in-law Bro. B. Vidya Sagar, Bro. S. Sattibabu of Kakinada, Bro. N. Suneel Kumar of Vijayawada, Bro. K. Srinu Babu & Bro. B. Anand Peter of Eluru, Bro. Ch. Chinnayya of Vizag, Bro. M. Mohan Daniel of Guntur and Bro. B. Vijay Kumar of Tirupathi.*

*It is useful to you in knowing the truth, obeying the truth. However, Bible is the ultimate authority to know the truth. You are always welcome and free to give your valuable suggestions of this book.*

*Thanking you,* *Your Brother in Christ*

Dt. 12-08-2019 ***- S. Vijaya Prakash***

# విషయసూచిక

| నెం. | పాఠము | పేజి నెం. |
|---|---|---|
| 1. | దేవుడు ఉన్నాడా? | 1 |
| 2. | దేవుడు ఎవరు? (దేవుని గుణలక్షణములు) | 3 |
| 3. | దేవత్వము (తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ) | 7 |
| 4. | బైబిలు దేవుని గ్రంథము | 12 |
| 5. | బైబిలు వినువారికి హెచ్చరికలు | 17 |
| 6. | బైబిలు బోధించువారికి హెచ్చరికలు | 20 |
| 7. | దేవుడు మానవుని పుట్టించుటలో ఉద్దేశ్యము (దేవుని సంకల్పము) | 22 |
| 8. | దేవుడు మానవుని రెండు భాగములు గల వానిగ నిర్మించెను | 26 |
| 9. | దేవుడు మానవుని కొన్ని సహజకోరికలు గల వానిగ నిర్మించెను. | 29 |
| 10. | సాతాను గూర్చి | 32 |
| 11. | మానవ పతనము (ఆత్మీయ మరణము) | 37 |
| 12. | దేవుని యేర్పాటు (ఆత్మీయ మరణమునొందిన మానవుని బ్రతికించుటకు) | 40 |
| 13. | దేవుని రాజ్యము (దేవుని పరిపాలన) | 43 |
| 14. | రెండు ఆత్మీయ స్థితులు (క్రీస్తునందలి ఆశీర్వాదములు - లోకమునందలి శాపములు) | 46 |
| 15. | పాపము నుండి విడుదల | 49 |
| 16. | నీతిమంతులుగా తీర్చబడుట | 54 |
| 17. | నిబంధనలు (దేవుడు మానవులతో చేసిన నిబంధనలు) | 56 |
| 18. | ధర్మశాస్త్రం నుండి విడుదల (పాతనిబంధన కొట్టివేయబడెను) | 59 |
| 19. | క్రొత్తనిబంధన (నేడు మానవులతో దేవుడు చేసిన నిబంధన) | 62 |
| 20. | సత్యవాక్యమును సరిగా విభజించుట | 65 |
| 21. | నిత్యజీవము (మరణము నుండి విడుదల) | 70 |
| 22. | పరిశుద్ధాత్మ | 74 |
| 23. | సంఘము | 79 |
| 24. | క్రొత్త జన్మ (బాప్తిస్మము) | 85 |

*Complied & Edited by*

**S. VIJAY PRAKASH,** Preacher

**N. SUNEEL KUMAR,** Preacher

**S. SATHI BABU,** Preacher

*Bro. Busi Vidya Sagar, SBI Dy. Manager, has sponsored to print this book showing gratitude to God for his son, B. Vijay Sundar's success in getting B.Tech admission in JNTU, Kakinada, E.G.Dist., A.P.*

# 1. దేవుడు ఉన్నాడు

- దేవుడు ఉన్నాడని నమ్ముటతో ఒకని యొక్క ఆత్మీయ జీవితము ప్రారంభమగును.
- అయితే దేవుడు ఉన్నాడని విశ్వసించుట ఎట్లు ?
- దేవుడు = స్వయంభవుడు (God is self existed)
- దేవుడు ఆత్మ స్వరూపి – యోహాను 4:24 (God is Spirit)
- అనగా భౌతికమైన రూపురేఖలు లేనివాడు (having no physical substance). గనుక మన బాహ్యనేత్రములకు కనిపించడు.
- కంటికి కనిపించని వానిని ఉన్నాడని నమ్ముట ఎట్లు ?
- కంటికి కనిపించకపోయినప్పటికీ ఉన్నవని నమ్మేవి : **ఉదా.** :- గాలి, ప్రాణం, కరెంటు మొ॥

**దేవుడు ఉన్నాడనుటకు గల ఆధారములు :**

**1. సృష్టి ఆధారము** (Creation is the Evidence) :

రోమా 1:19–20 – దేవుడు ఉన్నాడనుటకు సృష్టి ఆధారమైయున్నది.
సృష్టి (Creation) – సృష్టికర్త (Creator)


- సృష్టి ఉన్నది అంటే ఈ సృష్టిని సృష్టించిన సృష్టికర్త ఉన్నాడు.

కీర్తన 19:1–4 – ఈ సృష్టి సృష్టికర్తయైన దేవుని మహిమను వివరించుచున్నది.

యోబు 12:7–9 – ఈ సృష్టిని గూర్చి ఆలోచించిన, విచారించినా, అది నీకు దేవుడు ఉన్నాడని బోధించును, తెలియజేయును.

అపొ.కా॥ 14:17 – దేవుడు ఉన్నాడనుటకు ఈ సృష్టి సాక్ష్యమైయున్నది.

**2. సృష్టిలోని క్రమబద్ధత ఆధారము** (Order in the creation is evidence) :







1 గంట – 60 ని॥లు
1 రోజు – 24 గం॥లు
(భూమి తనచుట్టూ తాను ఒకసారి తిరిగితే)
1 నెల – 30/31 రోజులు
(చంద్రుడు భూమిచుట్టూ ఒకసారి తిరిగితే)
1 సంవత్సరం – 365/366 రోజులు
(భూమి సూర్యునిచుట్టూ ఒకసారి తిరిగితే)

- దేవుడు సృష్టికర్త మాత్రమే కాదు, ఈ సర్వసృష్టిని నడిపించువాడైయున్నాడు.

అపొ.కా॥ 17:24 – దేవుడు సర్వసృష్టికి ప్రభువైయున్నాడు (పాలించుచున్నాడు / నడిపించుచున్నాడు) (నెహెమ్యా 9:6).

యిర్మీయా 33:26 – దేవుడు భూమి, ఆకాశములకు విధులు నియమించెను (కీర్తన 148:6–10).

ఆది కాం॥ 1:14; 8:22 – దేవుడు దినములు, మాసములు, ఋతువులు యేర్పడునట్లు చేయుచున్నాడు (యోబు 38 & 39 అధ్యా॥లు).

అపో.కా॥ 14:17 – దేవుడు ఆకాశమునుండి వర్షము – ఫలవంతములైన ఋతువులు – ఆయా ఋతువులలో వచ్చు ఆహారమును – అనుగ్రహించు చున్నాడు.

3. **మానవుడు ఆధారము** (Human beings are the Evidence) :

కీర్తన 100:3 – దేవుడే మనలను సృష్టించెను. మనలను మనమే నిర్మించుకొనలేదు.

కీర్తన 139:13-14 – మానవుని, అతనిలోని ప్రతి అంతరింద్రియమును దేవుడు సృష్టించెను.

అపో.కా॥ 17:26 – ఈ భూమిమీద నున్న ప్రతిమానవుడు దేవుని వలన సృష్టించబడిన వాడైయున్నాడు.

అపో.కా॥ 17:25, 28 – మనము ఈ భూమిపై దేవుని వలన బ్రతుకుచున్నాము (యోబు 14:5; ద్వితీ. 30:29, 32, 39)

4. **యేసుక్రీస్తు ఆధారము** (Jesus Christ is the Evidence) :

యోహాను 1:18 – యేసుక్రీస్తు దేవునిని మానవులకు బయలుపరచెను. (జీవితం ద్వారా – మత్తయి 6:9-10; యోహాను 14:8-9, బోధలద్వారా – మత్తయి 5:48)

- యేసుక్రీస్తు రోమా చక్రవర్తియైన సీజర్ అగస్టస్ పరిపాలించుచున్న కాలంలో ఈ భూమిపై జన్మించెను – లూకా 2:1-2.
- ఆ మహోన్నతమైన గొప్ప సంఘటన మానవచరిత్రను క్రీ॥పూ॥ మరియు క్రీ॥శ॥ అని విభజించెను.
- క్రీస్తు జన్మించెననుటకు క్యాలెండరు ఆధారమైయున్నది.
- ఈరోజు తారీఖు 20/11/2018 అనగా క్రీస్తు జన్మించి ఇంతకాలం అయ్యింది అని అర్థమైయున్నది.

5. **బైబిలు ఆధారమైయున్నది** (Bible is the Evidence) :

గ్రంథము —— గ్రంథకర్త  Book —— Author

బైబిలు —— దేవుడు  Bible —— God

2తిమోతి 3:16 – దైవావేశము వలన కలిగెను. God Breathed

2పేతురు 1:21 – పరిశుద్ధాత్మ ప్రేరేపణ వలన కలిగెను. by the inspiration of Holy Spirit

**ముగింపు :**

రోమా 1:20 – ఇన్ని ఆధారములు ఉన్నప్పటికి దేవునిని నమ్మకపోతే నిరుత్తరుడైయున్నాడు, క్షమాపణలేదు.

కీర్తన 14:1 – దేవుడు లేడని బుద్ధిహీనుడు తన హృదయములో అనుకొనును, వారు చెడిపోయినవారు, అసహ్యకార్యములు చేయుదురు (కీర్తన 53:1).

# ౨. దేవుని గుణలక్షణములు

- దేవుడు ఉన్నాడు అని నమ్మిన తర్వాత, ఎవరు దేవుడో తెలుసుకొనవలెను.
- సృష్టికర్తయైన దేవుడు ఒక్కడే.
- ఈలోకంలో అనేకమంది దేవుళ్ళు (అనబడేవారు) కలరు. అయితే ఎవరు దేవుడైయున్నాడు?
- లోహములను గుణమును బట్టి చెప్పగలము (ఇనుము, వెండి, బంగారము, రాగి). మనుష్యులను వారి యొక్క గుణములను బట్టి చెప్పగలము. దేవునిని కూడా ఆయనలో ఉన్న గుణలక్షణములను బట్టి గుర్తించగలము.

**1) దేవుడు ఎవరు ? ఎందుకు తెలుసుకోవలెను ?** (అపొ.కా॥ 17:24-31)

ఎ. దేవుడు సృష్టికర్త (God is the creator) – ఈ సృష్టినంతటిని దేవుడు సృష్టించెను. ఇక ఎవ్వరునూ సృష్టించలేదు (అపొ.కా॥ 14:15-17).

బి. దేవుడు నీ సృష్టికర్త (God is your creator) – దేవుడు మానవులను సృష్టించెను. నిన్ను నీవు సృష్టించుకోలేదు. ఈ శరీరం మరియు శరీరంలోని ప్రతి అంతరింద్రియము దేవుని సృష్టియైయున్నది. దేవుడు నీ తండ్రి. నీవు ఆయన సంతానము (అపొ.కా॥ 15:25-28).

సి. రక్షణ కొరకు (God is the saviour) – దేవుడే మానవులను రక్షించగలడు. మరెవ్వరిద్వారా మానవులకు రక్షణ కలుగదు. గనుక, రక్షణకొరకు మానవులు దేవునిని తెలుసుకోవలెను (యోహాను 3:16; అపొ.కా॥ 4:12).

డి. నిత్యజీవము (Eternal life) – ఈ భూమి మీద జీవితం అశాశ్వతం. మనము ఈ భూమిపై యాత్రికులము, పరదేశులమైయున్నాము. మానవులు నిత్య నాశనమును తప్పించుకొని నిత్యజీవము పొందుట కొరకు నిజమైన దేవునిని తెలుసుకోవలెను (యోహాను 3:16).

**2) దేవుని తెలుసుకొనుటకు మానవ ప్రయత్నములు :**

దేవుని తెలుసుకొనుటకు మానవుడు ఎంతోకాలముగ ప్రయత్నించుచున్నాడు. ఈ ప్రయత్నములన్నిటి మూలముగ అనేక క్రొత్తక్రొత్త సిద్ధాంతములు, అనేకమంది క్రొత్త దేవుళ్ళు పుట్టుకొని వచ్చిరి.

ఎ. సృష్టిని పూజించుట – సూర్యచంద్ర నక్షత్రములను, ప్రకృతిని, ప్రకృతిలోని ప్రతిదానిని దేవునిగా భావించిరి.

బి. మానవుడు దేవుడయ్యెను – రాజులు, చక్రవర్తులు, యుద్ధవీరులు గొప్ప గొప్పవారిని, పితరులను, కుటుంబ పెద్దలను, సాటిమానవులను పూజించిరి.

సి. దేవుడు లేడు – కొందరు ప్రయత్నం చేసి చేసి దేవుడు లేడు అనే భావనకు వచ్చిరి.

✦ అయితే దేవునికి ఉన్న గుణలక్షణములను బట్టి ఆయనను గుర్తించగలము. దైవలక్షణములు ఉన్న వానిని మాత్రమే దేవుడు అనవలెను.

## 3) దేవుని గుణలక్షణము (Attributes of God) :

దేవుని అదృశ్య లక్షణములు

రోమా 1:20

| I. నిత్యశక్తి | II. దేవత్వము |
|---|---|
| (శక్తికి సంబంధించిన లక్షణములు) | (స్వభావమునకు సంబంధించిన లక్షణములు) |

- దేవుని లక్షణములు : 1) నిత్యశక్తి, 2) దేవత్వమునకు సంబంధించినవై యున్నవి.

## I. నిత్య శక్తి (శక్తికి సంబంధించిన లక్షణములు) :

**1. సర్వశక్తిమంతుడు (Omnipotent)** : ఆది. 17:1

దేవుడు సర్వశక్తిమంతుడు = సమస్తమును చేయగలవాడు, అసాధ్యమైనది లేదు. అనగా పరిమితిలేని, హద్దులులేని గొప్ప శక్తిమంతుడైయున్నాడు. దేవుడు తన సర్వశక్తిచేతనే ఈ సృష్టినంతటిని నిర్మించెను. (ఆది కాం॥ 18:4, యెషయా 40:21–24, 45:2, కీర్తన 24:1–2). అదేవిధముగా దేవుడు తన సర్వశక్తిచే ఈ సృష్టినంతటిని పాలించుచున్నాడు. (ఆది. 1:14–18, 8:22, కీర్తన 148:5–10, అపొ.కా॥ 14:17; యిర్మియా 5:24, కీర్తన 147:5, 8–9, 15–18).

ఎవరు సర్వశక్తిమంతుడో ఆయనే దేవుడు.

**2. సర్వజ్ఞుడు (Omniscient)** : కీర్తన 139:1–6

దేవుడు సర్వజ్ఞాని = అన్ని తెలిసిన వాడు. ఈ సృష్టి అంతటిలో ఆయన సర్వశక్తి మాత్రమేకాదు, ఆయన సర్వజ్ఞత కూడా కనిపించును. ఈ సృష్టియొక్క నిర్మాణము మరియు నిర్వహణ దేవునియొక్క సర్వజ్ఞతను తెలియజేయును.

దేవుడు భూత, భవిష్యత్తు, వర్తమానకాలములను యెరిగినవాడై యున్నాడు. దేవుడు అన్ని శాస్త్రములు, అన్ని భాషలు, అందరి హృదయ అంతరంగములు యెరిగినవాడు. ఆయన జ్ఞానమునకు మితిలేదు (యెషయా 40:13–14; కీర్తన 147:5). మనిషి పరిమితమైన జ్ఞానం కలవాడైయున్నాడు.

ఎవరు సర్వజ్ఞుడో ఆయనే దేవుడు.

**3. సర్వాంతర్యామి (Omnipresent)** : కీర్తన 139:7–9

దేవుడు సర్వవ్యాపి = అంతటా ఉన్నవాడు. దేవుడు ఈ భూమి ఆకాశముల యందంతట ఉన్నవాడైయున్నాడు. ఆయన అన్ని సమయములలో, అన్నిచోట్ల వున్నవాడై యున్నాడు (యిర్మియా 23:23–24) ఆయనను ఈ భూమి ఆకాశములు పట్టజాలవు. దేవునికి ఒక గుడి కట్టి అందులో పెట్టలేము. (అపొ.కా॥ 7:50, 17:24, 2దిన వృ. 2:6, యెషయా 66:1–2). మానవుడు ఒక సమయములో ఒకచోట మాత్రమే ఉండగలడు.

ఎవరు సర్వాంతర్యామో ఆయనే దేవుడు.

**4. నిత్యుడు (God is eternal)** : నిర్గమ 3:14

దేవుడు నిత్యుడు = ఎల్లప్పుడు ఉన్నవాడైయున్నాడు. అనగా దేవుడు స్వయంభవుడు, తనకుతానుగా వున్నవాడైయున్నాడు (Self existed). “నేను ఉన్నవాడను, అనువాడనై యున్నాను” (Iam that Iam) (నిర్గమ 3:14). దేవుడు సృష్టికి పూర్వమే వున్నవాడై, అన్నికాలములలో అన్ని యుగములలో వున్నవాడైయున్నాడు (కీర్తన 90:1–2, యెషయా 40:28). దేవుడు అమరుడు, అక్షయుడు, శాశ్వతుడు, నిరంతరముండువాడు, శాశ్వతుడు (రోమా 1:23, 1తిమో. 1:17, 6:16, 1:7; దాని. 4:34). మానవుడు నిత్యుడు కాడు.

ఎవరు నిత్యుడో ఆయనే దేవుడు.

**5. ఆత్మస్వరూపి (God is spirit)** : యోహాను 4:24

దేవుడు ఆత్మస్వరూపి = ప్రకృతి సంబంధి కాడు, శరీరసంబంధి కాడు, అదృశ్యుడు. అనగా దేవుడు భౌతిక సంబంధమైన రూపురేఖలు లేనివాడు. మానవదేహము వంటి దేహముగాని, మరి యేయితర భౌతిక దేహము లేదా రూపము గలవాడు కాడు.

భూమి ఆకాశముల యందంతట వ్యాపించి యుండు ఆత్మస్వరూపియై యున్నాడు. గనుక దేవుని రూపమును మనుష్యుల యొక్కయు, పక్షుల యొక్కయు, పశువుల యొక్కయు, మృగముల యొక్కయు ప్రతిమా స్వరూపముగా మార్చరాదు (రోమా 1:23, 25). దేవుడు అక్షయుడు, సమస్త సృష్టి, సృష్టిలోని ప్రతిజీవి, పదార్థము క్షయమై పోవునవై యున్నవి (1తిమోతి 1:17, యెషయా 40:18–20, నిర్గమ 20:4). మానవుడు భౌతికమైన శరీరం కలవాడు.

ఎవరు ఆత్మస్వరూపియో ఆయనే దేవుడు.

## II. దేవత్వము (స్వభావమునకు సంబంధించిన లక్షణములు)

**6. పరిశుద్ధుడు (God is Holy)** : లేవీ. 19:2, 1పేతురు 1:14

దేవుడు పరిశుద్ధుడు = పాపములేని వాడు. దేవుడు పాపికాడు, పాపము చెయ్యడు. ఆయనలో పాపము వుండదు. దేవుడు పరిశుద్ధుడైయున్నాడు గనుక నావలె పరిశుద్ధులుగా వుండుమని మానవులకు ఆజ్ఞాపించెను (లేవీ. 19:2, 1పేతురు 1:14, ద్వితీ. 32:4, యోబు 34:12) దేవుడు నీతిమంతుడు, న్యాయవంతుడు (కీర్తన 119:137, 11:7, 145:17), దేవుడు అబద్ధమాడడు (సంఖ్యా. 23:19; తీతు 1:2), సత్యవంతుడు (రోమా 3:4), పక్షపాతికాడు (అపో.కా॥ 10:34). అన్యాయస్థుడు కాడు (హెబ్రీ 6:7; యోబు 34:10). దేవుడు తన క్రియలన్నిటిలో నీతిమంతుడు (ప్రకటన 15:3, 16:7, 19:2). పరిశుద్ధతనుబట్టి దేవుని వంటి వాడెవడును లేడు, ఆయనే దేవుడై యున్నాడు (నిర్గమ 15:11). మానవుడు పాపియైయున్నాడు, పరిశుద్ధుడు కాడు.

ఎవరు పరిశుద్ధుడో ఆయనే దేవుడు.

**7. ప్రేమాస్వరూపి (God is Love)** : 1యోహాను 4:8

దేవుడు ప్రేమస్వరూపి (అగాపే) = ఆయనే ప్రేమ. ప్రేమ అనగా ప్రాణము పెట్టుట. దేవుని ప్రేమ అపారమైనది, ఇంతయని కొలువలేము. "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను" (యోహాను 3:16). దేవుని ప్రేమ పవిత్రమైనది. దేవుడు కనికరము, దయ, దీర్ఘశాంతము, విస్తారమైన కృపా సత్యములు గలవాడైయున్నాడు (నిర్గమ 34:6). దేవుడు కృప చూపుచున్నాడు, ఓర్పు, దీర్ఘశాంతము కలవాడైయున్నాడు (రోమా 3:24-25). మానవులు పాపులై ఆయనకు శత్రువులమై యున్నప్పుడు తానే మొదట ప్రేమించి, మనలను నీతిమంతులుగా తీర్చుటకు దేవుడు తన కుమారుని పంపించెను. మన పాపములకు ప్రాయశ్చిత్తముగా ఆయనను అర్పించెను (రోమా 5:7-11), 3:24-26). దేవుడు అంతటి ప్రేమాస్వరూపి (1యోహాను 3:16, ఎఫెసీ. 2:4).

ఎవరు మానవులపట్ల ప్రేమాస్వరూపియైయున్నాడో ఆయనే దేవుడు.

**8. ఉగ్రుడు (Wrath of God)** : రోమా 2:8-9, ఎఫెసీ. 2:3

దేవుడు ఉగ్రుడు = కోపము గలవాడు. దేవుడు ప్రేమాస్వరూపి మాత్రమేకాదు, ఉగృడు కూడానైయున్నాడు. దేవుడు పరిశుద్ధుడు, పాపి మారుమనస్సు పొందితే క్షమించును, ఎంత ఘోర పాపినైనను క్షమించును గాని పాపమును అంగీకరించడు, అనుమతించడు, సహించలేడు. పాపము పట్ల తన కోపమును, ఉగ్రతను చూపించి శిక్షించును, తీర్పుతీర్చును (నిర్గమ 20:5; సంఖ్యా. 20:12, లేవీ. 22:32, 10:3; హెబ్రీ 12:29; రోమా 1:18).

ఎవరు పాపముపట్ల ఉగ్రుడైయున్నాడో ఆయనే దేవుడు.

**ముగింపు :**

దేవుని గూర్చి ఇంతవరకు పేర్కొన్న లక్షణములు ప్రాధమికముగా దేవుని గూర్చిన గుణలక్షణములైయున్నవి. ఎవరైతే ఈ గుణలక్షణములు (దైవత్వము) కలిగియున్నారో ఆయనే దేవుడైయున్నాడు. మీరు దేవుడని కొలిచేవానిలో ఈ లక్షణములు కలవా ! ఈ లక్షణములన్ని కలిగిన దేవుని పేరు, యెహోవా (నిర్గమ 33:19).

- ఈ గుణలక్షణములు గల దేవుడు ఒక్కడే.
- ఆయనే నీ తండ్రి.
- నీ సృష్టికర్త (1కొరింథీ. 8:6).

# 3. దేవత్వము

**ఉపోద్ఘాతము :**

- దేవత్వము Godhead, Deity, Divinity, Godhood
- దేవత్వము అనగా దేవుని స్వభావము.
- మానవత్వము = మానవ స్వభావము. పశుత్వము అనగా పశుస్వభావము.
- దేవుడు (God) మరియు దేవత్వము (Godhead) అనుపదములు సమానార్థ పదములైయున్నవి.
- "దేవత్వము" (Godhead, Deity) అను పదము దేవుని యొక్క స్థితి లేదా స్వరూపమును తెలియజేయు పదమైయున్నది (Divine Nature or Essence of God).
- దేవత్వము (Godhead, Deity) తండ్రి, కుమారుడు & పరిశుద్ధాత్మ (Father, Son & Holyspirit)ను వివరించును.
- దేవత్వము (Deity, Godhead) దేవుడు దైవగ్రంథమునందు బయలుపరచిన పదమైయున్నది. అయితే మనకు బాగుగా పరిచయమున్న పదము త్రిత్వము (Trinity). ఈ పదము దేవుడు బయలుపరచిన పదము కాదు, మానవుడు తయారుచేసిన పదమైయున్నది.
- ప్రతి క్రైస్తవుడు దేవత్వము (తండ్రి, కుమారుడు & పరిశుద్ధాత్మ)ను గూర్చి ఎవరి స్థానం ఏమిటి? ఎవరి పాత్ర ఏమిటి? మరియు ఎవరిని ఎలా సంబోధించవలెను? మనము అవగాహన కలిగి యుండవలెను.
- నేటి క్రైస్తవులకు దేవత్వము (తండ్రి, కుమారుడు & పరిశుద్ధాత్మ)ను గూర్చిన అవగాహన లేదు. ఎవరి స్థానం ఏమిటి? ఎవరి పాత్ర ఏమిటి? మరియు ఎవరిని ఎలా మనము సంబోధించవలెను? కనీస అవగాహనను కలిగిలేరు.
- దేవత్వములోని వ్యక్తులను గూర్చిన (తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ) వివరణ బైబిలునందలి అన్ని అంశములలోను కనిపించును.
- దేవత్వమును గూర్చిన (తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ) అవగాహన లేకుండా క్రైస్తవ్యమును అర్థము చేసుకోలేము.

**పాఠము :-**

## I. దేవుని వాక్యములో దేవత్వము గూర్చిన వివరణ (Godhead in the Word of God)

**ఎ. దేవత్వము –** 1. అపొ.కా॥ 17:29 – దేవత్వము (God head, Deity)

2. రోమా 1:20 – దేవత్వము (God head, Deity)

3. కొలస్సీ. 2:9 – దేవత్వము (God head, Deity)

**బి. దేవుడు (God) అనుపదమునకు ఉపయోగించబడిన మూలపదములు :**

1. **ఎలోహిమ్ (Elohim) (హెబ్రీ) :** ఆది 1:1 – "ఆదియందు దేవుడు (ఎలోహిమ్) భూమి ఆకాశములను సృజించెను". ఇక్కడ "ఎలోహిమ్" (elohim) అనుపదము బహువచన (plural) పదము, అయితే వాక్య నిర్మాణము (sentence construction) మాత్రము యేకవచన (singular)మై యున్నది, "సృజించెను".

2. **థియోస్ (Theos) (గ్రీకు) :** ఎలోహిమ్ అని ఉపయోగించబడిన పాతనిబంధన పదమునకు, థియోస్ (దేవుడు) అని క్రొత్తనిబంధనలో పదము ఉపయోగించబడెను.

3. YHWH (or) JHWH (or) Yahweh (or) Jehovah (Hebrew) = Lord, ప్రభువు, Adonai (Greek) = Lord, ప్రభువు

**సి. దేవుడు (Elohim) బహుళత్వపు (Plural) పదమైయున్నది.**

1. ఆది కాం॥ 1:26 – "**దేవుడు** (elohim) **మన** స్వరూపమందు, **మన** పోలికచొప్పున నరులను చేయుదము" (దేవుడు బహు వచనము).

2. ఆది కాం॥ 1:27 – "**దేవుడు** (elohim) **తన** స్వరూపమందు మానవులను సృజించెను" (దేవుడు యేకవచనము).

3. ఆది కాం॥ 3:22 – "**దేవుడైన యెహోవా** (Lord God) ఇదిగో మంచి చెడ్డలను యెరుగునట్లు ఆదాము **మనలో** ఒకని వంటివాడాయెను" (దేవుడు బహువచనము).

4. ఆది కాం॥ 11:7 – "అప్పుడు **యెహోవా** – గనుక **మనము** దిగిపోయి" (దేవుడు బహువచనము).


5. యెషయా 6:8 – "**ప్రభువు – మా** నిమిత్తము ఎవడు పోవును" (దేవుడు బహువచనము).

- దేవుడు, దేవత్వములోని వేరొక వ్యక్తులతో మాట్లాడునప్పుడు బహువచనము (plural) కనిపించుచున్నది, అయితే మనకు తెలియజేయునప్పుడు ఒకటిగా (one-ness) యేకవచనము (singular) కనిపించుచున్నది.

- దేవత్వములోని వ్యక్తులు ఒకే స్వరూప స్వభావ లక్షణములు కలిగి, సంపూర్ణముగా ఏకమైయున్న ముగ్గురు వ్యక్తులైయున్నారు.

## II. దేవత్వము (God head, Deity)లో ముగ్గురు వ్యక్తులు ఉన్నారు :

- దేవత్వము (God head, Deity) = తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ (Father, Son & Holyspirit)
- దేవత్వమును గూర్చి అర్థము చేసుకొనుటకు ఉపయోగించబడిన రేఖాచిత్రములు (Diagrams)




1. ఆది. 1:1, కొలస్సీ 1:16 – దేవుడు, దేవుని ఆత్మ, యేసుక్రీస్తు
2. మత్తయి 3:16–17 – తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ
3. యోహాను 14:16 – తండ్రి, యేసుక్రీస్తు, ఆదరణకర్త (పరిశుద్ధాత్మ)
4. మత్తయి 28:19 – తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ
5. 1పేతురు 1:1–2 – తండ్రి, యేసుప్రభువు, ఆత్మ
6. యోహాను 8:16 – తండ్రి, యేసుప్రభువు, పరిశుద్ధాత్మ

- దేవత్వమునకు తండ్రి శిరస్సు (head) – 1కొరింథీ. 11:3.

## III. ముగ్గురు దేవత్వము గలవారైయున్నారు.

1. తండ్రియైన దేవుడు – తండ్రిని గూర్చి దేవుడు అని బైబిలుయంతయు అనేక లేఖనములలో సంబోధించబడెను (యోహాను 6:27; ఎఫెసీ. 6:23). దేవత్వమునకు శిరస్సు (1కొరింథీ. 11:3). యేసుక్రీస్తుకు తండ్రి (రోమా 15:6).
2. యేసుక్రీస్తులో దేవత్వము వున్నది – కొలస్సీ. 2:9; యోహాను 5:18; తీతు 2:10–13; హెబ్రీ 1:8–9; ఫిలిప్పీ. 2:6; కొలస్సీ. 1:15–17; తీతు 2:13 – ప్రభువు అపొ.కా॥ 2:36.
3. పరిశుద్ధాత్మలో కూడా దేవత్వము యొక్క లక్షణములు ఉన్నవి – హెబ్రీ 9:14; అపొ.కా॥ 5:3–4.

## IV. ఒక్కొక్కరు ప్రత్యేకమైన వ్యక్తులైయున్నారు (Three distinctive persons)

- ముగ్గురు ఒకే వ్యక్తి కాదు. ముగ్గురు వేరు వేరు వ్యక్తులైయున్నారు (three distinctive persons).

1. తండ్రి ఒక్కడే – 1కొరింథీ. 8:6; ఎఫెస్సీ. 4:6
2. కుమారుడు ఒక్కడే – 1కొరింథీ. 8:6; ఎఫెస్సీ. 4:5; యోహాను 5:26, 27
3. పరిశుద్ధాత్ముడు ఒక్కడే – ఎఫెస్సీ. 4:4

## V. ముగ్గురు ఏకమైయున్నారు, ఒక్కటైయున్నారు (They are united oneness).

ఎ) యోహాను 10:30 – నేనును తండ్రియు ఏకమైయున్నాము.

బి) యోహాను 17:11 – పరిశుద్ధుడైన తండ్రీ, మనము ఏకమైయున్నలాగున

సి) యోహాను 17:22 – మనము ఏకమైయున్నలాగున

డి) 1యోహాను 5:7 – ముగ్గురు ఏకమైయున్నారు.

- దేవత్వములో ముగ్గురు వ్యక్తులు సంపూర్ణముగా ఏకమైయున్నారు (perfect unity (or) oneness) మగ్గురు వేరువేరు వ్యక్తులై యున్నప్పటికీ ఒకే దైవ లక్షణములు (attributes of God) గలవారై ఒక్కటై (oneness) యున్నారు.
- ముగ్గురు ఒకేలాగున ఉందురు. అందుకే యేసుక్రీస్తు, “నన్ను చూచినవాడు నా తండ్రిని చూచియున్నాడు” అని చెప్పెను (యోహాను 12:45, 14:9).
- ముగ్గురు మానవులకు తెలియజేసినది (దేవుని వాక్యము) ఒక్కటే, ఒకరికి వేరుగా మరొకరు బోధించరు, అందుకే ఒకరి మాట వింటే మరొకరి మాట విన్నట్లే, ఒకరిని విశ్వసిస్తే మరొకరిని విశ్వసింతురు (యోహాను 12:44, 8:26,19; 5:19,22-24; 3:33-36).

## VI. ముగ్గురు ప్రత్యేకమైన పనులు కలిగియున్నారు (distinctive works).

1. **తండ్రి :** సంకల్పించెను (ఎఫెస్సీ. 1:4-6), మానవుల రక్షణ కొరకు యేసుక్రీస్తును పంపించి, మానవుల పాపక్షమాపణ కొరకై బలిగానర్పించెను (రోమా 3:24-26; యోహాను 3:16; 1పేతురు 1:20; గలతీ. 4:4). మానవులను రక్షించును (రోమా 3:24-26; ఎఫెస్సీ. 2:4-5).

2. **కుమారుడు :** దేవుని కుమారుడు. తండ్రి పంపెను. మానవుల పాపక్షమాపణ నిమిత్తము తన ప్రాణమునిచ్చెను (గలతీ. 4:4; యోహాను 3:16; రోమా 5:8-9; మత్తయి 20:28; యోహాను 10:10). సంఘమునకు శిరస్సు (ఎఫెస్సీ. 1:22-23; కొలస్సీ. 1:18). ప్రభువు, రాజు (అపొ.కా॥ 2:26, 17:7). ప్రధానయాజకుడు (హెబ్రీ 7:20-28), క్రీస్తు నామమున తండ్రిని ప్రార్థించవలెను (యోహాను 16:23; ఎఫెస్సీ. 5:20), ఉత్తరవాది (1యోహాను 2:1).

3. **పరిశుద్ధాత్ముడు :** "వేరొక ఆదరణకర్త" (యోహాను 14:16). క్రీస్తు సంఘములో నివసించును మరియు రక్షించబడినవారిలో నివసించును (1కొరింథీ. 3:16, 6:19; అపొ.కా॥ 2:38), దేవునికి కుమారులుగా మనలను చేయును (రోమా 8:14-16), క్రీస్తు స్వరూపములోనికి మనలను మార్చును (2కొరింథీ. 3:18; 2థెస్స. 2:12), మనకు అన్నివిధములుగా సహాయము చేయును, నడిపించును (రోమా 8:26), మనలను తిరిగి లేపును (రోమా 8:11). దేవుని వాక్యము వ్రాయించెను (2పేతురు 1:21). దేవుని సంగతులు మానవులకు బయలుపరచెను (ఎఫెస్సీ. 3:5; అపొ.కా॥ 1:16, 4:26). ఆదరణకర్త, ఉత్తరవాది (యోహాను 14:16, 26; 15:26). అపొస్తలులను సర్వసత్యములోనికి నడిపించెను (క్రొత్తనిబంధన) (యోహాను 16:13-14).

## ముగింపు :

1. దేవుడు ఒక్కడే (One God)
2. దేవత్వములో ముగ్గురు వ్యక్తులు ఉన్నారు (distinctive persons)
3. దేవత్వములో ముగ్గురు వ్యక్తులు యేకమైయున్నారు (Perfect unity)
4. దేవత్వము ముగ్గురు వ్యక్తులు, ఎవరిపాత్రను వారు కలిగియుండి, యేకముగా పనిచేయుచున్నారు (distinctive works and with perfect harmony).
5. దేవత్వమును (Godhead) గూర్చిన ఈ అవగాహనను, దేవుని సంకల్పమును (God's Plan) అర్థము చేసుకొనుటకు తప్పక కలిగియుండవలెను.

* * *


# 4. బైబిలు దేవుని గ్రంథము

- దేవుడు ఉన్నాడు – మానవుల కొరకు ఈ భూమిపై ఆయన వ్రాసిన గ్రంథము ఒకటున్నది.
- అయితే ఈ భూమిపై అనేక గ్రంథములు కలవు. దేవుడు వ్రాసిన గ్రంథమునందు మానవులకు ఆత్మసంబంధమైన విషయములను బయలుపరచెను.
- ఏది దేవుని గ్రంథము.

## A. బైబిలు దేవుని గ్రంథము :-

బైబిలు అనుపదము బిబ్లాస్ (Biblos) అను గ్రీకు పదము నుండి వచ్చెను. బైబిలు అనగా అర్థము "గ్రంథము" (The Book) అని అర్థము.

- 2తిమోతి 3:16 – దైవావేశము వలన కలిగెను. God breathed
- 2పేతురు 1:21 – పరిశుద్ధాత్మ ప్రేరేపణ వలన కలిగెను. by the inspiration of Holy Spirit.




**బైబిలును గూర్చిన సత్యములు :–** బైబిలు క్రీ॥పూ॥ 1500 సంవత్సరము నుండి క్రీ॥శ॥ 100 వరకు 1600 సంవత్సరములు వ్రాసిరి. దేవుడు 40మంది గ్రంథకర్తలను యేర్పరచుకొని 66 పుస్తకములను వ్రాయించెను (పాతనిబంధనలో 39 పుస్తకములను 32 మంది, క్రొత్తనిబంధనలో 27 పుస్తకములను 8 మంది వ్రాసిరి). దేవుడు చెప్పగా పరిశుద్ధాత్మవలన ప్రేరేపింపబడినవారై వ్రాసిరి (అపో.కా॥ 1:16, 4:26; ఎఫెసీ. 3:5).

బైబిలు వ్రాసిన గ్రంథకర్తలలో రాజులు, జ్ఞానులు, గొఱ్ఱెల కాపరులు, పశువుల కాపరులు, జాలరులు, వైద్యుడు, పామరులు మొ॥లగు వారు ఉండిరి. ఒకరు జీవించిన కాలంలో ఎక్కువమంది జీవించలేదు, ముఖపరిచయము కూడా లేదు, అందరు ఒక ప్రదేశంలో వుండి వ్రాయలేదు. మూడు ఖండములలో, వివిధ దేశములలో, అనేక ప్రదేశములలో వుండి వ్రాసిరి. అయినప్పటికి ఒకే విషయమును వ్రాసిరి. ఈలాగు వ్రాయబడిన గ్రంథము ఈభూమిపై మరొకటి లేదు.

**బైబిలు ఒక సంపూర్ణమైన గ్రంథము :–** (2తిమోతి 3:16, 2పేతురు 1:3, అపొ.కా॥ 20:27, 28:26–27). ఈ సృష్టి ఆరంభము నుండి ఈ సృష్టి అంతము వరకు గల సంగతులు తెలియజేయును. మొదటి గ్రంథమైన ఆదికాండము సృష్టి ఆరంభముతో ప్రారంభమగును, చివరి గ్రంథమైన ప్రకటన గ్రంథము సృష్టి అంతముతో ముగియును. అంతమాత్రమేకాదు, బైబిలు నిత్యత్వము (సృష్టికి ముందున్న స్థితి) నుండి నిత్యత్వము (సృష్టి అంతము తరువాత స్థితి) వరకు గల సంగతులను వివరించును.

## B. బైబిలు దేవుని గ్రంథమనుటకు గల ఆధారములు :

### I. బైబిలు మానవ జ్ఞానమునకు మించిన జ్ఞానము కలిగియున్నది.

### ఎ) విజ్ఞాన శాస్త్రపరమైన ఆధారములు (Scientific Evidences) :

- "Science is the process of thinking God's thoughts after him". - Johannes Kepler, German Scientist (1571 - 1630).
- "The more I study science, the more I believe in God". - Albert Einstein, German Scientist (1879 - 1955).

బైబిలునందు పేర్కొన్న సైన్సుకు సంబంధించిన సంగతులు కొన్ని వేల సంవత్సరముల క్రితము పేర్కొనబడినవైయున్నవి. దేవుడు ఈ సంగతులను బైబిలునందు వ్రాయించెను.

**1. రక్తము – ప్రాణము** (ఆది. 9:4; లేవీ. 17:11,14) : మానవులలో ప్రాణమున్నది. అయితే అది యేమైయున్నదో మానవులు కొన్నివేల సంవత్సరములు యెరుగకుండిరి. అయితే క్రీ॥శ॥ 1628లో విలియం హార్వే కనుగొనెను. అయితే రక్తమే ప్రాణము అని బైబిలు 4000 సం॥ల క్రితమే తెలియజేసెను (ఆది. 9:4; లేవి. 17:11,14; ద్వితీ. 12:23, 15:22; 1సమూ. 14:23–24).

**2. భూమి గుండ్రముగానున్నది** (యోబు 37:12,13; యెషయా 40:22) : క్రీ॥పూ॥ 3వ శతాబ్దంలో అరిస్టాటిల్ భూమి గుండ్రముగా ఉన్నదని చెప్పెను, అయితే కొందరు శాస్త్రవేత్తలు కాదని వాదించిరి. అయితే క్రీ॥శ॥ 16వ శతాబ్దములో గెలిలియో శాస్త్రవేత్త, భూమి గుండ్రముగా ఉన్నదని నిరూపించు వరకు వాదోప వాదములు కొనసాగెను. అయితే క్రీ॥శ॥ 1522లో ఫెర్డినాండ్ మాజిలాన్ కనుగొనెను. ఇప్పటికి 3500 సం॥ల క్రితమే భూమి గుండ్రముగా ఉన్నదని బైబిలు పేర్కొనెను.


**3. భూమి శూన్యములో వ్రేలాడుచున్నది** (యోబు 26:7) : క్రీ॥శ॥ 1475లో కోపర్నికస్ అను శాస్త్రవేత్త మరియు క్రీ॥శ॥ 1648లో సర్ ఐజక్ న్యూటన్ – భూమి శూన్యములో వ్రేలాడు చున్నదని చెప్పెను. అయితే ఇప్పటికి 3800 సం॥ల క్రితమే బైబిలు – భూమి శూన్యములో వ్రేలాడుచున్నది ఉన్నదని చెప్పెను.

**4. సముద్రములో మార్గములు కలవు** (కీర్తన 8:8) : ఒకనాడు మాథ్యూముర్రే (Matthew Murray) అను శాస్త్రవేత్త బైబిలును చదివి (కీర్తన 8:8) సముద్రములో మార్గములను క్రీ॥శ॥ 1855 సం॥లో కనుగొనెను. అయితే బైబిలు ఇప్పటికి 3000 సంవత్సరముల క్రితమే ఆ విషయమును చెప్పెను.

ఇట్లు సైన్సుకు సంబంధించిన అనేక ఆశ్చర్యకరమైన సంగతులు బైబిలునందు కలవు. సైన్సు ప్రకారము చూచిన బైబిలు దేవుని గ్రంథమైయున్నది.

**బి) ప్రవచనములు వాటి నెరవేర్పు :** బైబిలు ఒక ప్రవచన గ్రంథము. బైబిలునందు కొన్ని వందల, వేల సంవత్సరము లకు తరువాత భవిష్యత్తులో జరుగబోవు సంఘటనలను గూర్చి ముందుగా ప్రవచించబడెను. బైబిలునందు కొన్నివేల ప్రవచనములు కలవు.

1) దానియేలు 2:31-45 – ప్రపంచ చరిత్ర ప్రవచించబడెను (క్రీ॥పూ॥ 606 సం॥లో ప్రవచించెను).



| | | |
|---|---|---|
| శిరస్సు | – బంగారం | – బబులోను రాజ్యం (క్రీ॥పూ॥ 626-539) |
| భుజములు, ఛాతి | – వెండి | – మాదీయ పారశీక రాజ్యం (క్రీ॥పూ॥ 539-331) |
| ఉదరము, తొడలు | – యిత్తడి | – గ్రీకురాజ్యం (క్రీ॥పూ॥ 331-168) |
| మోకాళ్ళు పాదములు | – ఇనుము | – రోమారాజ్యం (క్రీ॥పూ॥ 133-క్రీ॥శ॥476) |
| | – రాయి | – దేవుని రాజ్యం (శాశ్వతముండును) |

- క్రీస్తు రోమా చక్రవర్తియైన సీజర్ అగస్టస్ పరిపాలనా కాలంలో జన్మించెను (లూకా 2:1),
- సీజర్ తిబేరిస్ పరిపాలనా కాలంలో సిలువ వేయబడెను (లూకా 3:1).
- క్రీస్తు రాజుగా దేవుని రాజ్యం స్థాపించబడెను (అపొ.కా॥ 2)

| **ప్రవచనము** | | **నెరవేర్పు** |
|---|---|---|
| 2) ఆది కాం. 3:15 | – స్త్రీ సంతానము | – గలతి. 4:4 |
| (క్రీ॥పూ॥ 4000 సం॥లో ప్రవచించబడెను) | | |
| 3) ఆది కాం. 22:18 | – అబ్రహాము సంతానము | – గలతి. 3:16 |
| (క్రీ॥పూ॥ 2000 సం॥లో ప్రవచించెను) | | |
| 4) 2సమూ. 7:12 | – దావీదు సంతానము | – లూకా 1:32 |
| (క్రీ॥పూ॥ 1000 సం॥లో ప్రవచించెను) | | |
| 5) యెష. 7:14 | – కన్యకకు జన్మించును | – మత్తయి 1:21 |
| (క్రీ॥పూ॥ 750 సం॥లో ప్రవచించెను.) | | |
| 6) మీకా 5:2 | – బేత్లెహేములో జన్మించును | – మత్తయి 2:5 |
| (క్రీ॥పూ॥ 750 సం॥లలో ప్రవచించెను) | | |

**సి) బైబిలునందలి గ్రంథకర్తల ఐక్యత :**

బైబిలు క్రీ॥పూ॥ 1500 సం॥ నుండి క్రీ॥శ॥ 100వ సం॥ వరకు అనగా 1600 సం॥లు వ్రాయబడినది. బైబిలును 40 మంది గ్రంథకర్తలు 66 పుస్తకములను 3 భాషలలో, 3 ఖండములలో ఉండి 40 తరముల కాలవ్యవధిలో వ్రాసిరి. గ్రంథకర్తలలో అనేకులకు ఒకరిని గూర్చిన పరిచయము మరొకరికి లేదు, మరియు ఒకరు జీవించిన కాలములో మరొకరు జీవించలేదు, మరియు ఒకరు నివసించిన ప్రదేశములో మరొకరు నివసించలేదు. అయినప్పటికినీ బైబిలునందు వృత్తాంతమంతయు ఒకేరీతిగా ఉండును.

బైబిలునందు 66 పుస్తకముల మధ్య పూర్తి సమన్వయము కలదు. ఇట్లు ఈ గ్రంథకర్తల మధ్య మరియు వారి రచనల మధ్య ఐక్యత బైబిలు మానవ జ్ఞానమునకు మించిన జ్ఞానము గల దేవుని గ్రంథమని ఋజువు చేయుచున్నది.

**II. బైబిలు మానవ కల్పిత గ్రంథము కాదు** (2పేతురు 1:20-21)

**ఎ) చరిత్ర ఆధారములు :** (బైబిలు మానవ కల్పిత గ్రంథముకాదు. బైబిలునందు చరిత్ర వాస్తవమైయున్నది. బైబిలు ఒక చారిత్రక గ్రంథమైయున్నది).

1) కల్దీయుల చరిత్ర (ఆది కాం. 11:27-31; యెహోషువ 24:2-3)
2) ఐగుప్తు దేశ చరిత్ర (బైబిలునందలి పాతనిబంధన చరిత్ర అంతయు కనిపించును, ముఖ్యముగా నిర్గమకాండము)
3) ఇశ్రాయేలు దేశ చరిత్ర (బైబిలు మొత్తము కలదు)
4) అష్షూరు చరిత్ర (2రాజులు 19:35; యెషయా 10:24, 14:25, 19:23, 37:36, 52:4, యెహెజ్కే. 1:28, 23 అధ్యా.)
5) బబులోను చరిత్ర (2రాజులు 20:12; ఎజ్రా 1:1; యెషయా, యెహెజ్కేలు గ్రంథములలో)
6) మాదీయుల పారశీకుల చరిత్ర (ఎజ్రా గ్రంథము)
7) గ్రీకు చరిత్ర (యెషయా 66:19; యెహెజ్కే. 21:13, 19; దానియేలు 8:21, 10:20, 11:12)
8) రోమా చరిత్ర (చరిత్రలో రోమా సామ్రాజ్యం ప్రాముఖ్యమైయున్నది. అనేకమంది రోమా చక్రవర్తుల పేర్లు ప్రస్తావించబడెను. క్రీస్తు రోమా చక్రవర్తియైన కైసరు ఔగుస్తు కాలంలో జన్మించెను, కైసరు తిబెరయ కాలములో సిలువవేయబడెను)
9) భారతదేశము (ఎస్తేరు 1:1)

**బి. భౌగోళిక ఆధారములు :** (బైబిలునందు పేర్కొన్న భౌగోళిక నైసర్గిక ప్రదేశములు వాస్తవము, కల్పితము కాదు. ఇప్పటికీ అవి ఉన్నవి. నేటికి మనము వాటిని చూడగలము).

1) దేశములు – ఐగుప్తు, సిరియా, ఇశ్రాయేలు, ఇండియా, ఇటలీ
2) పట్టణములు – యెరూషలేము, దమస్కు, రోము
3) గ్రామములు – బేత్లెహేము, నజరేతు, కపెర్నహూము, కానా
4) సముద్రములు – గలిలయ, మధ్యధరా, ఎర్ర, మృత
5) నదులు – నైలు, యోర్దాను, టైగ్రీసు, యూఫ్రటీసు
6) పర్వతములు (కొండలు) – సీనాయి, నెభో, సీయోను, అరారాతు
7) రహదారులు – యెరూషలేము నుండి గాజాకు పోవు మార్గం, రోము నందలి అప్పీయ సంతపేట & త్రిసత్రములు.
8) ప్రాంతములు – ఐగుప్తులోని గోషేను ప్రాంతము, గలిలయ, యూదయ, సమరయ, అకయ ప్రాంతములు.

**సి. త్రవ్వకాలలో బయల్పడిన ఆధారములు :** (బైబిలు నందలి చరిత్ర వాస్తవము గనుక వాటికి సంబంధించిన అవశేషములు, శిథిలమైన గురుతులు లభించును).

1) నోవహు ఓడ మరియు జల ప్రళయం (అరారాతు కొండలలో బయల్పడెను)
2) కల్దీయుల నాగరికత మరియు అబ్రహాము నివశించిన ఊర్ (Ur) పట్టణము మరియు తరగతి గది
3) ఐగుప్తు దేశంలో యోసేపు కట్టించిన ధాన్యపుగాదులు
4) ఐగుప్తు పిరమిడ్లు
5) ఎర్ర సముద్రము అడుగునవున్న రథాలు, రథచక్రాలు
6) యెరూషలేము పట్టణము – దావీదు పురము, రాజుల సమాధులు, దేవాలయము, యేసు సిలువవేయబడిన స్థలం, రాతి సమాధి.
7) ఇశ్రాయేలు దేశంలోని అనేక గ్రామాలు / పట్టణములు – యేసు నివసించిన నజరేతు ఊరు, అందలి ఇల్లు.
8) ప్రపంచ వ్యాప్తంగా అనేక ప్రదేశములలో ఉన్న ఆధారములు – రోమ్‌నందలి పౌలు చెరసాల గది, మొదటి శతాబ్దం కాలం నాటి చర్చి బిల్డింగులు, సమాజమందిరములు.

**ముగింపు :** ఈ ఆధారములన్నియు బైబిలు దేవుని గ్రంథము అనుటకు ఋజువులై యున్నవి. బైబిలు దేవుని గ్రంథము. మానవాళికందరికి దేవుడు వ్రాసి ఇచ్చిన గ్రంథము. గనుక బైబిలు నేర్చుకొనువారు ధన్యులైయున్నారు (ప్రకటన 1:3; లూకా11:28; కీర్తన 1:2,3).

# 5. బైబిలు వినువారికి హెచ్చరికలు

- బైబిలు దేవుని గ్రంథము.
- బైబిలు నేర్చుకొనుటకు ముందు దేవుడు కొన్ని జాగ్రత్తలు యిచ్చెను.
- దేవుడు చెప్పేది ఒకటి మనము చేసేది వేరువేరు కాకూడదు.
- ఈ హెచ్చరికలు బైబిలునందు దేవుడిచ్చుచున్నవే, నా హెచ్చరికలు కాదు.

**1. 1యోహాను 4:1 - బోధకుని పరీక్షింపుము :**

"ప్రియులారా అనేకులైన అబద్ధప్రవక్తలు లోకములోనికి బయలువెళ్లియున్నారు. గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి."

**ఎందుకు పరీక్షించాలి ?** : అనేకులైన అబద్ధప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్ళారు గనుక.

**ఏమని పరీక్షించాలి ?** : దేవుని సంబంధా ? కాదా ?

**ఏలాగు పరీక్షించాలి ?** : మత్తయి 7:15-20
"వారి ఫలము వలన వారిని తెలుసుకొందురు"
అనగా వారి క్రియలవలన వారిని తెలుసుకొందుము.

**ఉదా.:-** 1) గొఱ్ఱెల చర్మము వేసుకొని వచ్చు తోడేళ్ళు
2) ఏ చెట్టుకి ఆ పండ్లే కాయును.

**అబద్ధ బోధకుల లక్షణములు :** 2 పేతురు 2:1-3

1. తమ్మును కొనిన ప్రభువును కూడా విసర్జింతురు.
2. నాశనకరమగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధింతురు.
3. అనేకులు వారి పోకిరి చేష్టలు అనుసరించి నడతురు.
4. వీరినిబట్టి సత్యమార్గము దూషించబడును.
5. అధిక లోభులు (ధనాపేక్ష).
6. కల్పనా వాక్యములు చెప్పుదురు.
7. మీ వలన లాభము సంపాదించుకొందురు.

**రోమా 16:18**

8. క్రీస్తుకు దాసులు కాదు, తమ కడుపునకు దాసులు
9. ఇంపైన మాటలచే
10. ఇచ్చకములచే
11. నిష్కపటుల మనస్సులను మోసపుచ్చుదురు.

**అబద్ధ బోధకుల బోధలు** : దయ్యముల బోధలు (1తిమోతి 4:2) అనుకూలమైన బోధలు (2తిమోతి 4:3), బిలాము బోధ (ప్రకటన 2:14), నీతి పరిచారకుల వేషము ధరించుకొనిన సాతాను సేవకులు (2కొరింథీ. 11:14-15).

**పరీక్షించకపోతే నష్టం** : 1) తీతు 1:10-11 – "కుటుంబములకు కుటుంబములనే పాడుచేయుదురు".

2) 1పేతురు 2:1 – నాశనకరమైన భిన్నాభిప్రాయములు బోధింతురు.

**ఏమి చేయవలెను** : 1) వారి నోళ్ళు మూయించవలెను. (తీతు 1:11)

2) వారి నుండి తొలగిపోవలెను, రోమా 16:17-18.

3) యింట చేర్చుకోవద్దు, శుభమని చెప్పవద్దు, 2యోహాను 1:10-11

## 2. అపొ.కా॥ 17:11 - లేఖనములను పరిశోధించవలెను.

**ఏమని పరిశోధించవలెను** : చెప్పుచున్న సంగతులు ఆలాగున్నవో, లేవో అని పరిశోధించవలెను

**ఎప్పుడెప్పుడు పరిశోధించవలెను** : ప్రతిదినము (బైబిలు చదువుచున్నప్పుడెల్ల)

**ఏలాగు పరిశోధించగలము** : 1) ఎవరు ? Who ?

2) ఎవరితో ? Whom ?

3) ఎప్పుడు ? When ?

4) ఎందుకు ? Why ?

5) ఏమిటి ? What ?

**ఉదా :-**

1) నోవహు ఓడ :- దేవుడు చెప్పెను – నోవహుతో – జలప్రళయమునకు ముందు (పా॥ని॥) – నోవహు కుటుంబ రక్షణకొరకు – ఓడ కట్టుకొనుము.

2) అబ్రహాముతో, ఇస్సాకును బలియివ్వమనుట :- దేవుడు చెప్పెను – అబ్రహాముతో – పా॥ని॥లో – పరీక్షించుటకు – కుమారుడు బలియిమ్మనెను.

3) పస్కా పండుగ :- దేవుడుచెప్పెను – ఇశ్రాయేలీయులతో – పా॥ని॥లో – ఐగుప్తులో నుండి బయటకు వచ్చినరోజు – పస్కాపండుగ.

4) దశమ భాగము :- దేవుడు చెప్పెను – ఇశ్రాయేలీయులతో – పా॥ని॥లో – లేవీయులకు స్వాస్థ్యమియ్యలేదు – దశమభాగము.

**3. రోమా 16:17-18 - బోధకులను కనిపెట్టి యుండుడి.**

- బైబిలు బోధకు వ్యతిరేకముగా బోధ చేయుదురు.
- ప్రజలమధ్య బేధములు, ఆటంకములు తమ అబద్ధబోధలచే కలుగజేయుదురు.
- క్రీస్తుకు దాసులుకారు, కడుపునకే దాసులు (బ్రతుకుదెరువుకు అబద్ధబోధలు చేస్తారు).
- మోసం చేస్తారు (ఇంపైన మాటలవలనను, ఇచ్చకములవలనను)
- వారిలో నుండి తొలగిపోవుడి.

**4. 1థెస్స. 5:21 - సమస్తమును పరీక్షించి మేలైన దానిని చేపట్టుడి.**

- కూరగాయలు కొంటే పరీక్షిస్తాము
- బట్టలు కొంటే పరీక్షిస్తాము
- పిల్లలను స్కూల్లో వేస్తే పరీక్షిస్తాము
- మందులు కొంటే పరీక్షిస్తాము.
- నిత్యజీవం ఎంతో విలువైనది – కాబట్టి దేవుని వాక్యంను ఎంతో జాగ్రత్తతో పరీక్షింపుము.
- సత్యమును చేపట్టుము, అనుసరింపుము.
- దేవుని వాక్యమును పరీక్షించి, సత్యమును గ్రహించిన తర్వాత గైకొనకపోవుట పాపమైయున్నది (యాకోబు 4:17).

* * *

# 6. బైబిలు బోధించువారికి హెచ్చరికలు

- బైబిలు బోధించువారికి (బోధకులకు) కూడ హెచ్చరికలు ఇయ్యబడెను.
- బోధకుడు ఒక గైడు లాంటివాడు. సరిగా దారి చూపకపోతే తప్పుడు మార్గములలోనికి పోవుదురు.
- ప్రపంచములో ఇన్ని రకాలైన బోధకులకు, మతశాఖలకు, కారణము బోధకులు.

**1. మత్తయి 15:6-9 -**

**ఎ) పారంపర్యాచారములు బోధించరాదు.**

- ఏది దేవుని వాక్యము, ఏది పారంపర్యాచారము – అవి ఎలా కలిగెను.

| దేవుడు | మనుష్యులు |
|---|---|
| ↓ | ↓ |
| దేవుని వాక్యం (బైబిలు) | పారంపర్యాచారములు (మనుష్యుల బోధలు, పండుగలు, క్రీడ్స్, ఆచారములు, పద్ధతులు, మతశాఖలు) |

- ఏదైన విషయము బైబిలులో ఉంటే అది దేవుడు చెప్పినది, లేకపోతే అది పారంపర్యాచారం.
- ఉదా.:– క్రిస్మస్, ఈస్టర్, గుడ్‌ఫ్రైడే, లెంట్‌డేస్, స్వస్థతశాల, 7వారములు, మతశాఖలు.

  **నష్టము :** దేవుని వాక్యం నిరర్థకమగును.

**బి) మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించరాదు.**

- మనుష్యులు పెట్టినవి–దేవుడు చెప్పాడని బోధించరాదు.
- వాస్తవానికి వాటిని దేవుడు చెప్పలేదు, ఆజ్ఞాపించలేదు.
- వీరు వాటిని చెప్పి, అవి దైవోపదేశములని, ఆచరించాలని, ఆశీర్వాదములు కలుగునని బోధిస్తారు.

  **ఫలితము :** వ్యర్థ ఆరాధన

**2. 1కొరింథీ. 2:1-6 -** మనుష్య జ్ఞానము బోధించరాదు.

- వాక్చాతుర్యముతో బోధించరాదు – మాటకారితనం, మాటలగారడి, నేర్పరితనం.
- జ్ఞానాతిశయముతో బోధించరాదు – తెలివితేటలు, లోకజ్ఞానం, లౌకికజ్ఞానం.

- మనుష్య జ్ఞానమును ఆధారము చేసికొనక, దేవుని శక్తిని ఆధారము చేసికొని మన విశ్వాసము యుండవలెను.




- జ్ఞానయుక్తమైన తియ్యని మాటలు వినియోగించరాదు.
- పరిశుద్ధాత్మయు, దేవుని శక్తియు కనుపరచు దృష్టాంతములే వినియోగించాలి.
- సిలువవేయబడిన క్రీస్తును తప్ప మరి దేనిని బోధించను అని నిశ్చయించుకోవలెను.
- లోక (ప్రపంచ) జ్ఞానము బోధించకూడదు.
- దేవుని జ్ఞానము (దేవుని వాక్యము) మాత్రమే బోధించవలెను.

**3. 2కొరింథీ. 2:17 - క్రీస్తునందు దేవుని యెదుట బోధించవలెను.**

- దేవుని వాక్యమునకు కలిపి చెరుపరాదు
- నిష్కాపట్యముగా బోధింపవలెను.
- దేవుని వలన నియమింపబడిన వాడను అని బోధించవలెను.
- నేను దేవుని యెదుట బోధించుచున్నాను అనే భయముతో బోధించవలెను.

**4. 2కొరింథీ. 4:2 - వంచనగా బోధింపరాదు** (మోసగించే విధముగా బోధింపరాదు).

- కుయుక్తి (cunning) గా బోధించరాదు (dishonesty).
- వంచన (మోసం)గా బోధించరాదు (cheating deceitfully).
- 1థెస్స. 2:3 – బోధను, కపటమైనదిగాను, అపవిత్రమైనదిగాను, మోసయుక్తమైనదిగాను బోధించరాదు.
- వేరొక సువార్తను, భిన్నమైన సువార్తను బోధించరాదు, గలతీ. 1:6–8.

**5. గలతీ. 1:10 - మనుష్యుల దయ సంపాదించుకొనుటకు వారిని సంతోష పెట్టుటకు బోధించరాదు.**

**6. గలతీ. 1:8 - వేరొక సువార్తను బోధించరాదు.**

- అపొస్తలుల బోధను బోధించవలెను (అపో.కా॥ 28:30–31).

**7. 1పేతురు 4:11 - దైవోక్తులు బోధించినట్లు బోధించవలెను.**

**8. ప్రకటన 22:18-19 - దేవుని వాక్యమునకు కలుపరాదు, తీసివేయరాదు.**

- కలిపితే, తీసివేసి బోధిస్తే బోధకునికి శాపములు వచ్చును.
- గలతి. 1:6–10 – శాపగ్రస్తుడవును.

# 7. దేవుడు మానవుని ఎందుకు సృజించెను

- దేవుడు ఎందుకు ఈ సృష్టినంతటిని చేసెను, ఎందుకు మానవులను సృష్టించెను.
- దేవునికి ఏమైన ఉద్దేశ్యము కలదా? ఎందుకు మానవులు జన్మించుచున్నారు, జీవించుచున్నారు, చనిపోవుచున్నారు?
- దేవుని ఏదో మహోన్నతమైన సంకల్పము కలదు, అందుకే ఈ గొప్ప సృష్టిచేసెను.
- మానవుడు ఆ దేవుని సంకల్పమును యెరిగితే అది సాధించుటకు కృషిచేయును.
- దేవుని సంకల్పమును యెరుగకపోవుట అజ్ఞానమైయున్నది.
- అందుకే మానవుల మధ్య అక్రమము, అశాంతి, అన్యాయకరమైన జీవితము.
- ఒక ధనవంతుడు – నేను ఈ ధనమును అనుభవించుటకే పుట్టితిని అని భావించును (లూకా 12:16-20).
- ఒక పేదవాడు – నేను ఈ దరిద్రతను అనుభవించుటకే పుట్టితిని అని చింతించును.
- ఈ ప్రశ్నకు జవాబు బైబిలునందు దేవుడు మానవులకు తెలియజేసెను.

**1. దేవునికి ఒక సంకల్పము కలదు :**

ప్రకటన 4:10-11– "ప్రభువా, మా దేవా, నీవు సమస్తమును సృష్టించితివి; నీ చిత్తమును బట్టియే అవి యుండెను; దానిని బట్టియే సృష్టించ బడెను."

రోమా 11:36 – ఆయన మూలమునను, ఆయన ద్వారాను, ఆయన నిమిత్తమును సమస్తమును కలిగెను (రోమా 11:33-36).

1కొరింథీ. 8:6 – దేవుని నుండి సమస్తమును కలిగెను, ఆయన నిమిత్తము మనము ఉన్నాము (కొలస్సీ. 1:16).

కొలస్సీ. 1:16 – ఏలయనగా ఆకాశమందున్నవియు, భూమియందున్నవియు, దృశ్యమైనవి గాని, అదృశ్యమైనవి గాని, అవి సింహాసనములైనను, ప్రభుత్వములైనను, ప్రధానులైనను, అధికారములైనను, సర్వమును ఆయనయందు సృజింపబడెను, సర్వమును ఆయన ద్వారాను, ఆయనను బట్టియు సృజింపబడెను.

సామెతలు 16:4 – యెహోవా ప్రతి వస్తువును, దానిదాని పని నిమిత్తం కలుగజేసెను.

ఆకాశం – నక్షత్రములు, సూర్యుడు, భూమి, చంద్రుడు, గ్రహాలు వుండుటకు తిరుగుటకు

సూర్యుడు – వెలుగు, వేడినిచ్చుటకు

చంద్రుడు – భూమిపై వాతావరణంను ప్రభావితం చేయుటకు, రాత్రి వెలుగు, సముద్రంలో ఆటుపోట్లు.

భూమి - మానవులకు నివాసయోగ్యం కొరకు
గాలి - ప్రాణుల శ్వాసకొరకు, జీవవాయువు
నీరు - త్రాగుటకు, పంటలు పండుటకు
వృక్షములు, మొక్కలు – ప్రాణుల ఆహారము కొరకు
**మానవుడు – ? (ఎందుకు)**

- కావున దేవుడు ఈ సృష్టినంతటిని కలుగజేయుటకు, మానవులను సృజించుటకు ఒక సంకల్పము కలదు. దేవుడు ఏ ఉద్దేశ్యం లేకుండ ఊరకనే, వట్టినే చెయ్యలేదు.
- ఈ సృష్టి యాదృశ్చికముకాదు, జగము మాయకాదు, అంతుచిక్కని మర్మము కాదు. దేవుని సంకల్పము.
- దేవుని సంకల్పమును దేవుని గ్రంథమైన బైబిలునందు మనకు తెలియజేసెను, పఠించినా కనుగొనగలము.

## 2. దేవుని సంకల్పము యేమిటి ?

**ఎ. ఎఫెస్సీ. 1:4–6**

- ఈ లేఖనభాగమునందు దేవుడు మానవులను సృజించుటకు గల దేవుని నిర్ణయము తెలియజేయబడెను.

**ఎందుకు సృష్టించెను** : దేవునికి కుమారులుగా స్వీకరించుటకై
**ఎవరి ద్వారా** : యేసుక్రీస్తు ద్వారా
**ఎలాంటి కుమారులు** : పరిశుద్ధులు, నిర్ధోషులు
**ఎప్పుడు నిర్ణయించుకొనెను** : ముందుగా, జగత్తు పునాదికి ముందు (నిత్యత్వంలో)
**ఎక్కడ** : క్రీస్తులో (క్రీస్తు సంఘము)

**బి. గలతి. 4:19** – క్రీస్తు స్వరూపము.

పౌలు గలతీయులకు వ్రాసిన పత్రికలో, "నా పిల్లలారా, క్రీస్తుస్వరూపము మీయందు ఏర్పడువరకు మీ విషయమై మరలా నాకు ప్రసవవేదన కలుగుచున్నది." గలతీయులలో క్రీస్తు స్వరూపము పోయినది, గనుక క్రీస్తు స్వరూపము మరలా ఏర్పడవలెనని పౌలు వ్రాసెను. ఎందుకనగా, దేవునికి క్రీస్తు స్వరూపము గల కుమారులు కావలెను.

**సి. ఎఫెసీ. 4:11–12** – క్రీస్తునకు కలిగి సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత.


పౌలు ఎఫెసీయులకు వ్రాసిన పత్రికలో, "మనమందరము విశ్వాసవిషయములోను, దేవుని కుమారుని గూర్చిన జ్ఞానము విషయములోను ఏకత్వము పొంది, సంపూర్ణ

పురుషులమగువరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమై సంపూర్ణత కలవారమగువరకు ఆయన ఈలాగు నియమించెను". దేవునికి క్రీస్తు సంపూర్ణత గల కుమారులు కావలయును.

**డి. రోమా 8:29** – దేవుని యేకైక కుమారుడు – యేసుక్రీస్తు – అనేక సహోదరులలో యేసుక్రీస్తు జ్యేష్ఠుడవ్వాలి – దేవునికి అనేకమంది కుమారులు కావలెను – ఆ కుమారులందరు – క్రీస్తు స్వరూపము కలిగి ఉండాలి.

- **దేవుని సంకల్పము :** దేవునికి క్రీస్తులాంటి కుమారులు అనేకమంది కావలయును. గనుక క్రీస్తు ఎవరైయున్నారు ? :– క్రీస్తు దేవుని కుమారుడు (మత్తయి 16:16). తండ్రితో సమానుడు (యోహాను 5:18), అదృశ్యదేవుని స్వరూపి (కొలస్సీ. 1:15), దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత నివసించుచున్నది (కొలస్సీ. 2:9), దేవుని స్వరూపి (ఫిలిప్పీ. 2:6), వారసుడు (రోమా 8:17).

## 3. రోమా 8:30 -



## 4. దేవుని కుమారుడుగా జీవించుట సాధ్యమా ? - సాధ్యమే.

- క్రీస్తు స్వరూపము సాధించేది ఆత్మలో.
- క్రీస్తు శరీరధారిగా వచ్చి జీవించి, చూపించెను - 1పేతురు 2:22, 23; హెబ్రీ 5:7.
- అపొస్తలులు, ఆది క్రైస్తవులు–క్రీస్తును పోలి నడుచుకున్నారు - హెబ్రీ 11 అధ్యా॥
- అపొస్తలుడైన పౌలు - 1కొరింథీ. 11:1
- స్తెఫను - అపొ.కా॥ 7:60; లూకా 23:34
- ప్రయోజనము - శాంతి, సమాధానము, నెమ్మది.

**ముగింపు :**

- కాబట్టి మానవులు దేవునికి కుమారులగుటకు జన్మించుచున్నారు - దేవునికి కుమారులుగా తయారగుటకు జీవించుచున్నారు - దేవునికి కుమారులుగా మహిమ పొందుటకు మరణించుచున్నారు.
- నీవు దేవుని కుమారుడవుకమ్ము.


* * *

# 8. దేవుడు మానవులను ఎట్లు నిర్మించెను ?

## ఆత్మ- శరీరమను రెండు భాగములు గల వానిగ నిర్మించెను.

- దేవుడు సృష్టికర్త
- మనలనుమనము నిర్మించుకొనలేదు. దేవుడే మనలను నిర్మించెను.
- ఎట్లు మానవులను దేవుడు నిర్మించెను ?

**1. ఆత్మ + శరీరము రెండు భాగములు గలవానిగ నిర్మించెను :**




ఆది కాం. 2:7 – నేలమన్ను + జీవాత్మ
ప్రసంగి 12:7 – మన్ను + ఆత్మ
మత్తయి 10:28 – దేహము + ఆత్మ
2కొరింథి. 4:16 – బాహ్య పురుషుడు + ఆంతర్య పురుషుడు
1కొరింథి. 15:20 – క్షయత + అక్షయత
2కొరింథి. 5:1 – గుడారము (ఇల్లు) + ఆత్మ
2పేతురు 1:13 – గుడారము + ఆత్మ

- **శరీరము** – తల, కాళ్లు, చేతులు, మొండెము యొక్క సముదాయము.
- **ఆత్మ** – హృదయము, మనస్సు, మనస్సాక్షి యొక్క సముదాయము.
- ఈ శరీరములో ఆత్మ ఉన్నది. సామెతలు 20:27 "నరుని ఆత్మ యెహోవా పెట్టిన దీపము". హృదయములోని భావోద్రేకములను మనస్సు క్రియలలో పెట్టును, మనస్సాక్షి చేసిన పనిని తప్పు, ఒప్పుల నెంచును. ఇవి ఆత్మలో జరుగును.

**2. నేను అంటే ఎవరు - శరీరమా ? ఆత్మ ?**

- అసలు వ్యక్తి ఎవరు ? (ఆత్మా? శరీరమా?)
- John అంటే ఎవరు ? (ఆత్మా? శరీరమా?)
- అతడు / ఆమె అని శరీరమును పిలుచుచున్నామా? ఆత్మను పిలుచుచున్నామా?

దానియేలు 7:15 – "దానియేలను నేను నా దేహములో...." దానియేలు అనగా ఆత్మ, ఆత్మ ఈ దేహములో నివసించుచున్నది.

2కొరింథి. 5:7 – నేను (పౌలు) ఈ దేహములో నివసించుచున్నాను.

2కొరింథి. 5:8 – నేను (పౌలు) ఈ దేహమును విడిచిపెడతాను.

2కొరింథి. 5:9 – నేను (పౌలు) ఈ దేహమందున్నను, ఈ దేహమును విడిచినను.

2పేతురు 1:13 – నేను (పేతురు) ఈ గుడారములో నివసించుచున్నాను, ఈ గుడారమును విడచిపెట్టి వెళ్ళిపోతాను.

- నేను అంటే ఆత్మ, శరీరము కాదు. ఆత్మ (నేను) ఈ దేహములో నివసించు చున్నాను.

## 3. ఈ శరీరము ఎందుకు ?

- ఈ శరీరము ఎట్లు ఉపయోగపడుచున్నది ?

2కొరింథి. 5:1 – ఆత్మ భూమిపై నివసించుటకు ఈ శరీరము గుడారమువలె ఉపయోగపడుచున్నది (అవసరమైయున్నది) (2పేతురు 1:13).

- ఈ శరీరమునకు కోరికలు వుండవు. ఆత్మలో వుండే కోరికలను శరీరంతో తీర్చుకొనును (మత్తయి 15:18-19, 12:34; మార్కు 7:21).

## 4. ఈ దేహము ఆత్మకు ఎలాగు ఉపయోగపడును ?

- ఆత్మకు దేహమునకు గల సంబంధము ఏమిటి ?
- ఆత్మ దైవలక్షణములు (జీవం) సంపాదించుటకు శరీరం ఉపయోగపడును.
- క్రీస్తు స్వరూపమును సాధించేది ఆత్మలోనే
- భావోద్రేకములు ఆత్మలో యేర్పడును.
- శరీరం ఆత్మకు ఒక పనిముట్టువలె పనిచేయును.
- ఆత్మ శరీరమును ఉపయోగించుకొని దైవలక్షణములు పెంచుకొనును, క్రీస్తు స్వరూపమును సాధించును.
- మత్తయి 15:18-19, 12:34; మార్కు 7:21

## 5. శాశ్వతమైనది యేది ? అత్యంత విలువైనది యేది ?

1కొరింథి. 15:50 – శరీరం– క్షయమైపోయేది, అశాశ్వతమైనది, నశించిపోయేది. ఆత్మ – అక్షయమైనది, శాశ్వతమైనది, నాశనంలేనిది, పరలోకం వెళ్లేది.

2కొరింథి. 5:1 – శరీరం – శిథిలమైపోవును, ఆత్మ నిత్యమైనది.

ప్రసంగి 12:7 – శరీరం మంటిలో కలిసిపోవును, ఆత్మ నిత్యత్వములోనికి వెళ్లిపోవును.

## 6. ఈ దేహము అల్పమైన వాటితో పోల్చబడెను ?

ఎ) 1పేతురు 1:24 – గడ్డి, గడ్డిపువ్వు (యెష. 40:6)

బి) యాకోబు 4:14 – ఆవిరి, కొంతసేపు కనబడి అంతలోనే మాయమైపోవును.

సి) 2కొరింథి. 5:1 – శిథిలమైపోవు గుడారము (ఇల్లు)

డి) యోబు 8:8 – నీడ వంటిది

ఇ) యోబు 7:6 – నేతగాని నాడె

ఎఫ్) యెష. 40:15 – త్రాసుమీది ధూళి వంటిది

జి) యెష. 40:15 – చేదనుండి జారు నీటి బిందువు

హెచ్) ప్రసంగి 12:7 – మన్ను

- ఈ శరీర జీవితము అల్పమైన, స్వల్పమైన, క్షయమైపోవు వాటితో పోల్చబడెను.

## 7. శరీరమునకు - ఆత్మకు మధ్యగల పోలిక

| | జన్మ | ఆహారము | అలంకరణ | వ్యాధులు | మరణం |
|---|---|---|---|---|---|
| **శరీరము** | భౌతిక జన్మ (తల్లిదండ్రులకు జన్మించుట) | అన్నం, మాంసం, కూరగాయలు, పండ్లు మొ॥ | వస్త్రాలు, బంగారం, ఆభరణాలు | మలేరియా, టి.బి., టైఫాయిడ్, కేన్సర్, ఆస్తమా, షుగరు, హెచ్.ఐ.వి. | భౌతిక మరణం (శరీరంకు ప్రాణం లేకపోవుట) |
| **ఆత్మ** | ఆత్మీయ జన్మ (దేవునికి జన్మించుట – యోహా. 1:12–13, 3:3–6) | వాక్యం 1పేతురు 2:3 | సాదుత్వం, మృదుత్వం, దీనమనస్సు, ప్రేమ, పరిశుద్ధత, నీతి, సత్యం, జాలి. 1పేతురు 3:4–5, 5:4; గలతి. 5:22; 1తిమో. 2:9–10 | అసూయ, ద్వేషం, కలహం, జారత్వం, వ్యభిచారం, మోహం, త్రాగుడు, సిగరెట్లు, దనాపేక్ష, అబద్ధం, ఆకర్షణ, అలంకరణ, అన్యాయం. గలతి. 5:19–21 | ఆత్మీయ మరణం (ఆత్మకు జీవం లేకపోవుట) |

**ముగింపు :**

- దేహమును గూర్చి మరియు ఆత్మను గూర్చిన అవగాహనను కలిగియుందుము. మానవులలో కనీసము ఈ అవగాహన లేదు.
- నేను అంటే ఆత్మ అని విశ్వసించి, ఆత్మీయముగా బ్రతుకుదము.

* * *

# 9. దేవుడు మానవుని ఎట్లు నిర్మించెను ?

## కొన్ని సహజ కోరికలు గలవానిగ నిర్మించెను.

- దేవుడు మానవులను ఆత్మ శరీరమను రెండు భాగములు మాత్రమే కాకుండ, కొన్ని సహజ కోరికలతో నిర్మించెను.
- సహజ కోరికలు - పుట్టుకతోనే వచ్చును. గనుక దేవుడే వీటిని మానవులలో పెట్టి, సృష్టించెను. ఇవి దేవుని సంకల్పమును మనము సాధించునట్లు చేయును.
- ఈ సహజకోరికలే మనిషిని నడిపించును (Natural drives)
- ఈ సహజకోరికలను పెట్టిన దేవుడు, వాటిని తీర్చుకొను పద్ధతిని కూడ యేర్పరచెను.
- మానవుడు కోరికల మీద బ్రతుకును, కోరికల ద్వారా నడిపించబడును.

**A. సహజ కోరికలు :**

**1) ఆకలి దప్పిక - ఆది కాం॥ 1:29**

| తీర్చుకొను దైవ పద్ధతి | సాతాను పద్ధతి |
|---|---|
| కష్టపడి పనిచేసి, మంచిపని చేసి భోజనం చెయ్యాలి 2థెస్స. 3:10-12, ఎఫెస్సీ. 4:28 | అన్యాయం చేసి సంపాదించి దొంగతనం, మోసం, లంచము, కమీషన్లు |

**2) లైంగిక వాంఛ - ఆది కాం॥ 1:28**

| తీర్చుకొను దైవ పద్ధతి | సాతాను పద్ధతి |
|---|---|
| వివాహములోనే తీర్చుకొనవలెను. ఒక స్త్రీ + ఒక పురుషుడు హెబ్రీ. 13:4, 1కొరింథి. 7అధ్యా॥ | వ్యభిచారం జారత్వం కాముకత్వం |

**3) సహవాసం - ఆది కాం॥ 2:18**

| తీర్చుకొను దైవ పద్ధతి | సాతాను పద్ధతి |
|---|---|
| తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మతో సహవాసం చేయుట 1యోహా. 1:3, 2కొరింథి. 13:14 పరిశుద్ధులతో సహవాసం చేయుట. అపొ.కా॥ 2:42 | లోకంతో, దుష్టులతో, చెడ్డవారితో, కులంతో ధనంతో, రాజకీయాలతో |

**4) గొప్పవాడు కావాలనే కోరిక - ఆది కాం॥ 3:5**

| తీర్చుకొను దైవ పద్ధతి | సాతాను పద్ధతి |
|---|---|
| దేవుని కుమారులుగా అవ్వటమే గొప్ప. ఎఫెస్సీ. 1:4-6, యోహా. 5:18 | ధనం సంపాదించుటలో ఆస్థిపాస్తులు, ఉద్యోగం రాజకీయాలలో, పదవులలో |

**5) భద్రత - ఆది కాం॥ 3:4**

| తీర్చుకొను దైవ పద్ధతి | సాతాను పద్ధతి |
|---|---|
| దేవుని రాజ్యంలోనే భద్రత హెబ్రీ 12:28 | డబ్బులో, ఆస్థిలో భద్రత లేదు, ఇన్సూరెన్స్‌లో |

## B. ఎందుకు ఈ సహజకోరికలు పెట్టెను :

- ఆనందముగా, సంతోషముగా బ్రతుకుటకు, తృప్తిగా బ్రతుకుటకు, సామె. 13:19,12
- శరీరంతో తీర్చుకొనేవి - ఆకలి దప్పిక, లైంగిక వాంఛ (2 కోరికలు).
- ఆత్మతో తీర్చుకొనేవి - సహవాసం, గొప్పవాడు కావాలి, భద్రత (3 కోరికలు).
- మనిషి మరణం తరువాత ఇక ఈ దేహము ఉండదు గనుక శరీరముతో తీర్చుకొను ఆకలిదప్పిక మరియు లైంగికవాంఛ ఉండవు. అయితే ఆత్మతో తీర్చుకొను సహవాసం, గొప్పవారు కావాలి, భద్రత కొనసాగును. గనుక వాటిని మనము ఆత్మతో తీర్చుకొనవలెను.
- ఈ సహజ కోరికలే మనిషి యొక్క ఆత్మీయ జీవితము.

## C. దైవ పద్ధతిలో సహజకోరికలు తీర్చుకొనుటవలన లాభములు. సామె. 13:12,19

- Good character యేర్పడును (మంచి శీలము, మంచి వ్యక్తిత్వం)
- తృప్తి యేర్పడును.
- ఆనందముగా బ్రతుకుతాము.

## D. సాతాను పద్ధతిలో సహజకోరికలు తీర్చుకొనుటవలన నష్టములు.

- Bad character యేర్పడును (చెడు శీలము, చెడు వ్యక్తిత్వం)
- అసంతృప్తి కలుగును.
- దోషారోపణతో బ్రతుకుతాము.

**ముగింపు :** దేవుడు మనలో ఈ సహజకోరికలను పెట్టి, వీటిని తీర్చుకొను పద్ధతిలో ఆయనను అనుసరించవలెనని, సాతాను పద్ధతులకు లోబడకూడదని కోరుకొనుచున్నాడు. దేవుని రాజ్యములో ఉన్న వ్యక్తి దేవుని పద్ధతిలో తీర్చుకొనును. సాతాను రాజ్యములో ఉన్న వ్యక్తి సాతాను పద్ధతిలో తీర్చుకొనును.

ఈ సహజకోరికలను దైవపద్ధతిలో నీవు తృప్తిపరచుకుంటే పరలోకం చేసుకోగలవు.

• ఈ పాఠమును అర్థము చేసుకొనుటకు మరియు బోధించుటకు సులభమైన మరొకపట్టిక.

| **వచనం** | **సహజ కోరిక** | **తీర్చుకొను పద్ధతి** | | |
|---|---|---|---|---|
| | | దైవ పద్ధతి | సాతాను పద్ధతి | |
| **ఆది. 1:29** | **ఆకలి దప్పిక** | **కష్టపడి పనిచేసి భోజనం చెయ్యాలి.** 2థెస్స. 3:10-12 | అన్యాయం చేసి సంపాదించి, దొంగతనం, మోసం, లంచము, కమీషన్లు | శరీరంతో తీర్చుకొనుట |
| **ఆది. 1:28** | లైంగిక వాంఛ | **వివాహములోనే తీర్చుకోవలెను.** హెబ్రి 13:4; 1కొరింథీ. 7 అధ్యా॥ | వ్యభిచారం, జారత్వం, కాముకత్వం | శరీరంతో తీర్చుకొనుట |
| **ఆది. 2:18** | **సహవాసం** | **తండ్రి , కుమారుడు, పరిశుద్ధాత్మ, పరిశు ద్ధులతో సహవాసం.** 1యోహా. 1:3, 2కొరింథి. 13:14; అపో.కా॥ 2:42 | లోకంతో, దుష్టులతో, చెడ్డవారితో, కులంతో, ధనంతో, రాజకీయాలతో | ఆత్మతో తీర్చుకొనుట |
| **ఆది. 3:5** | **గొప్పవాడవ్వాలి** | **దేవుని కుమారులుగా అగుట.** ఎఫెసీ. 1:4-6; యోహాను 5:18 | ధనంలో, ఆస్థిలో, ఉద్యోగంలో, రాజకీయాలలో, పదవులలో | ఆత్మతో తీర్చుకొనుట |
| **ఆది. 3:4** | **భద్రత** | **దేవుని రాజ్యంలోనే భద్రత.** హెబ్రీ 12:28; మత్తయి 16:26; లూకా 9:25 | డబ్బులో, ఆస్థిలో, ఇన్సూరెన్స్‌లో | ఆత్మతో తీర్చుకొనుట |
| | ఆనందముగా సంతోషముగా బ్రతుకుటకు సామె. 13:19,12 | Good character మంచి శీలము యేర్పడును. మంచి వ్యక్తిత్వం, తృప్తిగా బ్రతుకును | Bad character చెడు శీలము యేర్పడును. చెడ్డ వ్యక్తిత్వం, అసంతృప్తిగా బ్రతుకును | |

# 10. సాతాను

## I. అర్థము :

- క్రైస్తవులు సాతానును గూర్చిన అవగాహన కూడా కలిగియుండవలెను.
- సాతాను అనగా అర్థము విరోధి, శత్రువు, enemy, adversary (1పేతు. 5:8).
- సాతాను అనుపదము సటానస్ (Satanas) అను గ్రీకుపదము నుండి వచ్చెను.
- ఎవరికి విరోధి :
  1. **దేవునికి విరోధి :–** మానవులు తమ సృష్టికర్తయైన దేవునిని యెరుగరాదు, ఆయనను పూజింపరాదు. విగ్రహారాధన చెయ్యాలి, సృష్టిని పూజించాలి, నాస్తికులుగా బ్రతుకవలెను.
  2. **దేవుని సంకల్పమునకు విరోధి :–** ఈ సృష్టికి మూలమైన దేవుని సంకల్పము సాధించబడరాదు, విఫలము చెందాలి. దేవునికి అనేక మంది కుమారులు తయారవ్వరాదు.
  3. **మానవులకు విరోధి :–** మానవులు నీతిగా, పరిశుద్ధముగా బ్రతుక కూడదు. చెడిపోయి, భ్రష్టులైపోయి, చెడ్డ అలవాట్లతో బ్రతుకవలెను–నరకానికి పోవలెను.
- సాతానుకు ఉపయోగించబడిన మరొక పదము "అపవాది" (డయబోలాస్ – diabolos). అనగా అర్థము అపవాదములు వేయువాడు (accuser, devil) (మత్తయి 4:3; 1థెస్స. 3:5). ఎవరిపై నిందలు వేయువాడు :– 1) దేవునిపై మానవులకు (ఉదా.:– ఆదాము, హవ్వ), 2) మానవులపై దేవునికి (యోబు).
- యోహా. 8:44–"వాడు", "కాడు", "వానియందు". మత్త. 4:10–"వానితో" (said to Him) అని సంబోధించాలి, "అది, ఇది, దానిని, దానితో అని సంబోధించరాదు.

## II. సాతాను ఎలా వచ్చెను ?

- ఎలా వచ్చెనో దేవుడు చెప్పలేదు. బైబిలులో లేదు.
- దేవుడు ఒక్కడే సృష్టికర్త. కలిగియున్నవన్నియు ఆయన వలననే కలిగెను – కొలొస్స. 1:16. సాతాను స్వయంభవుడు కాదు, సృష్టించబడినవాడు.
- అయితే దేవుడు చెడును సృష్టించెనా ? (సాతాను)
- శ్రేష్టమైన వాటినే దేవుడు సృష్టిస్తాడు. చెడును దేవుడు సృష్టించడు. (యాకో. 1:17).
- మానవులను కూడ దేవుని పోలికలో (ఆది. 1:26–27), యదార్థవంతులుగా సృష్టించెను. అయితే తరువాత చెడిపోయిరి (ప్రసంగి 7:29).
- ఆలాగే సాతానుని కూడ మంచివానిగానే సృష్టించి యుండవచ్చు, తరువాత దేవునికి విరోధి, శత్రువాయెను.
- సాతాను భౌతిక శరీరరూపము గలవాడు కాడు, ఆత్మరూపము గలవాడు.
- సాతాను ఒక దేవదూతై యుండవచ్చు (మానవులు తప్పితే ఇక వారే ఉన్నారు).

- **యెషయా 14:12-14** – ఇది సాతాను గూర్చికాదు.
  **యెషయా 14:4** – బబులోను రాజును గూర్చిన అపహాస్యపు గీతం
- **యెహెజ్కేలు 28:17** – ఇది కూడా సాతాను గూర్చికాదు.
  **యెహెజ్కేలు 28:12** – తూరురాజును గూర్చిన అంగలార్చు వచనం.
- క్రైస్తవ లోకంలో సాతాను గూర్చి చెప్పేకథ అంతము, జాన్‌మిల్టన్ వ్రాసిన పారడైజ్ లాస్టు (John Milton - Paradaise Lost, 1667) నవలలోని వృత్తాంతమై యున్నది. "లూసిఫర్ (Lucifer)" అని ఉపయోగించెను.
- లూసిఫర్ (Lucifer) అనుపదము మూలమునందలి హెబ్రీ భాషలో (పా.ని.)గాని, గ్రీకు భాషలో (క్రొ.ని.) గాని ఉపయోగించబడలేదు. బైబిలును లాటిన్ (Latin vulgate) భాషలోనికి అనువాదము చేసినప్పుడు ఈ పదమును ఉపయోగించిరి. యెషయా 14:12లో గల వేకువచుక్క లేదా నక్షత్రము (morning or shining one) అనుపదము స్థానములో ఉపయోగించిరి. లాటిన్ బాషలో వేకువచుక్కయైన శుక్ర గ్రహమును (venus) లూసిఫర్ అనికూడా పిలుస్తారు. ఈ పదమునే తరువాత King James Version (KJV - 1611)లోను, తరువాత అనేక భాషల్లోనికి బైబిలును అనువాదము చేసినప్పుడు ఉపయోగించిరి.
- 2పేతురు 2:4 – దేవదూతలు పాపము చేసినప్పుడు–ఇది యేమిటో తెలియదు.
  యూదా 6 – తమ ప్రధానత్వమును నిలుపుకొనక, తమ నివాసస్థలములను విడచిన దేవదూతలు–ఇది కూడ యేమిటో తెలియదు.
  లూకా 10:18 – సాతాను మెరుపువలె ఆకాశము నుండి పడెను – దీనికి కూడా వివరణ లేదు.
  ద్వితీయోప 29:29 – రహస్యములు దేవునికి చెందును.
- సాతానుడు ఉన్నాడు. అతడు ఎలా వచ్చాడు అనే దానికంటె అతని స్వభావము, అతనివలన దేవుని పిల్లలకు మరియు సమస్త మానవాళికి కలుగు నష్టము తెలుసుకొనుట ప్రాముఖ్యమైయున్నది.

## III. సాతానుకున్న పేర్లు :

1) మార్కు 3:22 – దయ్యములకు అధిపతి (the prince of devils)
2) యోహాను 12:31 – ఈ లోకాధికారి (the prince of this world)
3) ఎఫెసీ. 2:2 – వాయుమండల సంబంధమైన అధిపతి (the prince of the power of the air)
4) 2కొరింథీ. 4:4 – ఈ యుగసంబంధమైన దేవత (the God of this world)
5) మత్తయి 4:4 – శోధకుడు (tempter), సాతాను (satan adversary), దయ్యము (diabolos, accuser) (2థెస్స. 3:5)
6) లూకా 11:18 – బయల్జెబూలు (Beelzebul) (మత్తయి 12:26)

7) మత్తయి 13:39 – శత్రువు (enemy)

8) మత్తయి 13:9 – దుష్టుడు (evil one) (ఎఫెసీ. 6:16)

9) 2కొరింథీ. 6:15 – బెలియాలు (belial)

10)2కొరింథీ. 1:3 – సర్పము (the serpent)

11)ప్రకటన 12:7 – మహాఘట సర్పము (the dragon)

## IV. సాతాను గుణలక్షణములు (ప్రవర్తన, స్వభావము, బుద్ధి)

**1) మత్తయి 4:3 – శోధకుడు** (Tempter)

= శోధకుడు, శోధించేవాడు, అనగా పాపము చేయునట్లు ప్రేరేపించును.

- యాకోబు 1:14-15 :- దురాశ + శోధన = పాపము

  దురాశ ↓ మానవుని పాత్ర

  శోధన ↓ సాతాను పాత్ర

- మానవులను సాతానుడు 3 విధములుగా శోధించును. 1) శరీరాశ, 2) నేత్రాశ, 3) జీవపుధంబము (2యోహాను 2:16; మత్తయి 4:3-10).
- అతడు ఒకడు పాపము చేయునట్లు ప్రేరేపించును గాని మనలో దురాశ లేకుండ పాపము చెయ్యలేము.
- ఉదా. : 1) యోసేపును సాతాను శోధించెను, అయినను అతనిలో దురాశ లేదు గనుక పాపముచేయలేదు (ఆది. 39:9).

  2) ఇస్కరియోతు యూదాను సాతాను శోధించెను, అయితే అతనిలో దురాశ ఉన్నది గనుక పాపము చేసెను (యోహా 12:6).
- సాతాను ఎవరో ఒకరిద్వారా మనలను శోధించును.
- సాతాను పేతురు ద్వారా యేసును శోధించెను – మత్తయి 16:21-23

**2) మత్తయి 4:1 – అపవాది**

= అపవాదములు వేయువాడు, లేనిపోనివి కల్పించి ఇతరులపై నిందలు వేయును.

- దేవునిపై ఆదాము హవ్వకు అపవాదములు చెప్పెను – ఆది. 3:1-5
- యోబుపై దేవునికి అపవాదములు చెప్పెను – యోబు 1:9-11

**3) యోహాను 8:44 – అబద్ధికుడు, అబద్ధమునకు జనకుడు**

- సత్యము – దేవుని వలన కలిగెను – దేవుని వాక్యం సత్యమును బోధించును.
- అసత్యము–సాతాను వలన కలిగెను–అబద్ధ బోధలు, విగ్రహారాధన, సృష్టి ఆరాధన, మానవుని ఆరాధించుట, నాస్తికత్వం వంటి అసత్యములు సాతాను వలన కలిగెను.

**4) యోహాను 8:44 – నరహంతకుడు, నరులను చంపును.**

- ఈ భూమిపై కలహాలకు, కొట్లాటలకు, నరహత్యలకు కారకుడు.
- అనేకమంది నరకమునకు వెళ్లేటట్లుగా చేస్తున్నాడు.

**5) 2కొరింథీ. 2:11 – మోసగాడు**

- మోసము చేయువాడు, సర్వలోకమును మోసం చేయును, ప్రకటన 12:9.
- అనగా ఉన్నవి లేనట్లుగా, లేనివి ఉన్నట్లుగా నమ్మించి మోసం చేయును.
  ఉదా. :- ఆదాము, హవ్వలను మోసం చేసెను, 1తిమోతి 2:14.
- సత్యమును నమ్మకుండ, అసత్యమును నమ్మునట్లు మోసం చేయును.
- 2కొరింథీ. 11:14-15 – వెలుగుదూత వేషము వేసికొని వచ్చి, మోసగించును, వాని పరిచారకులు (అబద్ధ బోధకులు) నీతి పరిచారకుల వేషము ధరించుకొని మోసము చేయుదురు.
- 2తిమోతి 2:24-26 – అబద్ధ బోధకులను సాతాను చెరపట్టెను.

**6) 2కొరింథీ. 2:11 – తంత్రములు కల్పించును, తంత్రగొండి**

- దేనిలోనైనను తప్పును పట్టుకొనును.
- అనేక రకరకాలైన పద్ధతులు, ఎత్తులు వేయును. మనము ఊహించని, ఆలోచించలేని, గ్రహించలేని, ఊహకు అందని ఎత్తులు వేయును.

**7) 1పేతురు 5:8 – గర్జించు సింహము మ్రింగుటకు తిరుగును.**

- ఎప్పుడు, ఎవడు దొరకుతాడా అని తిరుగును.
- ఎవరు అసంతృప్తితో, దురాశలతో, బలహీనమైన విశ్వాసంతో, నిరాశ నిస్పృహలతో, ఆత్మీయ అజాగ్రత్తతో, నిర్లక్ష్యముతో వున్నారో వారికొరకు వెదకుచు తిరుగును.
- సాతాను, వాని పరిచారకులు ఎప్పుడు తిరుగుచునుందురు – 2కొరింథి. 11:14-15

**8) 2కొరింథీ. 4:4 – ఈ యుగసంబంధమైన దేవత**

- ఈ యుగముచేత పూజింపబడుచున్నాడు.
- ఎలా పూజింపబడుచున్నాడు ? 1కొరింథీ. 10:19-20.

**9) 2కొరింథీ. 4:4 – మనోనేత్రములకు గ్రుడ్డితనము కలుగజేయును**

- ఈ కాలంలో (యుగంలో) వున్న వారు దేవునిని యెరుగకుండ, ఆయన సంకల్పము తెలియకుండ వుండునట్లు మనోనేత్రములకు గ్రుడ్డితనము కలుగజేయును.
- దేవుని యెరుగని ప్రతివాడు సాతానుచే గ్రుడ్డివానిగ చేయబడ్డవాడు.
- ఎఫెస్సీ. 1:17 – సువార్త మనోనేత్రములను వెలిగించును.

**10) మత్తయి 13:19 – దుష్టుడు**


- చెడ్డవాడు, evil person
- చెడును ప్రోత్సహించును, చేయించును.
- విత్తిన వాక్యమును ఎత్తుకొనిపోవును.

**11) ఎఫెసీ. 2:2 – వాయుమండల సంబంధమైన అధిపతి**

**12) ప్రకటన 12:9 – సర్వలోకమును మోసము చేయును.**

- లోకమును – విగ్రహారాధన
- మతశాఖలను – అబద్ధబోధలు
- క్రీస్తు సంఘమును – అబద్ధబోధలు, కలహములు, పదవులు
- కుటుంబమును – కలహములు, విడాకులు

## V. సాతానుకు రాజ్యం వున్నది - మత్తయి 12:26




- సువార్తయొక్క పని సాతాను రాజ్యములో ఉన్నవారికి సువార్త చెప్పి, దేవుని రాజ్యములోనికి తీసుకొని వచ్చి, నిత్యజీవమునకు వెళ్లునట్లు చేయుటైయున్నది (అపో.కా॥ 26:16–18; కొలస్సీ. 1:13). సాతాను రాజ్యములో ఉండి చనిపోయిన వారు నిత్యనాశనమునకు పోవుదురు.

## VI. సాతానుకు అంతము ఉన్నది

- మత్తయి 25:41 – నిత్యనాశనం, నిత్యాగ్ని
- ప్రకటన 20:10 – గంధకములతో మండుగుండము.

**ముగింపు :**

యాకోబు 4:7 – అపవాదిని ఎదిరించుడి, మీయొద్దనుండి పారిపోవును. రోమా 16:20 – సాతాను యొక్క స్థానం మన కాళ్లక్రింద. అయితే దేవుడు సాతానును మనలను శోధించుటకు, పరీక్షించుటకు ఉంచియున్నాడు.

# 11. మానవ పతనము

- Fall of Man, Spiritual Death – ఆత్మీయ మరణము, మానవ పతనము.
- మానవ పతనము యొక్క ఫలితము ఆత్మీయ మరణము.
- పతనమగుట = నాశనమగుట, దిగజారుట, ఉన్నస్థితిని కోల్పోవుట.
- ఆర్థిక పతనము – ఒకప్పుడు ధనవంతుడు ఇప్పుడు పేదవాడగుట.
- ఆరోగ్యపతనము – ఒకప్పుడు మంచి ఆరోగ్యవంతుడు ఇప్పుడు రోగియగుట.
- ఆత్మీయ పతనము – ఒకప్పుడు పరిశుద్ధుడు, దేవుని పోలిక ఇప్పుడు పాపియగుట (ప్రసంగి 7:29; ఆది. 1:26). దేవుని పోలికను కోల్పోవుటనే ఆత్మీయ పతనం, ఆత్మీయ మరణం అందురు.
- ఈ మానవ పతనము ఎలా మరియు ఎట్లు సంభవించెను.

## I. మానవ పతనము ఏదెనులో ప్రారంభమయ్యెను - ఆది. 3:7-23

| ఆదాము హవ్వ పాపము చేయకముందు | పాపము చేసిన తరువాత |
|---|---|
| 1. దేవునితో సహవాసం, ధైర్యం | 1. భయం, దేవునికి దూరమగుట |
| 2. పరిశుద్ధత | 2. సిగ్గు |
| 3. యదార్థత, నిర్మలుడు | 3. కపటము |
| 4. సత్యవంతుడు | 4. అబద్ధమాడెను |
| 5. నిజాయితీపరుడు | 5. ఇతరులపై నిందమోపుట |
| 6. మంచి మనస్సాక్షి | 6. దోషారోపణ |
| 7. మంచి గుణం | 7. మంచి చెడ్డల గుణం |
| 8. ఆశీర్వాదములు | 8. శాపములు |
| 9. జీవం (దేవుని స్వభావం) | 9. ఆత్మీయ మరణం |

## II. నోవహు కాలంనాటి ప్రజల పరిస్థితి : ఆది. 6:1-12

| నోవహు | ప్రజల పరిస్థితి |
|---|---|
| 1. నీతిమంతుడు | 1. వివాహ వ్యవస్థ పతనం। వ్యభిచారం, జారత్వం, కాముకత్వం పెరిగిపోయాయి. |
| 2. నిందారహితుడు | 2. చెడుతనం భయంకరమైన స్థాయికి వచ్చింది. |
| 3. దేవునితో నడచెను | 3. హృదయం యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలం చెడ్డది (హృదయం చెడిపోయింది). |
| | 4. భూలోకము దేవుని సన్నిధిని చెడిపోయెను. |
| | 5. బలాత్కారముతో నిండిపోయెను. |
| | 6. సమస్తశరీరులు తమ మార్గమును చెరిపి వేసుకొనిరి. |

## III. అబ్రహాము కాలంనాటి సొదొమ, గొమొఱ్ఱా పట్టణముల పరిస్థితి. ఆది. 19:1-29, 2పేతురు 2:6-8

- ప్రజల పాపము భయంకరము
- అన్ని వయస్సులలో వున్న ప్రజలు (బాలురు, యవ్వనులు, వృద్ధులు) చెడిపోయిరి.
- స్వలింగ సంపర్కులు (గే, హోమో) వుండిరి. బలాత్కారముగా కూడుట.
- దేవుడు ఆ పట్టణములను ఆకాశము నుండి అగ్ని గంధకములను కురిపించి నాశనము చేసెను.
- లోతును రక్షించెను.

## IV. ఇశ్రాయేలీయుల పరిస్థితి - (నిర్గమ కాండము నుండి మలాకీ గ్రంథము వరకు), యిర్మీయా 31:31-34; యెషయా 59:1-4


- దేవుడు ఇశ్రాయేలీయులను నీతిగా, పరిశుద్ధముగా బ్రతుకునట్లు ధర్మశాస్త్రము నిచ్చెను. అయితే వీరు దానిని అనేకమార్లు భంగపరచిరి.
- దేవుని యెరుగని అన్యజనులవలె వీరును అనేకమారులు ప్రవర్తించిరి.
- విగ్రహారాధన, వ్యభిచారము, జారత్వం, కర్ణపిశాచము చేయు వారు కలరు, సోదె చెప్పువారు, శకునము చూచెడివారు, మంత్రయోగములు చేసేవారు, దొంగతనం, అక్రమ మానవ సంబంధములు, యాజకులను చంపిరి, అన్యాయ అక్రమ ప్రవర్తన, అన్య వివాహములు మొ॥ ఇశ్రాయేలీయుల మధ్య వుండెను.
- అనేకమంది ఇశ్రాయేలీ ప్రజలు, న్యాయాధిపతులు, యాజకులు, రాజులు, ప్రవక్తలు నీతిగా పరిశుద్ధముగా బ్రతికిరి.

## V. నేటి కాలంనాటి మానవ పతనం :

- ఎక్కడ చూచినా అన్యాయం
- అసూయ, ఈర్ష్య, మత్సరం
- ద్వేషం, కలహము, కుట్రలు
- కపటము, వేషధారణ, నటన
- కొట్లాటలు, దెబ్బలాటలు, నరహత్యలు
- మనుష్యుల మధ్య వివక్షలు
- దోపిడి, దొంగతనం, బెట్టింగ్
- మోసం, దగా, వంచించుట, కుయుక్తి
- అశ్లీలమైన వస్త్రధారణ, విపరీతాలంకరణ
- అశ్లీలత, అసభ్యత, అర్ధనగ్నత్వం
- లంచము, ధనాపేక్ష
- గర్విష్టులు, అహంకారులు
- అణచివేత, బానిసత్వం, హింస
- వ్యభిచారం, జారత్వం, సహజీవనం
- మోహపు చూపు, మోహం
- విడాకులు, విడివిడిగా జీవించుట
- బహుభార్యత్వం, బహుభర్తృత్వం
- రౌడీలు, సెటిల్‌మెంట్లు, రేప్స్
- చెడు సినిమాలు, సీరియల్స్
- రికార్డింగ్ డాన్సులు, అశ్లీల నృత్యాలు
- త్రాగుడు, సిగరెట్లు, పాన్‌పరాగ్
- మత్తుపదార్థాలు (డ్రగ్స్)
- ఫోర్నోగ్రఫీ, బూతులు, డైలాగులు
- క్లబ్బు, పబ్బు, రేవ్ పార్టీలు
- కుల / మత / ప్రాంతీయ తత్వం
- విగ్రహారాధన, మూఢనమ్మకాలు
- గే, హోమో
- టెర్రరిజం, తీవ్రవాదం

## VI. మానవ పతనము ఎట్లు సంభవిస్తుంది - రోమా 1:18-32

- దేవుని పోలికలో సృష్టించబడిన మానవుడు పతనమైపోవుట ఎట్లు జరిగినదో దేవుడు ఈ లేఖనభాగమునందు వివరించెను.




- ఎప్పుడైతే మానవుడు దేవుని సత్యమును అడ్డగించి, సృష్టికర్తయైన దేవునికి దూరమయ్యాడో అప్పుడే మానవపతనము ప్రారంభమయ్యెను.
- దేవుని సత్యము అనగా – దేవుని గూర్చిన వాస్తవము, నిజము (దేవుడు సృష్టికర్త, అక్షయుడు, సర్వశక్తిమంతుడు, సర్వజ్ఞుడు, సర్వాంతర్యామి, నిత్యుడు, ఆత్మస్వరూపి, పరిశుద్ధుడు, ప్రేమాస్వరూపి, ఉగ్రుడు).
- దేవునికి దూరమగుటవలననే మానవులు మరియు ఈ సమాజము ఇలా పాడైపోయింది (1:18).
- దేవుని సత్యమును అడ్డగించుట వలన ⟶ హృదయం అంధకారమగును. ఆత్మసంబంధమైన విషయాలు కనిపించవు, దేవుడు ఉన్నాడని నమ్మడు ⟶ హృదయములో దురాశలు, చెడ్డ కోరికలు ప్రారంభమగును (1:24) – ఇట్టి హృదయము తుచ్ఛమైన, నీచమైన కోరికలకు దారితీయును (1:26) ⟶ అప్పుడు భ్రష్టమనస్సు గల మనిషిగా తయారగును (1:27).
- భ్రష్టమనస్సు వచ్చేసిన వ్యక్తి 21 చెడ్డలక్షణములతో నిండిపోయి, వాటిని చేయుచు చెడ్డవాడిగా బ్రతుకుచునుండును (1:29–31).
- ఇలా బ్రతుకుచున్న మానవుడు ఆత్మీయంగా మరణించినవాడైయున్నాడు (1:32).

## VII. మానవ పతనము యొక్క ఫలితము - 1:32

- ఆత్మీయ మరణము
- నిత్యనాశనము

**ముగింపు :** రోమా 7:24 – ఆత్మీయంగా నేను పతనమయ్యాను అని అర్థమైన వ్యక్తి, "అయ్యో నేనెంత దౌర్భాగ్యుడను? ఇట్టి మరణమునకు లోనగు శరీరమునుండి నన్ను ఎవడు విడిపించును?" అని భావించును.

# 12. పతనమైన మానవుని రక్షించుటకు దేవుడు చేసిన యేర్పాటు

- ఆత్మీయంగా పతనమైన మానవుని ఎవరు రక్షించాలి? దేవుడే రక్షించవలెను.
- ఆత్మీయంగా పతనమైన మానవుడు తిరిగి బాగుపడుటకు కావలసినవి :-

  1) రక్షణ

  2) దేవుని పరిపాలన

  3) ఆత్మసంబంధమైన మంచి వాతావరణం
- ఉదా.:- రోగి బాగుపడుటకు కావలసినవి - 1) వైద్యం 2) బలమైన ఆహారం 3) మంచి వాతావరణం


## I. యేసుక్రీస్తును వాగ్దానము చేసెను

- పతనమైన మానవుని రక్షించుటకు దేవుడు యేసుక్రీస్తును వాగ్దానము చేసెను.

  1. ఆది. 3:15 - స్త్రీ సంతానము - గలతీ 4:4 - యేసుక్రీస్తు
     - క్రీస్తు కన్యకకు జన్మించును.
     - క్రీస్తును సిలువవేయును - మడిమెమీద కొట్టును.
     - క్రీస్తు మరణము జయించి సాతాను తల చితకగొట్టును.
  2. ఆది. 22:18 - అబ్రహాము సంతానము - గలతీ. 3:16 - యేసుక్రీస్తు
     - అబ్రహాము సంతానములో నుండి క్రీస్తు వచ్చును.
     - భూలోకములో సమస్త జనులు ఆశీర్వదించబడుదురు.
  3. 2సమూ. 7:12-18 - దావీదు సంతానము - లూకా 1:32 - యేసుక్రీస్తు
     - రాజుగా చేస్తాను.
     - దావీదు సింహాసనముపై కూర్చుండబెట్టుదును
     - అతని రాజ్యము అంతములేనిదై యుండును.
     - ఒక మందిరము కట్టును
  4. ద్వితీ. 18:16-19 - మోషే వంటి ప్రవక్త - యేసుక్రీస్తు - అపొ.కా॥ 3:22-23
     - ప్రభువైన దేవుడు నావంటి ఒక ప్రవక్తను పుట్టించును.
     - అన్ని విషయములలో మీరు ఆయన మాట వినవలెను.

- నిత్యత్వములో దేవుడు తనకు క్రీస్తులాంటి కుమారులు కావలెనని నిర్ణయించెను (ఎఫెస్సీ. 1:4-6), మానవుడు పాపము చేస్తాడు అప్పుడు క్రీస్తును పంపవలెనని నిర్ణయించెను (1పేతురు 1:20), మానవుని క్రీస్తు రక్తము ద్వారా విమోచించి, రక్షించి, సంఘములో వారిని ఆత్మీయముగా ఎదుగవలెనని నిర్ణయించెను (ఎఫెస్సీ. 3:8-11).

## II. యేసుక్రీస్తు ఎప్పుడు రాజాయెను ? దానియేలు 2:31-44



| | | |
|---|---|---|
| శిరస్సు | - బంగారం | - బబులోను రాజ్యం (క్రీ॥పూ॥ 626-539) |
| భుజములు, ఛాతి | - వెండి | - మాదీయ పారశీక రాజ్యం (క్రీ॥పూ॥ 539-331) |
| ఉదరము, తొడలు | - యిత్తడి | - గ్రీకురాజ్యం (క్రీ॥పూ॥ 331-168) |
| మోకాళ్ళు పాదములు | - ఇనుము | - రోమారాజ్యం (క్రీ॥పూ॥ 133-క్రీ॥శ॥476) |
| | - రాయి | - దేవుని రాజ్యం (శాశ్వతముండును) |

- ఈ ప్రవచనమును దేవుడు క్రీ॥పూ॥ 600 సం॥ బబులోను చక్రవర్తియైన నెబుకద్నెజరునకు బయలుపరచెను (2:28-29).
- బబులోను రాజ్యం తరువాత మాదీయ పారశీక రాజ్యము వచ్చెను, తరువాత గ్రీకు రాజ్యము వచ్చెను, తరువాత రోమా రాజ్యము వచ్చెను.
- ఈ రోమారాజుల కాలములో దేవుడు ఒక రాజ్యమును స్థాపించును. ఈ రాజ్యము దానిని పొందినవారికే చెందును (2:36, 44) - ఇది మానవులను రక్షించుటకు దేవుడు చేసిన ఏర్పాటు.
- క్రీస్తు రోమారాజుల కాలంలో జన్మించెను. అప్పటి రోమా చక్రవర్తి సీజర్ అగస్టస్ - లూకా 2:1.
- క్రీస్తు రోమారాజుల కాలంలో సిలువవేయబడి, సమాధి చేయబడి, తిరిగి లేచెను, ఆరోహణుడయ్యెను. అప్పటి రోమా చక్రవర్తి సీజర్ తిబెరియస్ - లూకా 3:1-2, అపో.కా॥ 1:3-9.
- రోమారాజుల కాలంలో దేవుడు రాజ్యమును స్థాపించెను. ఈ రాజ్యము శాశ్వతమైనది, నాశనము కలుగదు. ఈ రాజ్యము సర్వ భూప్రపంచమునకు వ్యాపించును, ఇది దానిని పొందిన వారికే చెందును - దాని. 2:36, 44, అపో.కా॥ 2:36, ఎఫెస్సీ. 1:20-21
- ఈ రాజ్యము యుగముల వరకు (అంతము వరకు) నిలచును. దానియేలు 2:44


## III. యేసుక్రీస్తు ఏ సమయంలో రాజాయెను ? - దానియేలు 7:13-14

- యేసుక్రీస్తు ఆరోహణుడై పరలోకమునకు వెళ్లి, దేవుని సన్నిధిని ప్రవేశించెను.
- మహావృద్ధుడు - తండ్రియైన దేవుడు
- మనుష్యకుమారుడు - యేసుక్రీస్తు


↓

రాజుగా చేసెను

- ప్రభుత్వము, మహిమ ఆధిపత్యము క్రీస్తునకు యియ్యబడెను.
- ఆయన రాజ్యము శాశ్వతమైనది, అది ఎన్నడును తొలగిపోదు, అది ఎప్పుడును లయముకాదు.
- నెరవేర్పు - అపో.కా॥ 1-2 అధ్యా॥లు




## IV. కొలస్సీ. 1:13, క్రీస్తు రాజ్యమునందు విమోచన, రక్షణ.




- పతనమైన మానవుని రక్షించుటకు దేవుడు చేసిన యేర్పాటు – క్రీస్తును పంపించుట – సిలువలో రక్తము కార్చి ప్రాణము పెట్టుట – సమాధిని గెలిచి పునరుత్తానము చెందుట – ఆరోహణమై పరలోకమునకు వెళ్ళిపోవుట – క్రీస్తు తన కుడిపార్శ్వమున కూర్చుండబెట్టుకొని రాజుగా చేయుట – క్రీస్తు రాజ్యం భూమిపై స్థాపించుట.
- మానవులను రక్షించి రాజ్యంలో పెట్టి పరిపాలన చేయుట – ఆ రాజ్యంలో మంచి వాతావరణమును యేర్పరచుట – మరణము తరువాత పరలోకమునకు తీసుకొని వెళ్ళడము.

**ముగింపు :** పతనమైన మానవుని రక్షించుటకు క్రీస్తు చేసిన పనులు.

ఎ) ప్రాయశ్చిత్తబలిగా చేయబడెను (1పేతురు 1:18-20)

1. ఆయన ప్రాణమునిచ్చెను / రక్తము పెట్టెను.
2. నిర్దోషమైన రక్తము.

బి) క్రీస్తునందు అనే పరిధిని ఏర్పరచెను (ఎఫెస్సీ. 3:1-4)

1. సమస్త ఆశీర్వాదములు
2. ఆత్మసంబంధమైన వాతావరణము
3. క్రీస్తును మనకు మాదిరిగా ఉంచెను (1పేతురు 2:21-22)

సి) దేవుడు యేసుక్రీస్తును యాజకునిగా చేసెను (హెబ్రీ 7:26)

# 13. దేవుని రాజ్యము

## I. అర్థము :

- రాజ్యము అనగా పరిపాలన, Kingdom = to rule, reign
  మల్కూత్ (హెబ్రీ)
  బాసిలియ (గ్రీకు
  కింగ్‌డమ్ (ఇంగ్లీష్)
  రాజ్యము (తెలుగు)
- "దేవుని రాజ్యము" అనగా "దేవుని పరిపాలన" అని అర్థము
- "సాతాను రాజ్యము" అనగా "సాతాను పరిపాలన" అని అర్థము
- దేవుని పరిపాలనకు సంబంధించి రెండు సంగతులు కలవు –
  1) దేవుడు ఈ సృష్టినంతటిని పరిపాలించుచున్నాడు (భౌతికసంబంధమైన పరిపాలన – శక్తితో).
  2) దేవుడు మానవుల ఆత్మలను పరిపాలించుచున్నాడు (ఆత్మసంబంధమైన పరిపాలన – తండ్రిగా).

## II. దేవుడు సమస్తమును యేలువాడు ..

- 1దినవృ. 29:10–12 – సమస్తము దేవుని వశము, సమస్తమును యేలువాడు. – దృశ్యమైనవి, అదృశ్యమైనవి. కొలస్స. 1:16.
- దృశ్యమైనవి – ఈ సృష్టి అంతయు దేవుని నియంత్రణలో ఉన్నది (control) ఈ సృష్టి (ఆకాశములు, భూమి, సూర్యచంద్ర నక్షత్రములు, గ్రహములు, సమస్త జీవులు, గాలి, వర్షం, మానవ శరీరం).
  భూలోక రాజ్యములు – రాజులు / అధికారులు
- అదృశ్యమైనవి – ఆత్మసంబంధమైనవన్నియు కూడా ఆయన నియంత్రణలో ఉన్నవి (control) (దేవదూతలు, సాతాను, మానవుల ఆత్మలు, పరలోకము, నరకము).

## III. దేవుని రాజ్యము

### ఎ) దేవుని రాజ్యం ఆత్మసంబంధమైనది

యోహాను 18:36 – ఈలోకసంబంధమైనది కాదు.
లూకా 17:20–21 – ప్రత్యక్షముగా రాదు.

- ఇప్పుడు మనము చర్చించబోయే దేవుని రాజ్యము ఆత్మసంబంధమైనది. భౌతికసంబంధమైనది కాదు. అనగా భౌతికసంబంధమైన సరిహద్దులు గల ఒక ప్రదేశమునకు చెందినది కాదు.
- రోమా 14: 17 – దేవుని రాజ్యము అనగా దేవుని ఆజ్ఞలచేత పరిపాలించ బడుతూ నీతి, సమాధానము, పరిశుద్ధాత్మ యందలి ఆనందముతో జీవించు ప్రజలైయున్నారు (group of people).
- దేవుని రాజ్యము అనగా దేవునిచేత పరిపాలించబడుతూ, నీతి సమాధానము పరిశుద్ధాత్మ యందలి ఆనందముగల జనులైయున్నారు.

**బి) దేవుని రాజ్యము శాశ్వతమైయున్నది.**

- దేవుని రాజ్యము శాశ్వతమైనది అనగా, దేవునిచేత పరిపాలించబడుచున్న ప్రజలు అన్నికాలములలో ఉన్నారు, వారే దేవుని రాజ్యమైయున్నారు.
- 1తిమోతి 1:17 – దేవుడు సకల యుగములలో రాజు
- కీర్తన 145:13 – దేవుని రాజ్యము శాశ్వతమైనది.

**నిత్యత్వము** → కాలము ... కాలము ← **నిత్యత్వము**

| **సృష్టిలేదు** | **ఆదాము** | **నోవహు** | **అబ్రహాము** | **ఇశ్రాయేలీయులు,** నిర్గమ 19:6 | | | ఇప్పుడు<br>**క్రైస్తవులు** | **సృష్టి లేదు** |
|---|---|---|---|---|---|---|---|---|
| దేవుడు<br>కుమారుడు<br>పరిశుద్ధాత్మ<br>మత్త. 6:9<br>దేవదూతలు | ఆది.<br>2:17 | ఆది.<br>6:22,<br>6:9 | ఆది.<br>12:22,<br>18:19 | న్యాయాధిపతులు<br>న్యాయాధి.<br>8:12,23 | రాజులు<br>1సమూ.<br>8:6<br>1దిన.వృ.<br>29:10-13 | యేసుక్రీస్తు శరీరధారిగానున్నకాలం<br>లూకా<br>17:21<br>మత్తయి<br>21:43 | దేవుని రాజ్యం<br>(క్రీస్తుసంఘం)<br>క్రీస్తు రాజు<br>అపొ. 2:36<br>క్రీస్తు రాజ్యం<br>కొలొస్స. 1:13<br>క్రీస్తు అంతము వరకు పరిపాలించును, తరువాత తండ్రికి రాజ్యం అప్పగించును.<br>1కొరింథీ.<br>15:21-25 | దేవుడు<br>కుమారుడు<br>పరిశుద్ధాత్మ<br>దేవుని రాజ్య పౌరులు<br>(దేవుని కుమారులు)<br>1కొరింథీ.<br>15:24-25<br>దేవదూతలు |

**సృష్టి ప్రారంభం**
కాలము ప్రారంభం

**క్రీస్తు రాకడ**
**సృష్టి అంతము**
కాలము అంతము

**ముగింపు :**

- దేవుని రాజ్యము శాశ్వతమైనది, దేవుడు అన్నికాలములలో రాజు.
- పరలోకములో దేవుని పరిపాలన జరుగుచున్నది.
- కాలము ప్రారంభమైనది మొదలుకొని ఈ భూమిపై దేవుని పరిపాలన వున్నది, కాలము అంతము వరకు ఈ భూమిపై దేవుని పరిపాలన వుండును.
- ఈ పాఠము ద్వారా అన్నికాలములలో దేవుని రాజ్యము ఎవరైయున్నారు మరియు ఇప్పుడు దేవుని రాజ్యము ఎవరైయున్నారో గ్రహించగలరు.

* * *

# 14. క్రీస్తునందు - లోకమునందు

- బైబిలు చదువునప్పుడు రెండు ఆత్మీయ స్థితులు లేదా పరిధులు బైబిలు అంతయు కనిపించును. అవి క్రీస్తునందు మరియు లోకమునందు అను రెండు ఆత్మీయ స్థితులు / పరిధులైయున్నవి.
- భౌతికముగా మానవులు అందరము కలిసే వుంటాము గాని, మనలో రక్షించ బడినవారు ఆత్మీయంగా క్రీస్తునందు వుంటారు, రక్షించబడనివారు ఆత్మీయంగా లోకమునందు వుంటారు.
- బైబిలునందు, ముఖ్యముగా క్రొత్తనిబంధనలో క్రీస్తునందు మరియు లోకము నందు అనుమాటలు కనిపించును.
- క్రీస్తునందు అనగా దేవునిరాజ్యము మరియు లోకమునందు అనగా సాతాను రాజ్యమునందు.

**1. క్రీస్తునందు - లోకమునందు అను రెండు ఆత్మీయ పరిధులు / స్థితులు :**

**A. క్రీస్తునందు (In the Christ)**

2కొరింథీ. 5:17 – క్రీస్తునందు
ఎఫెసీ. 1:4 – తన ప్రియునియందు
ఎఫెసీ. 1:10 – క్రీస్తునందు
కొలొస్స. 1:14 – కుమారునియందు
ప్రకటన 14:13 – ప్రభువునందు
రోమా 8:2 – క్రీస్తుయేసు నందు

- ఈ పరిధిని క్రీస్తు పాలించుచున్నాడు (కొలస్సీ. 1:13)

**B. లోకమునందు (In the World)**

1యోహాను 2:15 – లోకములో
యోహాను 15:19 – లోకములో నుండి
యోహాను 16:33 – లోకములో నుండి
ఎఫెసీ. 1:13 – అంధకార సంబంధమగు అధికారములో నుండి
అపొ.కా॥ 26:16-18 – సాతాను అధికారము నుండి
2తిమోతి 4:10 – లోకములోనికి వెళ్లిపోయెను


- ఈ పరిధిని సాతాను పాలించుచున్నాడు (యెష. 16:9-11; అపొ.కా॥ 26:16-18).

## 2. క్రీస్తునందు అను పరిధి ఎప్పుడు ప్రారంభమాయెను :

- సంఘము ప్రారంభమైనప్పటి నుండి - అపొ.కా॥ 2:41
- క్రీస్తునందు అనగా క్రీస్తు సంఘమునందు

## 3. క్రీస్తునందు ఆశీర్వాదములు ఉన్నవి - లోకమునందు శాపములు ఉన్నవి :

- భౌతిక సంబంధమైనవి దేవుడు అందరికి యిచ్చును - మత్తయి 5:45
- ఆత్మసంబంధమైన ఆశీర్వాదములు క్రీస్తునందు మాత్రమే కలవు-ఎఫెస్సీ. 1:3
- లోకమునందున్నవారికి శాపములు ఉన్నవి - రోమా 8:2
- యేసుక్రీస్తు లోకమునందున్న వారిని విడుదలచేయుటకు తన రక్తమును చిందించెను - కొలొస్స. 1:13, అపొ.కా॥ 20:28, మత్తయి 20:28.
- క్రీస్తులోనికి వచ్చిన వ్యక్తి తన ఆత్మీయస్థితిని మార్చుకొనుచున్నాడు.
- క్రీస్తునందున్న వారికి ఆత్మసంబంధమైన ప్రతి ఆశీర్వాదమునిచ్చెను-ఎఫెస్సీ. 1:3



## 4. క్రీస్తునందు ఆత్మసంబంధమైన ప్రతి ఆశీర్వాదములు ఎందుకు ఇచ్చెను :

- క్రైస్తవుడైన వ్యక్తికి మాత్రమే దేవుడు ఆత్మసంబంధమైన ప్రతి ఆశీర్వాదములు యిచ్చెను. ఎఫెస్సీ. 1:3
- క్రీస్తునందున్న వ్యక్తి ఈ ఆశీర్వాదములను ఉపయోగించుకొని పాపము చేయకుండ బ్రతికి, దేవుని కుమారుడుగా తయారవుటకు ఇచ్చెను - 1పేతురు 1:4.
  - ఈ లోకమందున్న భ్రష్టత్వమును తప్పించుకొని
  - దేవస్వభావం సంపాదించుటకు
- క్రీస్తునందున్న వ్యక్తి మాత్రమే దేవుని కుమారుడుగా తయారయ్యి నిత్యజీవమును పొందగలడు.

**ముగింపు :**

- క్రీస్తునందు మాత్రమే ఆత్మసంబంధమైన ఆశీర్వాదములు కలవు. లోకమునందు లేవు.
- ఒకడు ఆత్మీయంగా ఎదిగి, క్రీస్తు స్వరూపమును సాధించుచోటు క్రీస్తునందు మాత్రమే.

* * *

# 15. పాపము నుండి విడుదల

- “పాపము” (sin) అనుపదము క్రొత్తనిబంధనలో "Hamartia" (హమార్త్య) అను గ్రీకుపదము నుండి వచ్చెను. అనగా missing the mark, గీతదాటుట, failure, being in error.
- సాధారణముగా పాపము అనగా అర్థము Lawlessness అక్రమము, చట్టవ్యతిరేకము, క్రమము కానిది అని అర్థము.
- దేవుడు మానవులను సృష్టించిన తరువాత, మానవులు ఎలా జీవించవలెనో వారికి చట్టమును, ఆజ్ఞను, క్రమమును దేవుడు యేర్పరచెను.
- ఒక చట్టము (Law) లేకపోయినట్లయితే మానవులు జంతువులలాగున, మృగములలాగున, పశువులలాగున జీవించియుందురు.
- పాపము అనగానేమో మానవులు అనుకొనునది కాదుగాని, దేవుడు యేమి చెప్పెనో చూడుము.

## I. పాపము అనగానేమి ?

**1. 1యోహాను 3:4 – ఆజ్ఞాతిక్రమము పాపము.**

ఎవరి ఆజ్ఞ అతిక్రమిస్తే పాపము? దేవుని ఆజ్ఞ. మానవులను సృష్టించిన దేవుడు వారు క్రమముగా, నీతిగా, పరిశుద్ధముగా బ్రతుకుటకు ఆజ్ఞలను ఇచ్చెను. పాపముచేయు ప్రతివ్యక్తి దేవుని ఆజ్ఞను అతిక్రమించుచున్నాడు. కాబట్టి మొట్టమొదట, అది దేవునికి వ్యతిరేకముగా పాపము చేయుటైయున్నది.

**2. 1యోహాను 5:17 – సకల దుర్నీతి పాపము**

దేవుని నీతికానిది యేదైనను దుర్నీతియైయున్నది. నీతి అనగా దేవుడు ఒకపనిని ఎలా చేయమని చెప్పెనో అలా చేయుట నీతియైయున్నది. దేవుని నీతికానిది యేదైనను అది పాపమైయున్నది.

**3. యాకోబు 4:17 – మేలైనది చేయకుండుట పాపము**

ఇది మేలు అని తెలిసిన తరువాత ఆ మేలు చేయ కుండుట, గైకొనకపోవుట తప్పు, పాపము.

**4. రోమా 14:23 – విశ్వాస మూలముకానిది పాపము.**

ఏదైన పనిచేయునప్పుడు వాక్యప్రకారము ఇది సరియైనది లేదా ఇది సరియైనదికాదు అనే విశ్వాసము మనకు వుండవలెను. విశ్వాసము లేకుండ యేపని చేసినను అది పాపమైయున్నది.

## II. మానవుడు పాపము ఎందుకు చేయుచున్నాడు ? యాకోబు 1:14-15

- ఒక వ్యక్తి ఎట్లు పాపము చేయునో యాకోబు 1:14-15 వివరించెను. "ప్రతివాడును తన స్వకీయమైన దురాశచేత ఈడ్వబడి, మరులుకొల్పబడినవాడై శోధింప బడును. దురాశ గర్భము ధరించి పాపమును కనగా, పాపము పరిపక్వమై మరణమును కనును".

**దురాశ + శోధన = పాపము ⟶ మరణము**

- దురాశ - మానవుని యొక్క పాత్ర & శోధించుట - సాతాను పాత్రయైయున్నది.
- ఒకనిలో చిన్నగా ప్రారంభమగు దురాశ పెరిగి, పెద్దదై మరులుకొల్పబడిన వాడగును. అప్పుడు సాతాను శోధించును, పాపము చేయును.
- ఒకనిలో దురాశ ఉంటే సాతాను శోధించును. అప్పుడు ఆ వ్యక్తి పాపము చేయును. అయితే, దురాశ లేకపోతే సాతాను శోధించినను పాపము చేయడు. కాబట్టి, ఒక వ్యక్తి పాపము చేయుటకు, పాపము చేయకుండుటకు ఆ వ్యక్తే కారణము.

## III. మానవునికి పాపము ఎలా వస్తుంది ?

- ఒక వ్యక్తికి పాపము ఎలా వస్తుంది, ఎలా పాపి అవుచున్నాడు ?

**1. జన్మపాపము ఉన్నదా ? - లేదు**

- జన్మపాపము అనగా మానవుడు జన్మతోనే, పుట్టుకతోనే పాపియైయున్నాడు మరియు జన్మతోనే మానవుని పాపిగా దేవుడు పుట్టించెను అని అర్థము.

ఎ) యాకోబు 1:17 - **"శ్రేష్టమైన ప్రతి యీవియు దేవుని యొద్ద నుండి వచ్చును. దేవుడు చేసినది సమస్తము శ్రేష్టమైయున్నది."**
ఈ సమస్తసృష్టిని మరియు మానవులను సృష్టించిన తరువాత మంచిది అనెను (ఆది. 1:31). దేవుడు శ్రేష్టముకాని దానిని (పాపిని) సృష్టించడు.

బి) ప్రసంగి 7:29 - **"దేవుడు నరులను యదార్థవంతులుగా పుట్టించెను."**
దేవుడు నరులను పాపులుగా పుట్టించలేదు.

సి) కీర్తన 127:3 -**"కుమారులు యెహోవా అనుగ్రహించిన స్వాస్థ్యము, గర్భఫలము ఆయన యిచ్చు బహుమానము."**
దేవుడు బహుమానముగా, స్వాస్థ్యముగా మానవులకు యిచ్చు పిల్లలు పాపులు కాదు. పాపమును స్వాస్థ్యముగా, బహుమానముగా దేవుడు ఇవ్వడు.

డి) మత్తయి 18:2,19:4 - **"చిన్నపిల్లల వంటివారిదే పరలోకరాజ్యము."**
చిన్నపిల్లలు పాపులుకాదు, వారు పాపముతో పుట్టరు. ఒకవేళ వారు పాపులైతే లేదా పాపముతో పుడితే, పరలోక రాజ్యము ఎట్లు వెళ్లుదురు. పాపి పరలోకము నకు వెళ్లలేడుకదా ! (మార్కు 10:14,15; లూకా 18:16).

ఇ) ఆది. 1:28 – **“మీరు ఫలించి అభివృద్ధి పొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోబరచుకొనుడి”**

దేవుడు పిల్లలను కనమని చెప్పెను. గనుక దేవుడు పాపులను కనమని చెప్పడు కదా

- ఈ పై వచనములన్నిటిని బట్టి జన్మపాపము లేదు. అయితే మనము పొరబడి, అపార్థము చేసుకొను రెండు వచనములను గమనించుదము.

1) కీర్తన 51:5 – “నేను పాపము“లో” పుట్టినవాడను, పాపము“లో”నే నా తల్లి నన్ను గర్భమున ధరించెను”. పాపము“తో” అని అర్థముకాదు. మనము ఈ పాపలోకములో పుట్టాము, పాపముతో పుట్టామని అర్థముకాదు.

2) యోబు 13:26 – “నా బాల్యకాలపు (youth) పాపములు” ఇక్కడ బాల్య కాలములో చేసిన పాపములు అనగా యవ్వనకాలములో (youth) అని అర్థము.

- జన్మపాపము లేదు.

**2. తల్లిదండ్రుల పాపము పిల్లలకు వస్తుందా ? – రాదు**

**ఎ) యెహెజ్కే. 18:1–4,20 – పాపము చేయువాడే మరణము నొందును.**

ఎవరి పాపము వారిదే, తల్లిదండ్రుల పాపము పిల్లలకు రాదు. కొందరు అవయవ లోపముతో పుట్టుటకు కారణం, వాని యొక్క తల్లిదండ్రులు చేసిన పాపము కారణము కాదు (యోహాను 9:2–3).

**బి) నిర్గమ 20:5–తండ్రుల దోషము (iniquity) వస్తుంది, పాపము (sin) రాదు.**

ఇక్కడ దోషము అనగా భౌతిక సంబంధమైనవి. తల్లిదండ్రులు చేసిన పాపమునుబట్టి భౌతిక సంబంధమైన శ్రమలు, కష్టాలు, ఇబ్బందులు, నిందలు వచ్చును, అంతేగాని ఆత్మసంబంధమైన పాపము రాదు. తండ్రిపాపము చేసి, ఆస్థిపాస్తులు పాడుచేస్తే పిల్లలు పేదవారై దరిద్రతను అనుభవిస్తారు.

**సి) విలాప. 5:7 – తండ్రులు పాపము (sin) చేసిరి, వారి దోష (iniquity) శిక్షను అనుభవించుచున్నారు.**

యూదులు విగ్రహారాధన చేసిరి. అనేక పాపములు చేసిరి. అప్పుడు దేవుడు వారిని బబులోను చెరకు పంపివేసెను. బబులోను చెరలో పాపముచేసిన తండ్రులు చనిపోయిరి. అయితే వారి పిల్లలు పాపము చేయకపోయినప్పటికి చెరలో శిక్ష అనుభవించిరి.

**డి) ద్వితీ. 24:16 – ఎవని పాపము వానిదే (2రాజులు 14:15–16; యోహా. 9:3)**

- కాబట్టి ఈ పై వచనములను బట్టి తల్లిదండ్రుల పాపము పిల్లలకు రాదు.
- పిల్లలు పరిశుద్ధులు, యే పాపము లేనివారు, యే దోషము లేని స్వచ్ఛమైన నిర్మలురు. అలాగని తల్లిదండ్రులు బాప్తిస్మము పొంది, నీతిమంతులుగా తీర్చబడినవారైతే పిల్లలకు, ఆ తల్లిదండ్రుల నీతి రాదు. పిల్లలు కూడ పెరిగి పెద్దయైన తరువాత బాప్తిస్మము పొంది నీతిమంతులుగా తీర్చబడవలెను.


ఆదాము, హవ్వలు చేసిన పాపము మనకు రాలేదు, గాని ఆదాము హవ్వలు చేసిన పాపమును బట్టి వచ్చిన మంచిచెడుల జ్ఞానము వస్తుంది (ఆది. 3:22). దయచేసి ఈ వచనం రోమా 5:12 ఆదాము, హవ్వల పాపం వస్తుందని పొరబడవద్దు.

## IV. పాపము ఒకనికి ఎలా వస్తుంది ?

| | | |
|---|---|---|
| రోమా 3:23 | – | "పాపము చేయుట" వలన ఒకడు పాపియగుచున్నాడు. |
| యాకో. 1:14-15 | – | మనిషి తన స్వకీయ దురాశచేత పాపము చేయుచున్నాడు. |
| 1యోహాను 3:4 | – | "ఆజ్ఞను అతిక్రమించి" ఒకడు పాపియగుచున్నాడు. |
| రోమా 5:12 | – | ఆదాము ఆజ్ఞను అతిక్రమించి పాపము చేసెను. అలాగే నీవుకూడ ఆజ్ఞను అతిక్రమించి పాపియగుచున్నావు. |

- ప్రతివ్యక్తి తను పాపము చేయుటవలన పాపియగుచున్నాడు. అంతేగాని జన్మతోగాని, పుట్టుకతోగాని, తల్లిదండ్రుల వలన గాని మరి యేవిధముగాను పాపి అగుటలేదు. నేను పాపము చేసి, పాపియగుచున్నాను.

## V. పాపము యొక్క ఫలితము (ప్రభావము)



1. యోహాను 8:34 – పాపమునకు దాసుడు బానిసయగును.
2. రోమా 5:10 – దేవునికి శత్రువగును.
3. ఎఫెసీ. 2:3 – దేవుని ఉగ్రత పాపిపై వుండును.
4. 2కొరింథీ. 4:16–18 – మనోనేత్రములు గ్రుడ్డివగును.
5. ఎఫెసీ. 2:2 – సాతాను ప్రేరేపించు వ్యక్తిగా మారుదువు.
6. రోమా 3:17 – అశాంతితో బ్రతుకును (దోషారోపణ, యిర్మీ. 14:7).
7. ఎఫెసీ. 2:1 – చచ్చిన స్థితి (ఆత్మీయ మరణం)
   రోమా 6:23 – మరణము (ఆత్మీయ మరణం)
8. 2థెస్సలోనిక 1:9–10 – నిత్య నరకం

## VI. పాపము నుండి విడుదల (పాపము నుండి విముక్తి)

**1. మానవ పద్ధతుల వలన పాపము పోదు.**

| | | |
|---|---|---|
| – దానధర్మాలు, | – వెండి, బంగారాలు | – ఉపవాస దీక్షలు |
| – పుణ్యస్నానాలు | – ధనము | – తీర్థయాత్రలు |
| – పూజలు వ్రతాలు | – సొంత పద్ధతులు మొ॥ వాటితో | |

**2. పాపము పోవుటకు దైవపద్ధతి :**

| | |
|---|---|
| హెబ్రీ 9:22 | – రక్తము చిందించకుండా పాపక్షమాపణ కలగదు. |
| లేవీ. 17:11 | – రక్తములోవున్న ప్రాణమును బట్టి పాపములకు ప్రాయశ్చిత్తము కలుగును. |
| 1పేతురు 1:18–20 | – క్రీస్తు రక్తమును దేవుడు నియమించెను. |
| 1పేతురు 1:18–20 | – క్రీస్తు రక్తము చింధించెను, ప్రాణము పెట్టెను. |
| ఎఫెసీ. 1:7 | – క్రీస్తు రక్తముచే పాపములకు క్షమాపణ దొరకుచున్నది. |
| 1యోహాను 2:2 | – సర్వలోక పాపములకు ప్రాయశ్చిత్తమైయున్నాడు. |
| హెబ్రీ 9:15 | – క్రీస్తు రక్తము అన్నికాలములలోని (పితరుల యుగము, ధర్మశాస్త్ర యుగము మరియు క్రైస్తవ యుగము) సమస్త మానవులకు పాపక్షమాపణ కలుగజేయును. |
| అపొ.కా॥ 2:38 | – క్రీస్తులోనికి బాప్తిస్మము. పాపములను క్షమించును (అపొ.కా॥22:16). |

**ముగింపు :**

- సర్వలోక పాపముల ప్రాయఃశ్చిత్తమునకు దేవుడు యేసుక్రీస్తును నియమించెను (1పేతురు 1:20). యేసుక్రీస్తు రక్తము చిందించి, మానవులకు రక్షణనిచ్చెను (మత్తయి 20:28; 1యోహాను 2:2). గనుక ఈ నామముననే రక్షణ, మరి యే నామమున రక్షణ లేదు (అపొ.కా॥ 4:12).
- ఇప్పుడు క్రీస్తు రక్తాన్ని విశ్వసించుటవలన పాపమునుండి విడుదల (రోమా 3:26).

# 16. నీతిమంతుడుగా తీర్చబడుట

- నీతిమంతుడు అనగా పాపము లేని వ్యక్తి.
- ఈ పదము దేవునికి మాత్రమే వర్తించును, అయితే దేవుడు మానవులను నీతిమంతులుగా తీర్చుచున్నాడు. అనగా పాపములేని వారిగా తీర్చుచున్నాడు.

## I. మానవుడు నీతిమంతుడుగా ఎందుకు తీర్చబడవలెను ?

1. దేవుడు నీతిమంతుడు – రోమా 3:26
2. యేసుక్రీస్తు నీతిమంతుడు – అపో.కా॥ 3:14
3. మానవుడు పాపి – రోమా 3:23

- దేవుడు నీతిమంతుడు, మానవుడు పాపి. దేవుడు మానవులను నీతిమంతులుగా తీర్చి, సహవాసము చేయును.
- గనుక మానవుడు నీతిమంతుడైన దేవుని దగ్గరకు వచ్చుటకు నీతిమంతుడుగా తీర్చబడవలెను.

## II. మానవుడు నీతిమంతుడుగా ఎట్లు తీర్చబడును ? రోమా 3:24-26, 5:8

- ఒక వ్యక్తి నీతిమంతుడుగా తీర్చబడుటకు దేవుని పాత్ర, క్రీస్తు పాత్ర, పరిశుద్ధాత్మ పాత్ర మరియు చివరిగా నీతిమంతుడుగా తీర్చబడు వ్యక్తి యొక్క పాత్రను ఈ లేఖనభాగము వివరించును.

**1. దేవుని పాత్ర :**

ఎ) కృప చూపించుచున్నాడు – మానవుడు, నీతిమంతుడుగా తీర్చబడుటలో దేవుడు ఉచితమైన తన కృపను చూపించు చున్నాడు. ఉదా.:– Grace marks

బి) పాపములను ఉపేక్షించుచున్నాడు – పూర్వము చేసిన పాపములను క్షమించుట, మరచిపోవుట, తుడిచి వేయుట, విడచిపెట్టుట.

సి) దేవుడు తన నీతిని ఇచ్చుచున్నాడు.

డి) క్రీస్తును కరుణాధారముగ బయలుపరచెను – పాప క్షమాపణ కొరకు రక్తము చిందించి, ప్రాణము పెట్టుటకు దేవుడు క్రీస్తును పంపెను.

**2. యేసుక్రీస్తు పాత్ర :–**

క్రీస్తు ప్రాణము పెట్టెను, చనిపోయెను. రోమా 4:25
రక్తము చిందించెను.
సిలువ వేయబడెను.
మరణవేదన అనుభవించెను.

సమస్త మానవుల పాపాలకు శిక్ష భరించెను.
విమోచించును.

**3. పరిశుద్ధాత్మ పాత్ర :-**
పరిశుద్ధపరచును. 1పేతురు 1:2; 2థెస్స. 2:13

**4. మానవుని పాత్ర :-**
ఒక పాపి చేయవలసిన పని
క్రీస్తును నమ్మవలెను / విశ్వసించవలెను.
ఏమని విశ్వసించవలెను :- దేవుని నమ్మితే ఆయన నిన్ను నీతిమంతుడుగా తీర్చును (రోమా 4:4). అబ్రహాము నీతిమంతుడుగా తీర్చుబడెను (రోమా 4:18-25).
క్రీస్తు రక్తములో పాపములు కడుగుకొనవలెను.
బాప్తీస్మము పొందవలెను (అపొ.కా॥ 2:38).

- నీతిమంతులుగా తీర్చబడుటకు దేవుడు యేర్పరచిన ప్రణాళికయైయున్నది. రక్షణ ఉచితము, మానవులందరికి సమానము, ఎటువంటి పక్షపాతము లేదు, తారతమ్యములు లేవు.
- ఎంత శాతం నీతిమంతులుగా తీర్చును. దేవుడు ఎంత నీతిమంతుడైయున్నాడో అంత శాతం నీతిమంతుడుగా నిన్ను తీర్చును.

## III. నీతిమంతుడుగా తీర్చబడిన తరువాత నీతిక్రియలు చేయవలెను - రోమా 4:1-10

- అబ్రహాము విశ్వాసమువలన నీతిమంతుడని తీర్పుపొందెను.
- క్రియల వలన కాదు.
- నీతిమంతుడుగా తీర్చుట దేవునియొక్క దానము (కృప), ఋణము కాదు.
- తరువాత అబ్రహాము విశ్వాసమును బట్టి క్రియలు చేసెను.

**ముగింపు :**

- దేవుడు నీతిమంతుడు
- మానవులకు దేవుడు తనంతటి నీతిమంతులుగా తీర్చుచున్నాడు.
- గనుక మనము నీతిమంతులుగా తీర్చబడి, నీతిగా బ్రతుకవలెను.
- నీతిమంతుడే పరలోకం వెళ్లును, పాపి పరలోకం వెళ్లడు.


* * *

# 17. నిబంధనలు

- బైబిలు ఒక నిబంధనల గ్రంథము Bible is the Book of Covenents
- దేవుడు మానవులతో అన్నికాలములలో నిబంధనతోనే వ్యవహరించెను. ఇప్పుడును మనతో నిబంధనతోనే వ్యవహరించుచున్నాడు.
- అన్నికాలములలో దేవుడు మానవులతో చేసిన నిబంధనలు బైబిలునందు కలవు.

## I. నిబంధన అనగానేమి ?

- నిబంధన అనగా ఒప్పందము, ఒడంబడిక, Testament, Covenant, Contract, Agreement.




- మానవులు తమ జీవితములో ప్రతి వ్యవహారమును / పనిని / క్రయవిక్రయము లను నిబంధన / ఒప్పందము చేసుకొనుటతోనే నిర్వహింతురు.
- వివాహము కూడా ఒక నిబంధనయైయున్నది – మలాకీ 2:14, యెహె. 15:8.
- అదేవిధముగా దేవుడు కూడా మానవులతో నిబంధనతో వ్యవహరించుచున్నాడు.
- నిబంధనలో – ఆజ్ఞలు (నిబంధనలు, commandments) వుండును.

## II. నిబంధన వలన కలిగే ప్రయోజనములు.

- నిబంధన ద్వారా – హక్కులు (rights), విధులు (duties), బాధ్యతలు (responsi bilities), సంబంధములు (relations), నమ్మకము (trust), ప్రయోజనములు (benefits) మొ॥ యేర్పడును.
- నిబంధన మీరుట పాపము, శిక్షించబడుదుము (sin is the transgression of law).
- నిబంధనకు అంత ప్రాముఖ్యత ఉన్నది.

## III. దేవుడు అన్నికాలములలో మానవులతో నిబంధనలతోనే వ్యవహరించెను.

**1. ఆదాముతో నిబంధన చేసుకొనెను** – హోషేయ 6:7, ఆది. 2:17

దేవుడు మానవుని సృష్టించిన తరువాత మొట్టమొదటగా ఆదాముతో నిబంధన చేసుకొనెను. అయితే ఆదాము, హవ్వలు పాపము చేసి నిబంధనను భంగము చేసిరి.

**2. నోవహుతో నిబంధన చేసుకొనెను** – ఆది. 9:8-17

దేవుడు నోవహుతో నిబంధన చేసుకొనెను. నోవహుతో దేవుడు చేసిన నిబంధనకు గురుతు ధనస్సు (Rainbow)

**3. అబ్రహాముతో నిబంధన చేసుకొనెను** – ఆది. 17:1-14

దేవుడు అబ్రహాముతో నిబంధన చేసుకొనెను. అబ్రహాముతో నిబంధనకు గురుతు సున్నతి. అబ్రహాముతో చేసిన నిబంధన – 1) నిన్ను ఆశీర్వదిస్తాను, 2) నీ సంతానమును విస్తరింపజేస్తాను, 3) కనాను యిస్తాను.

**4. ఇశ్రాయేలీయులతో నిబంధన చేసుకొనెను** – నిర్గమ 19:5, ద్వితీ. 5:2-3

- దేవుడు ఇశ్రాయేలీయులను ఐగుప్తులోనుండి తీసుకొని వచ్చిన తరువాత సీనాయి పర్వతమునొద్ద వారితో చేసెను. మోషే ద్వారా దేవుడు ఇచ్చెను (యోహాను 1:17)
- ఈ నిబంధనలో 613 ఆజ్ఞలు కలవు. ఈ నిబంధననే ధర్మశాస్త్రము, Law, మోషే ధర్మశాస్త్రము, తోరా అందురు.
- ధర్మశాస్త్రమునకు గురుతు విశ్రాంతిదినము (నిర్గమ 31:16-17) "మందసము".
- అయితే ఇశ్రాయేలీయులు ఈ నిబంధనను భంగము చేసిరి. అప్పుడు దేవుడు ఈ నిబంధనను కొట్టివేసి క్రొత్తనిబంధనను ఇస్తానని వాగ్దానము చేసెను. యిర్మియా 31:31-34
- క్రొత్తనిబంధన ఇయ్యబడిన తరువాత ఈ నిబంధననే పాతనిబంధనగా దేవుడు దయచేసెను (హెబ్రీ 10:9).

**5. దావీదుతో నిబంధన చేసుకొనెను** – 2సమూ. 7:12-17

- దావీదుతో దేవుడు నిబంధన చేసెను (1దిన వృ. 17:1-27, 2దిన వృ. 7:18, యిర్మీయా 33:21).
- దావీదు గర్భములో నుండి వచ్చిన నీ సంతతిని హెచ్చిస్తాను – అతనిని నీ సింహాసనముపై కూర్చుండబెడతాను – అతని రాజ్యము, సింహాసనము నిత్యము స్థిరమగును.
- ఈ వాగ్దానము అతని కుమారుడైన సొలొమోను గూర్చి కాదు. యేసుక్రీస్తును గూర్చియైయున్నది.
- యేసుక్రీస్తు దావీదు కుమారుడు (లూకా 1:32, అపొ.కా॥ 2:30). దేవుడు దావీదు సింహాసనముపై యేసుక్రీస్తును కూర్చుండబెట్టెను (అపొ.కా॥ 2:30). క్రీస్తు సంఘము అను మందిరమును కట్టెను (మత్తయి 16:18; 21:13; మార్కు 11:17; లూకా 19:45)

**6. నేడు మానవులందరితో క్రొత్తనిబంధన చేసుకొనెను** – యిర్మియా 31:32–34, హెబ్రీ 8:8–12.

- ఈ నిబంధన భూలోకమునందలి సమస్త మానవులతో చేసెను.
- క్రొత్తనిబంధన :–

  1) నేను వారికి దేవుడనై యుందును, వారు నాకు జనులగుదురు.

  2) నేను వారి దోషములను క్షమించి వారి పాపములను ఇక ఎన్నడును జ్ఞాపకము చేసికొనను.

  3) వారి మనస్సులలో నా ధర్మవిధి ఉంచెదను, వారి హృదయము మీద దాని వ్రాసెదను.
- ప్రస్తుతము మానవులకు వర్తించు నిబంధన ఇదే.

**ముగింపు :**

- నేడు ఏ వ్యక్తితోనైనను దేవుడు తండ్రిగా వ్యవహరించవలెనని క్రొత్తనిబంధన చేసుకొనుచున్నాడు.
- నేడు నీవు ఒప్పుకొనిన, దేవుడు నీతో నిబంధన చేసుకొనును.
- ఈ నిబంధన ద్వారా మనము దేవునిని చేరుకోగలము.

* * *

# 18. ధర్మశాస్త్రము నుండి విడుదల

## I. ధర్మశాస్త్రము ఎవరికియ్యబడెను :

1) భౌతిక ఇశ్రాయేలీయులకు – రోమా 9:4; ద్వితీ. 5:2–3

2) పితరులకు కాదు (ఆదాము నుండి మోషే వరకు) – ద్వితీ. 5:2–3

3) అన్యులకు కాదు – రోమా 2:4

4) క్రైస్తవులకు కాదు – రోమా 6:14; ఎఫెస్సీ. 2:12

- ధర్మశాస్త్రము భౌతిక ఇశ్రాయేలీయులకు ఇయ్యబడెను గాని, పితరులకు గాని, అన్యులకు గాని, నేటి క్రైస్తవులకు గాని యియ్యబడలేదు.

## II. ధర్మశాస్త్రము ఎందుకియ్యబడెను ? :

1) పాపమనగా ఎట్టిదో తెలియుటకు – రోమా 3:20, 7:7

2) క్రీస్తు వచ్చువరకు అతిక్రమములను బట్టి – గలతి. 3:19

3) క్రీస్తునొద్దకు నడిపించుటకు – గలతీ. 3:24

- ధర్మశాస్త్రము శాశ్వతముగా వుండుటకు ఇయ్యబడలేదు. క్రీస్తు వచ్చేంతవరకు, క్రొత్తనిబంధన ఇయ్యబడేంతవరకు, అతిక్రమములను నియంత్రించుటకు ధర్మశాస్త్రము (పాతనిబంధన) ఇయ్యబడెను.

## III. ధర్మశాస్త్రము కొట్టివేయబడెను :

1) రోమా 7:6 – ధర్మశాస్త్రము నుండి విడుదల పొందితిమి. (delivered)

2) రోమా 10:4 – క్రీస్తు ధర్మశాస్త్రమునకు సమాప్తి, ముగింపు, (the end)

3) 2కొరింథీ. 3:14 – క్రీస్తునందు కొట్టివేయబడెను. (abolished)

4) గలతీ. 3:24–25 – ధర్మశాస్త్రము క్రింద వుండము. (no longer under)

5) ఎఫెస్సీ. 2:14 – క్రీస్తు తన శరీరమందు కొట్టివేసెను. (broken down, abolished in his flesh)


6) కొలస్సీ. 2:13–15 – మేకులతో సిలువకు కొట్టి, తుడిచివేసి, మనకు అడ్డము లేకుండ ఎత్తివేసెను. (took it out of the way, nailing it to his cross)

7) హెబ్రీ 7:18 – నివారణ చేయబడియున్నది, తీసివేయబడియున్నది.

8) హెబ్రీ 7:18–19 – అంతకంటే శ్రేష్టమైనది (క్రొ॥ని॥) దాని వెంట (పా॥ని॥) ప్రవేశపెట్టబడెను.

9) హెబ్రీ 8:13 – పాతదిగా చేసెను (made old covenant), క్రొత్తనిబంధన (new covenant) యిచ్చెను.

10) హెబ్రీ 10:9 – క్రొత్తనిబంధన స్థిరపరచుటకు ధర్మశాస్త్రం కొట్టివేయుచున్నాడు.




- ధర్మశాస్త్రము 1533 సం॥లు ఉండుటకు మాత్రమే ఇయ్యబడెను (గలతీ. 3:19).
- ధర్మశాస్త్రము దేవుడు క్రీస్తు వచ్చువరకు ఇచ్చెను. ఇప్పుడు క్రీస్తు వచ్చెను, క్రొత్తనిబంధన యిచ్చెను, ధర్మశాస్త్రమును కొట్టివేసెను. అయితే అపార్థము చేసుకొను వచనము మత్తయి 5:17–18, ఈ వచనము యొక్క అర్థము ధర్మశాస్త్రము నెరవేరిన తరువాత కొట్టివేయబడును. క్రీస్తు ధర్మశాస్త్రమును నెరవేర్చి కొట్టివేసెను (లూకా 24:44; యోహాను 17:4).

## IV. ధర్మశాస్త్రము ఎందుకు కొట్టివేయబడెను ? :

1) అపో.కా॥ 15:10 – ధర్మశాస్త్రము మోయలేనికాడి. ఏ మానవుడు దానిని సంపూర్ణముగా నెరవేర్చలేడు, క్రీస్తు మాత్రమే సంపూర్ణముగా నెరవేర్చెను. అందుకు కొట్టివేయబడెను.

2) గలతి. 2:15–16, రోమా 3:20 – ధర్మశాస్త్రము వలన ఏ వ్యక్తియు నీతిమంతుడుగా తీర్చబడడు. అందుకు కొట్టివేయబడెను.

3) గలతి. 3:23–25 – క్రీస్తు వచ్చేంతవరకు మాత్రమే ధర్మశాస్త్రము ఇయ్యబడెను. ఇప్పుడు క్రీస్తు వచ్చెను గనుక ధర్మశాస్త్రము యొక్క పని ముగిసిపోయెను. అందుకు కొట్టివేయబడెను.

4) హెబ్రీ 7:18–19, 8:7 – ధర్మశాస్త్రము లోపము గలది, నిష్ప్రయోజనమైనది, బలహీనమైనది. ధర్మశాస్త్రము ఎవ్వరిని నీతిమంతులుగా తీర్చలేదు, సంపూర్ణ సిద్ధి కలుగజేయలేదు. అందుకు కొట్టివేయబడెను.

5) హెబ్రీ 10:1 – నీడ (ఛాయ) వంటిది. నిజస్వరూపము కాదు.

## V. నేటికీ ధర్మశాస్త్రము క్రింద వుండగోరితే !

- ధర్మశాస్త్రం కొట్టివేయబడినప్పటికిని, దానిని ఆచరించగోరితే, క్రీస్తునకు వారికి యే సంబంధము లేదు. దేవుడు ఉచితముగా నీతిమంతులుగా తీర్చు కృపలో నుండి తొలగిపోయిరి.

  1) గలతి. 5:4– ఎ) క్రీస్తులోనుండి పూర్తిగా వేరుచేయబడ్డారు – క్రీస్తుకు, ధర్మశాస్త్రము క్రింద ఉండువారికి ఏ సంబంధము లేదు.
  బి) కృపలోనుండి తొలగిపోయిరి – నీతిమంతులుగా తీర్చబడరు.

## VI. నేడు మనము ధర్మశాస్త్రము ఎందుకు చదువవలెను ?

- ధర్మశాస్త్రము క్రీస్తునందు కొట్టివేయబడెను గనుక దానిని చదువకూడదని కొందరి అభిప్రాయము మరియు మరికొందరు ధర్మశాస్త్రము కొట్టివేయబడితే మరి మీరెందుకు చదువుచున్నారని ఇతరులను ప్రశ్నింతురు. అయితే దేవుడు పాతనిబంధనను ఎందుకు చదువవలెనో చెప్పెను.

  1) 1కొరింథీ. 10:6 – పాతనిబంధనలో జరిగిన సంగతులను ఇప్పుడు పాపము చేయకుండుటకు మనకు దృష్టాంతములుగా వున్నవి.

  2) 1కొరింథీ. 10:12 – పాతనిబంధనలో సంభవించిన దేవుని శిక్షలన్నియు మనకు దేవుని భయము కలుగుటకు బుద్ధికలుగ జేయుచున్నవి.

  3) రోమా 15:4 – పాతనిబంధనలో వ్రాయబడినవన్నియు ప్రతి క్రైస్తవుడు ఆత్మీయంగా జీవించుటకు బోధ కలుగజేయును.

- అందుకు నేడు క్రైస్తవులు పాతనిబంధనను చదువవలెను.

**ముగింపు :**

- దేవుడు ధర్మశాస్త్రమునిచ్చెను మరియు దేవుడే దానిని కొట్టివేసి క్రొత్తనిబంధననిచ్చెను.
- దేవుని నిర్ణయమును గౌరవించుదము మరియు లోబడుదము.
- ఒకడు క్రొత్తనిబంధనయందు మాత్రమే దేవుని సన్నిధికి చేరుకోగలడు మరియు క్రీస్తు స్వరూపమును సాధించగలడు.

* * *

# 19. క్రొత్తనిబంధన


- నేడు దేవుడు మానవునితో చేసుకొనుచున్న నిబంధన క్రొత్తనిబంధన (New Testament).
- దేవుడు ఇశ్రాయేలీయులతో పూర్వము చేసిన నిబంధనయైన ధర్మశాస్త్రమును కొట్టివేసెను. మానవులకు క్రొత్తనిబంధనను ఇచ్చెను. ధర్మశాస్త్రము పాతనిబంధన యాయెను.

## I. క్రొత్తనిబంధన అనగానేమి ? - యిర్మీయా 31:31-34; హెబ్రీ 8:8-12

1) నేను వారికి దేవుడనై యుందును వారు నా ప్రజలగుదురు (కుమారత్వము).
2) వారి మనస్సులో నా ధర్మవిధులను ఉంచెదను.
   వారి హృదయములపై వాటిని వ్రాసెదను (క్రొత్తనిబంధన).
3) వారి పాపములను ఇకను ఎన్నడూ జ్ఞాపకము చేసుకొనను (పాపక్షమాపణ).
4) సమస్త జనులు ఆయనను ఎరుగుదురు (సర్వలోకము).

## II. క్రొత్తనిబంధన ఎప్పుడు ఆరంభమాయెను ?

1) క్రొత్తనిబంధన యేసుక్రీస్తు ద్వారా మానవునితో చేయబడెను – యోహా. 1:17




2) క్రీస్తు రక్తము ద్వారా ప్రతిష్ఠించబడెను – హెబ్రీ 9:11–22, మత్తయి 26:26–29.
3) ప్రపంచమునందలి మానవులందరితో చేయబడెను – అపొ.కా॥ 10:36, 2:39; మార్కు 16:15
4) సంఘము స్థాపించబడినప్పుడు క్రొత్తనిబంధన చేయబడెను. క్రీ॥శ॥ 33 1/2 సం॥లో ప్రారంభమయ్యెను.
5) యెరూషలేము (సియోను)లో నుండి బయలు వెళ్లెను. యెషయా 4:2–4; మీకా 4:1–2

6) క్రొత్తనిబంధన ద్వారా మాత్రమే ఇప్పుడు దేవుని యొద్దకు చేరుచున్నాము - హెబ్రీ 7:18-19.

7) క్రీస్తు రెండవ రాకడవరకు అమలులో ఉండును.

- బాప్తిస్మము పొందినప్పుడు దేవునితో క్రొత్తనిబంధన చేసుకొంటున్నాము.

## III. క్రొత్తనిబంధన ఏమైయున్నది (నియమములు) :

1) రోమా 8:2 - జీవమునిచ్చు ఆత్మ యొక్క నియమము (జీవనియమము).

2) యాకోబు 2:12 - స్వాతంత్ర్యము నిచ్చు నియమము.

3) హెబ్రీ 7:15-16 - నాశనములేని జీవమునిచ్చు నియమము (జీవనియమము)

4) యాకోబు 1:25 - సంపూర్ణమైన నియమము.

## IV. క్రొత్తనిబంధనకు పాతనిబంధనకు మధ్య గల వ్యత్యాసము : మత్తయి 5, 6 & 7 అధ్యా॥లు

| పాతనిబంధన | క్రొత్తనిబంధన |
|---|---|
| 1. మోషే ద్వారా ఇయ్యబడెను | 1. యేసుక్రీస్తు ద్వారా ఇయ్యబడెను. |
| 2. సీనాయి నొద్ద ఇయ్యబడెను | 2. సీయోను (యెరూషలేము)లో ఇయ్యబడెను |
| 3. ఇశ్రాయేలీయులతో చేసెను | 3. మానవులందరితో చేసుకొనెను |
| 4. పాపమరణముల నియమం | 4. జీవమునిచ్చు ఆత్మయొక్క నియమం |
| 5. రాతిపలకల మీద వ్రాసెను | 5. మెత్తని హృదయం మీద వ్రాసెను |
| 6. సిరాతో వ్రాసెను | 6. ఆత్మతో వ్రాయును |
| 7. నరహత్య చేయవద్దు | 7. కోపపడరాదు |
| 8. వ్యభిచారము చేయవద్దు | 8. మోహపుచూపుతో చూడవద్దు |
| 9. పరిత్యాగ పత్రికనియ్యవచ్చు | 9. భార్య/భర్తను విడిచిపెట్టరాదు |
| 10. ప్రమాణము చేయుము | 10. మాట అవునంటే అవును, కాదంటే కాదు |
| 11. కంటికి కన్ను, పంటికి పన్ను | 11. కుడి చెంపమీద కొడితే, ఎడమ చెంప త్రిప్పుము |
| 12. పొరుగువానిని ప్రేమించు, శత్రువును ద్వేషించు | 12. నీ శత్రువును ప్రేమించు, హింసించు వారికొరకు ప్రార్థించు |

ఈ పట్టికకు క్రింది వచనములు గమనించగలరు :- 1) యోహాను 1:17; 2) యెషయా 2:3; 3) మార్కు 16:16; 4) రోమా 8:2; 5) 2కొరింథీ. 3:3; 6) 2కొరింథీ. 3:3; 7) మత్తయి 5:21-26; 8) మత్తయి 5:27-30; 9) మత్తయి 5:31-32; 10) మత్తయి 5:33-37; 11) మత్తయి 5:38-42; 12) మత్తయి 5:43-48.

## V. క్రీస్తు స్వరూపము క్రొత్తనిబంధన ద్వారా సాధ్యము :

- దేవుని సంకల్పము క్రీస్తులాంటి కుమారులు కావలెను. క్రీస్తు అనేక సహోదరులలో జ్యేష్ఠుడవ్వవలెను (ఎఫెస్సీ. 1:4-6; రోమా 8:29-30).
- క్రీస్తులాంటి కుమారులు తయారగుట క్రొత్తనిబంధన ద్వారానే సాధ్యమగును (1పేతురు 2:21-23; హెబ్రీ 5:7-10).

## VI. ధర్మవిధులు / క్రీస్తు గుణలక్షణములు :- మత్తయి 5:1-48

1) 5:3 - దీనత్వము × గర్వము
 - తన్నుతాను తగ్గించుకోవడం.
2) 5:4 - దుఃఖము × స్వార్థము
 - ఇతరుల కష్టములలో పాలుపొందుట.
3) 5:5 - సాత్వీకము × ఎదిరించుట
 - లోబడే స్వభావం.
4) 5:6 - నీతికొరకు ఆకలిదప్పులు × దుర్నీతి
 - నీతిగా బ్రతకాలనే కోరిక.
5) 5:7 - కనికరము × హృదయ కాఠిన్యం
 - కష్టములో ఉన్న వ్యక్తిని చూసి కష్టాన్ని తీర్చడం.
6) 5:8 - హృదయశుద్ధి × నిర్మలమైన హృదయం లేకపోవుట
 - అనుమాన దృష్టి లేకుండా.
7) 5:9 - సమాధానపరచుట × కలహములు పెట్టుట
 - శాంతిగా బ్రతుకుట.
8) 5:10 - నీతికొరకు హింసించబడుట × కోపం
 - నీతికొరకు హింసింపబడినా సహించాలి.

- ఇవన్నీ క్రీస్తు గుణలక్షణములు - ఇలా మనముకూడా మారిపోవాలి.

**ముగింపు :**

- దేవుడిప్పుడు మానవులందరితో చేసికొనుచున్న నిబంధన క్రొత్తనిబంధన.
- ఇప్పుడు దేవునియొద్దకు క్రొత్తనిబంధన ద్వారా చేరుకోగలము.
- ఒకరిలో క్రీస్తుస్వరూపము ఏర్పడుట క్రొత్తనిబంధన ద్వారానే సాధ్యము.

# ౨౦. సత్యవాక్యమును సరిగా విభజించుట

- బైబిలును చదువుకొనేటప్పుడు విభజించి చదువుకోవలెను. 2తిమోతి 2:15 – "సత్యమును సరిగా విభజించుము" Rightly Dividing the Word of Truth.
- ఎందుచేతననగా బైబిలు నందు అనేక సంగతులు, అనేక కాలములకు సంబంధించి నవి, అనేక వ్యక్తులతో చెప్పబడిన సంగతులు కలవు.
- బైబిలు అంతయు ఒకే గ్రంథము అయినప్పటికి, అనేక కాలములకు సంబంధించిన, 66 పుస్తకములు గలవు, 6 నిబంధనలకు సంబంధించిన, 3 యుగములకు సంబంధించిన వేరువేరు ఆరాధనా విషయములు, పద్ధతులు, ఆజ్ఞలు మొ॥ కలవు.
- ఆలాగు విభజించి క్రీస్తు బోధించెను, పౌలు బోధించెను, అపోస్తులులందరు బోధించిరి. బైబిలునందలి బోధకులందరు బోధించిరి (మత్తయి 5:21–48).
- ప్రస్తుతము క్రైస్తవులలో అనేక సమస్యలకు, అనేకరకాల బోధలకు, అనేక ఆచరణలకు, అనేక పద్ధతులకు మూలకారణము సత్యవాక్యమును సరిగా విభజించి చదువుకొనక పోవుటైయున్నది.

## I. బైబిలునందు మూడు యుగములు కలవు - Three Dispensations

**1) పితరుల యుగము** (Patriarchal Age)

ఆదాము నుండి మోషేవరకు ఉన్నకాలమును పితరులయుగము అందురు. ఆదికాండము 1 అధ్యా॥ నుండి నిర్గమకాండము 19వ అధ్యా॥ వరకు కలదు. ఈ కాలము నందలి ముఖ్యమైన వ్యక్తులు ఆదాము, హేబెలు, నోవహు, అబ్రహాము, ఇస్సాకు, యాకోబు, యోసేపు మొ॥. ఈ యుగము సుమారు 2,500 సం॥ల కాలము (క్రీ॥పూ॥ 4000 నుండి క్రీ॥పూ॥ 1500 వరకు). ఈ యుగము సీనాయి నొద్ద మోషేకు ధర్మశాస్త్రము నిచ్చేంతవరకు ఉన్న మధ్య కాలము.

**2) మోషే యుగము లేదా ధర్మశాస్త్రయుగము** (Mosaic Age of Law)

మోషే నుండి క్రీస్తు సిలువలో మరణించేంతవరకు వున్నకాలమును మోషే ధర్మశాస్త్రయుగము అందురు. నిర్గమ 20 అధ్యా॥ నుండి అపొ.కా॥ 1 అధ్యా॥ వరకు వుండెను. ఆదికాలము నందు దేవుడు మోషేద్వారా ఇశ్రాయేలీయులకు ధర్మశాస్త్రమునిచ్చెను. ఈ యుగము క్రీస్తు సిలువలో ధర్మశాస్త్రమును కొట్టివేసేంతవరకు వుండెను. ఈ యుగము సుమారు 1500 సం॥లు (క్రీ॥పూ॥ 1500 నుండి క్రీ॥శ॥ 33 1/2 సం॥) యేసుక్రీస్తు కూడ ఈ యుగమునందే జీవించెను. ఈ యుగము క్రీస్తు సీయోను (యెరూషలేము)లో క్రీస్తు సంఘము స్థాపించి క్రొత్తనిబంధన చేయువరకు వుండెను.

**3) క్రైస్తవ యుగము లేక క్రీస్తు యుగము** (Christian Age of Christ or Newtestment Age)

క్రీస్తు ఆరోహణం నుండి ప్రారంభమై క్రీస్తు రెండవరాకడ (అంతము) వరకు వున్న మధ్యకాలము. అపొ.కా॥ 2 అధ్యా॥ నుండి ప్రకటన 22 అధ్యా॥ వరకు వున్న కాలము. క్రీ॥శ॥ 33 1/2 సం॥ల నుండి అంతము వరకు వుండును. (ఈయుగం ఇప్పటికి 2019 సం॥లు అయ్యింది). అపొ.కా॥ 2 అధ్యా॥లో క్రీస్తు సంఘము, యెరూషలేములో, క్రీ॥శ॥ 33 1/2 సం॥లో స్థాపించబడెను. అప్పుడు దేవుడు క్రొత్తనిబంధన చేసెను. ఇప్పుడు మనము క్రొత్తనిబంధన క్రీస్తు యుగములో వున్నాము.

## II. సత్యవాక్యమును సరిగా విభజింపుము - Rightly dividing the Word of Truth

**సీనాయి** **సిలువ**

ద్వితీ. 5:2-3 యిర్మీ.31:31-34

| | పితరుల యుగము | ధర్మశాస్త్ర యుగము | క్రైస్తవ యుగము |
|---|---|---|---|
| వ్యక్తులు | ఆదాము నుండి మోషేవరకు | మోషే ధర్మశాస్త్రం తెచ్చినప్పటి నుండి క్రీస్తు మరణం వరకు | క్రీస్తు ఆరోహణం నుండి క్రీస్తు రెండవ రాకడవరకు |
| పుస్తకములు | అది 1అధ్యా॥ – నిర్గమ 19 అధ్యా॥ | నిర్గమ 20అధ్యా॥ – అపొ.కా॥ 1 అధ్యా॥ | అపొ.కా॥ 2అధ్యా॥ – ప్రకటన 22 అధ్యా॥ అంతము వరకు |
| కాలము | 2500 సం॥లు (క్రీ॥పూ॥ 4000 – క్రీ॥పూ॥ 1500) | 1500 సం॥లు (క్రీ॥పూ॥ 1500 క్రీ॥శ॥ 33 1/2) | (ఇప్పటికి 2019) (క్రీ॥శ॥ 33 1/2 – ……… అంతము) |
| అంశము | కుటుంబములతో దేవుని సంబంధము | ఇశ్రాయేలీయులతో దేవుని సంబంధము | క్రైస్తవులందరితో దేవుని సంబంధము |
| 1. ఆరాధన దినం | ఒక నిర్ణీతమైన దినం లేదు | విశ్రాంతిదినము నిర్గమ 20:8; ద్వితీ. 5:12–15 శనివారము మత్తయి 28:1 | శనివారము ఆరాధించరాదు, కొలస్సీ. 2:16 ఆదివారము అపొ.కా॥ 20:7; 1కొరింథీ. 16:1–2 యేసుప్రభువు పునరుత్థానం చెందిన దినం ఆదివారం. మార్కు 16:9 |
| 2. ఆరాధన స్థలం | ఒక నిర్ణీతమైన స్థలం లేదు ఆది. 12:7–9, 13:4 | ప్రత్యక్ష గుడారము నిర్గమ 25–30 అధ్యా॥లు లేవీ. 17:3–4. యెరూషలేము దేవాలయం 1రాజు 6 అధ్యా॥, 2దిన.వృ. 3–7 అధ్యా॥లు లూకా 2:22, 30–34; | ఒక నిర్ణీతమైన స్థలంలేదు. యోహా. 4:23–24 సంఘమే దేవుని ఆలయం 1కొరింథీ. 3:16 ఇండ్లలో సంఘాలు కూడుకునేవి అపొ.కా॥ 20:8; |

| | పితరుల యుగము | ధర్మశాస్త్ర యుగము | క్రైస్తవ యుగము |
|---|---|---|---|
| | | యోహాను 4:20<br>సమాజమందిరము<br>మత్తయి 4:23,<br>మార్కు 6:2;<br>లూకా 4:11; అపొ.కా॥13 | రోమా 16:4 |
| 3. బలులు | జంతుబలులు కలవు<br>ఆది. 4:1–4,<br>8:19–20, 15:9–10,<br>26:25 | జంతుబలులు కలవు<br>లేవీయ 1–7 అధ్యా॥<br>వివిధరకాలైన పాప<br>పరిహారార్థ బలులు వున్నవి. | క్రీస్తు బలిగా అర్పించబడెను.<br>హెబ్రీ 9:11–14, 28;<br>1పేతురు 1:19<br>ఇక జంతుబలులు<br>అర్పించనవసరం లేదు.<br>హెబ్రీ 10:4; రోమా 12:1 |
| 4. పండుగలు | పండుగలు లేవు | పండుగలు కలవు.<br>ద్వితీ.16:16<br>1. పస్కా / పులియని<br>రొట్టెల పండుగ<br>2. కోతపండుగ /<br>వారముల పండుగ /<br>పెంతెకోస్తు పండుగ / 50వ<br>రోజు పండుగ<br>3. గుడారముల పండుగ /<br>పర్ణశాలల పండుగ.<br>లేవీ. 23:4–33 | పండుగలు లేవు<br>ధర్మశాస్త్రపండుగలు<br>ఆచరించరాదు. అన్యుల<br>పండుగలు చేయరాదు.<br>కొలొస్సీ. 2:16–17;<br>గలతీ. 4:10;<br>హెబ్రీ 2:11 |
| 5. ఆరాధనలో<br>వాయిద్యాలు | ఉపయోగించలేదు | ఉన్నవి.<br>2దిన వృ. 29:25–29 | లేవు<br>ఆత్మతోను, సత్యముతోను<br>ఆరాధించవలెను<br>యోహాను. 4:24<br>హృదయముతో పాడవలెను<br>ఎఫెస్సీ.5:19; కొలస్సీ.3:16;<br>1కొరింథీ.14:15 |
| 6. కానుకలు | ఇంతయని చెప్పలేదు<br>గాని దశమభాగము<br>ఇచ్చిరి.<br>ఆది. 14:20, 28:22 | దశమభాగము ఆజ్ఞ<br>లేవీ. 27:30–31, సంఖ్యా.<br>18:21–24 | వర్ధిల్లిన కొలది కానుకలు<br>ఇయ్యవలెను.<br>1కొరింథీ. 15:2;<br>2కొరింథీ. 9:5–6 |
| 7. ఆహార<br>నియమాలు | లేవు.<br>అన్నీ తినవచ్చును.<br>నోవహు కాలం వరకు<br>శాఖాహారి<br>ఆది. 9:3–5<br>"రక్తముతో తినరాదు" | కలవు<br>కొన్ని తినవచ్చు,<br>కొన్ని తినరాదు.<br>లేవీ. 11 అధ్యా.<br>ద్వితీ. 14 అధ్యా॥<br>లేవీ. 17:11–12<br>"రక్తముతో తినరాదు" | లేవు<br>అన్ని తినవచ్చును.<br>1తిమోతి 4:4–5<br>విగ్రహాలకు అర్పించినవి తినరాదు.<br>1కొరింథీ. 10:20<br>అపొ.కా॥ 15:20<br>"రక్తముతో తినరాదు" |

పితరుల యుగములో ఒక నిర్ణీతమైన దినమున ఆరాధించినట్లుగా ఆధారము లేదు, ఆజ్ఞలేదు. దేవుడు ఆరు దినములు సృష్టిచేసి, యేడవ దినమున విశ్రమించెను, ఆశీర్వదించెను, పరిశుద్ధపరచెను అని వున్నది గాని, యేడవదినమున ఆరాధించినట్లుగా ఈ యుగములో ఎక్కడను లేదు. అయితే ధర్మశాస్త్రయుగములో యేడవరోజైన విశ్రాంతిదినమున ఆరాధింపవలెనని ఆజ్ఞాపించెను, శనివారము (నిర్గమ 20:8; మత్తయి 28:1). క్రైస్తవ యుగములో, యేసు ప్రభువు పునరుత్థానము చెందినరోజు ఆదివారము ఆరాధింపవలెను, ఇక విశ్రాంతి దినమును ఆచరించరాదు (అపొ.కా॥ 20:7; 1కొరింథీ. 16:1-2; మార్కు 16:9; కొలొస్సీ. 2:16-17).

దేవునిని ఆరాధించుటకు పితరుల యుగములలో ఒక నిర్ణీతమైన స్థలమునకు వెళ్ళలేదు. పితరుల ఎక్కడ నివసిస్తే అక్కడనే దేవునిని ఆరాధించిరి (ఆది. 12:1-9, 13:4). మోషే ధర్మశాస్త్రయుగములో మొట్టమొదటిగా ప్రత్యక్షగుడారము / సాక్ష్యపు గుడారము నిర్మించిరి (నిర్గమ 25-29, 35-39 అధ్యా॥లు). (ద్వితీ. 12:11, 14, 18, 23, 26; 16:2,15; యోహాను 4:20). అయితే తరువాత సొలోమోను యెరూషలేములో దేవాలయమును కట్టెను (1రాజులు 6 అధ్యా॥; 2దిన వృ. 3-7 అధ్యా॥లు). ఈ యుగము నందే యూదులు అనేక రాజకీయ కారణముల వలన ప్రపంచములోని అనేక ప్రాంతాలకు దేశాలకు వెళ్ళిపోయిరి. అప్పుడు సమాజమందిరపు ఆరాధన ప్రారంభమయ్యెను. (మత్తయి 4:23; మార్కు 6:2; లూకా 4:16; అపొ.కా॥ 13:5, 14, 27, 42, 44). క్రైస్తవ యుగములో సంఘమే దేవుని ఆలయము, ఒక నిర్ణీతమైన స్థలములేదు, ఎక్కడైనను ఆరాధించుటకు సంఘముగా కూడుకొనెడివారు (యోహా. 4:23-24; 1కొరింథీ. 3:16; అపొ.కా॥ 20:8; రోమా 16:4).

పితరుల యుగములోను మరియు మోషే ధర్మశాస్త్రయుగములోను జంతుబలులు కలవు. పాపక్షమాపణ కొరకు రక్తము చిందించబడవలెను (లేవి. 17:11; హెబ్రీ 9:22). అయితే క్రైస్తవ యుగములో క్రీస్తే సర్వలోక పాపముల నిమిత్తము తన్నుతాను బలిగా అర్పించుకొనెను. ఇప్పుడు మనము బలులు అర్పించనవసరము లేదు (ఎఫెసీ. 1:7; కొలస్సీ. 1:14; మత్తయి 20:28).

పితరుల యుగములో ఎటువంటి పండుగలు లేవు. ధర్మశాస్త్రయుగములో అనేక పండుగలు కలవు, ముఖ్యముగ మూడు పండుగలు కలవు (లేవి. 23:4-33). క్రైస్తవయుగములో ఎటువంటి పండుగలు లేవు, పండుగలు లేవని యూదుల పండుగలు చెయ్యరాదు, అన్యుల పండుగలు చెయ్యరాదు (కొలస్సీ. 2:16-17, గలతీ. 4:10).

ఆరాధనలో వాయిద్య సంగీతము పితరుల యుగములో లేదు. ధర్మశాస్త్ర యుగములో ఆరాధనలో బలులు అర్పించునప్పుడు వాయిద్య పరికరములు ఉపయోగించుట ద్వారా వాయిద్య సంగీతమును చేసిరి (2దిన వృ. 29:25-29). క్రొత్తనిబంధన ఆరాధనలో వాయిద్య సంగీతము

లేదు, ఆత్మతోను, సత్యముతోను దేవునిని ఆరాధించవలెను (యోహాను 4:24; 1కొరింథీ. 14:15). క్రొత్తనిబంధనలో పాటలు పాడిన యే సందర్భములోను వాయిద్య సంగీత పరికరములను ఉపయోగించలేదు, (మత్తయి 26:30; అపో.కా॥ 16:25; రోమా 15:9; 1కొరింథీ. 14:15-16; ఎఫెసీ. 5:19; కొలస్సీ. 3:16; హెబ్రీ 2:12; యాకోబు 5:13; హెబ్రీ 13:15; యోహాను 4:24). అయితే క్రీ॥శ॥ 666లో మొట్టమొదట ఆర్గాను అనే వాయిద్య సంగీత పరికరమును ఆరాధనలో ఉపయోగించటం ప్రారంభించారు. అయితే క్రీ॥శ॥ 1900 సం॥లో పెంతెకోస్తు సంఘము స్థాపించబడిన తరువాత ఆరాధనలో వివిధరకాలమైన డ్రమ్ములు, కంజర్లు, గిటారులు, చప్పట్లు, గంతులు, కేకలు వేయుట, స్త్రీలు బోధించుట, స్వస్థతలు, అద్భుతములు చేయుట మొ॥నవి అనేకము ప్రారంభమయ్యెను.

పితరులయుగములో ఇంత శాతమని ఆజ్ఞలేనప్పటికి పితరులు దశమ భాగములనిచ్చిరి (ఆది. 14:20, 28:22). ధర్మశాస్త్రయుగములో దశమభాగము ఇయ్యవలెననునది ఆజ్ఞ (లేవీ. 27:30-31; సంఖ్యా. 18:21-24). క్రొత్తనిబంధనలో కానుకలు వర్ధిల్లిన కొలదియు యియ్యవలెను, పాతనిబంధనలో కానుకలు లేవీయుల కొరకైతే, క్రొత్తనిబంధనలో కానుకలు ప్రత్యేకించి సువార్తపని కొరకై యున్నవి (1కొరింథీ. 16:1-2).

పితరుల యుగములో ఎటువంటి ఆహార నియమములు లేవు. అయితే మానవుడు నోవహు కాలమువరకు శాఖాహారి. తరువాతి నుండి మానవుడు మాంసాహారిగా మార్చబడెను. అయితే మాంసమును రక్తముతో తినరాదు (ఆది. 9:3-5). ధర్మశాస్త్రయుగములో ఆహారనియమములు కలవు, కొన్ని తినవచ్చును, కొన్ని తినరాదు. అయితే మాంసమును రక్తముతో తినరాదు (లేవీ 11; సంఖ్యా 14; లేవీ 17:11-12). క్రైస్తవ యుగములో ఎటువంటి ఆహార నియమాలు లేవు, అన్నియు తినవచ్చును, గాని విగ్రహములకు అర్పించబడిన వాటిని తినరాదు. అయితే మాంసమును రక్తముతో తినరాదు (1తిమోతి 4:4-5; 1కొరింథీ. 10:20; అపో.కా॥ 15:20).

**ముగింపు :**

- ఈలాగు దేవుని వాక్యమును సరిగా విభజించి ప్రతి విషయమును, అంశమును చదువుకొనవలెను.
- అప్పుడు యే యుగములో ఏలాగువుండెనో గ్రహించగలము.
- ఇప్పుడు యేమి చేయవలెనో గ్రహించి, అనుసరించగలము.

* * *

# 21. నిత్యజీవము

## I. దేవునిని మానవులు ఎందుకు నమ్ముకోవలెను ?

### 1. ఎందుకు నమ్ముకోరాదు :

భౌతిక సంబంధమైన వాటికొరకు దేవునిని విశ్వసించరాదు.

ధనము, పెండ్లి, పిల్లలు, అనారోగ్యం, ఆర్థిక అవసరతలు, ఉద్యోగము, చదువులు, పదవులు, సమాధులదొడ్డిలో స్థలం మొ॥నవి.

ఎక్కువ సందర్భములలో బోధకులు కూడా వీటికొరకు నమ్ముకొనుమని ప్రజలకు బోధించుచున్నారు.

- 1కొరింథీ. 15:19 – "ఈ జీవితకాలము మట్టుకే మనము క్రీస్తునందు నిరీక్షించు వారమైనయెడల మనుష్యులందరికంటే దౌర్భాగ్యులమైయుందుము".

### 2. ఎందుకు నమ్ముకోవలెను :

1తిమోతి 1:16 – నిత్యజీవము నిమిత్తము విశ్వసించవలెను.

యోహాను 3:15 – నశింపక నిత్యజీవము పొందుటకు క్రీస్తును విశ్వసించవలెను.

రోమా 6:23 – క్రీస్తు నిత్యజీవము నిచ్చును.

## II. నిత్యజీవము అనగానేమి ?

నిత్యజీవము (eternal life) అను పదమునందు రెండు పదములు కలవు,

1) నిత్య (eternal)

2) జీవము (life).

- మానవుడు రెండు భాగములు 1) శరీరము, 2) ఆత్మ. శరీరంనకు ప్రాణము (సుఖే, psuche) వుండును.
- ఆత్మకు జీవం (జోయె, zoe) వుండును. ప్రాణములేని శరీరము యేలాగు మృతమో, జీవంలేని ఆత్మ మృతమైయున్నది.
- శరీరమరణం ఒకనికి అనారోగ్యం, వృద్ధాప్యమును బట్టి ప్రాణంపోవుట వలన సంభవించును (physical death).
- ఆత్మీయ మరణం పాపము చేయుటవలన జీవము పోవుటవలన సంభవించును (spiritual death).
- అయితే, నిత్యజీవము (eternal life) అనగానేమి?
- మొట్టమొదటగా జీవము (life, zoe) అనగానేమో చూచుదము.

**1) జీవము అనగానేమి ?** 1యోహాను 3:14-16

| జీవము | మరణము |
|---|---|
| ప్రేమ | ప్రేమ లేకపోవుట / ద్వేషము |
| నీతి | దుర్నీతి |
| సత్యము | అబద్ధము |
| సమాధానము | దెబ్బలాట / కలహము / కొట్లాట |
| క్షమాపణ | పగ / కక్ష |
| దీనత్వం / సాత్వీకం | అతిశయం / గర్వం |
| ఓర్పు / సహనం | కోపము / ఆగ్రహము |
| యదార్థత | కపటము / వేషధారణ |
| పవిత్ర హృదయం / మంచి మనస్సు | అసూయ / మత్సరం / ఈర్ష్య |
| విధేయత / లోబడుట | ఎదురించుట / తిరుగుబాటు |
| దయ / జాలి / కనికరం | కఠిన హృదయం |
| పవిత్రత | మోహపుచూపు/వ్యభిచారం/జారత్వం |
| మంచి అలవాట్లు | త్రాగుడు / సిగరెట్లు / చెడు అలవాట్లు |

• జీవము అనగా ప్రేమ, అనగా దేవుని ప్రేమ. ఇక్కడ లేఖనము మనకు అందించిన ఆధారమును బట్టి దైవలక్షణములకు లేదా దేవుని స్వభావమునకు సంబంధించిన కొన్ని లక్షణములను వ్రాసుకొంటిమి. ఈ దేవుని లక్షణములను ఎవరు కలిగియుందురో వారు ఆత్మీయంగా జీవము గలవారు (జీవించుచున్నారు), ఎవరు మరణమునకు సంబంధించిన లక్షణములను కలిగియుందురో వారు ఆత్మీయముగా జీవములేనివారు (ఆత్మీయంగా మరణించిరి). దైవస్వభావములేని వ్యక్తి (ఆత్మ) ఆత్మీయంగా చచ్చిపోయాడు / మరణించెను.

**2) నిత్య (eternal) అనగానేమి ?**

నిత్య (eternal) (aionios - greek) అనగా నిత్యము, శాశ్వతముగా, అంతములేని, ముగింపులేని శాశ్వతమైన స్థితిని "నిత్యత్వము" అందురు. నిత్యజీవము అనగా ఈ జీవితము తదనంతరము, యుగాంతమందు నిత్యము, శాశ్వతముగా దేవుని సన్నిధిలో దేవుని కుమారుడుగా ఆనందముగా గడుపు స్థితినే నిత్యజీవము అందురు (తీతు 3:6-7).

నిత్య శిక్ష అనగా, ఈ జీవిత తదనంతరము, యుగాంతమందు నిత్యము, శాశ్వతముగా దేవుని యెడబాటు చెంది, చెడ్డలక్షణములు కలిగి, వేదనతో శిక్షింపబడు స్థితిని నిత్యశిక్ష లేదా నిత్యనరకము లేదా నిత్యనాశనము అందురు.

## III. నిత్యజీవము సంపాదించుకొనుట మరియు నిత్యజీవమును స్వతంత్రించుకొనుట :

ఒకడు నిత్యజీవమునకు వెళ్లేది లేదా నిత్యనాశనమునకు వెళ్ళేది, తాను ఈ భూమి మీద బ్రతికినప్పుడు అతడు స్వయముగా నిర్ణయించుకొనిన గమ్యమైయున్నది.

### 1) నిత్యజీవమును సంపాదించుకొనుట :

ఈ భూమిపై నీవు బ్రతికివున్నప్పుడు దేవుని సువార్తవిని యేసుక్రీస్తునందు విశ్వాసముంచి, బాప్తిస్మము పొందవలెను. ఈ నిత్యజీవమును నీకు యేసుక్రీస్తు తప్ప మరి యెవ్వరును ఇవ్వలేరు. యేసుక్రీస్తు నిత్యజీవమై యున్నాడు (యోహాను 3:15-16, 36, 5:24, 6:47, 17:3, 1యోహా. 5:10-12, 20, 10:10, 14:6, 1యోహా. 5:11). ఆత్మీయంగా చచ్చిపోయిన లేదా మరణించిన నీకు జీవమునిచ్చి బ్రతికించెను (ఎఫెస్సీ. 2:1, 4-5, రోమా 6:2-4, 23, 2తిమోతి 1:10, 1పేతురు 1:4).

అప్పుడు నీవు మరణంలో నుండి జీవములోనికి వచ్చుదువు, చచ్చిపోయిన నీవు బ్రతుకుదువు (మత్తయి 19:16-17, మార్కు 10:17, లూకా 18:18). మరణము నుండి జీవములోనికి దాటియున్నాడు (1యోహాను 3:14, యోహాను 5:24). అతడు పరలోకమందు పొందబోవు నిత్యజీవమునకు వారసుడై యున్నాడు.

### 2) నిత్యజీవమునకు వారసుడైన వాని జీవితము :


| | |
|---|---|
| మత్తయి 7:13-14 | – జీవమునకు పోవు ద్వారం యిరుకు, సంకుచితమునై యున్నది. |
| 1తిమోతి 4:8 | – దైవభక్తి కలిగి జీవించును. |
| రోమా 2:7 | – సత్క్రియను ఓపికగా చేయును, మహిమను, ఘనతను, అక్షయతను వెదకును. |
| రోమా 22 | – పరిశుద్ధముగా జీవించును (6:19-22). |
| 1పేతురు 3:10 | – చెడ్డమాటలు పలుకడు, కపటపు మాటలు చెప్పడు, కీడు చేయక మేలు చేయును, సమాధానముగా బ్రతుకును. |
| లూకా 12:15 | – లోభము లేకుండా బ్రతుకును. |
| తీతు 3:7 | – నిత్యజీవమును గూర్చిన నిరీక్షణతో బ్రతుకును. |
| ప్రకటన 2:10 | – మరణమువరకు నమ్మకముగ బ్రతుకును. |

**3) నిత్యజీవమును స్వతంత్రించుకొనుట :**

- స్వతంత్రించుకొనుట అనగా సొంతముగా కలిగియుండుట.
- ఇప్పుడు నిత్యజీవమును సంపాదించుకొని, వారసుడైన వ్యక్తి మరణము వరకు కాపాడుకొని జీవించినట్లయితే, తదనంతనము నిత్యజీవమును స్వతంత్రించు కొనును.

మత్తయి 19:23-27 - పునరుత్థానమందు నిత్యజీవమును స్వతంత్రించు కొనును.

మత్తయి 25:46 - తీర్పు తరువాత నీతిమంతులు నిత్యజీవమునకు, పాపులు నిత్యశిక్షకు పోవుదురు.




లూకా 16:19-31
1థెస్స. 4:13-18; 2పేతురు 3:10-13
మత్తయి 25:31-46

**ముగింపు :**

- దేవునిని నిత్యజీవము కొరకు విశ్వసించుము.
- మానవులకు నిత్యజీవము అనుగ్రహించుటకే యేసుక్రీస్తును దేవుడు పంపెను.
- యేసుక్రీస్తును విశ్వసిస్తే నీకు నిత్యజీవమునిచ్చును.

* * *

# ౨౨. పరిశుద్ధాత్మ

**ఉపోద్ఘాతము :**

- ప్రస్తుత రోజులలో పరిశుద్ధాత్మను గూర్చిన సరియైన అవగాహన లేదు.
- పరిశుద్ధాత్మను ఎవరి స్వార్థము కొరకు వారు ప్రస్తుతము వాడుకొనుచున్నారు.
- ప్రస్తుతము ఉన్న క్రైస్తవ సమాజము పరిశుద్ధాత్మను అవమానపరచునదై యున్నది.
- పరిశుద్ధాత్మను గూర్చిన సంపూర్ణమైన అవగాహన ఈ పాఠము ద్వారా నేర్చుకొందము.

1. **పరిశుద్ధాత్మకు వాడబడిన పదములు**

| | | |
|---|---|---|
| ఆత్మ | - | మత్తయి 4:1 |
| పరిశుద్ధాత్మ | - | లూకా 3:21 |
| దేవుని ఆత్మ | - | మత్తయి 3:16 |
| యెహోవా ఆత్మ | - | యెషయా 11:2 |
| ప్రభువు ఆత్మ | - | లూకా 4:18 |
| వేరొక ఆదరణకర్త | - | యోహాను 14:16 |
| క్రీస్తు ఆత్మ | - | రోమా 8:9 |
| సత్యస్వరూపియైన ఆత్మ | - | యోహాను 16:13 |
| నిత్యుడగు ఆత్మ | - | హెబ్రీ 9:14 |
| సంచకరవు | - | ఎఫెస్సీ. 1:14 |

2. **పరిశుద్ధాత్మ - వ్యక్తి మరియు శక్తి**

**వ్యక్తి :-**

| | |
|---|---|
| యోహాను 14:16-17 | - ఆయన |
| 1కొరింథీ. 2:10 | - పరిశోధించుచున్నాడు |
| 1కొరింథీ. 3:16 | - నివశించుచున్నాడు. |
| ఎఫెస్సీ. 4:30 | - దుఃఖపడును |
| అపో.కా॥ 19:2 | - పరిశుద్ధాత్ముడు |
| రోమా 8:26 | - సహవాసము చేయుచున్నాడు |

**శక్తి :-**

| | |
|---|---|
| అపో.కా॥ 2:4 | - వాక్‌శక్తి అనుగ్రహించును |
| 1కొరింథీ. 12:4-10 | - కృపావరముల నిచ్చును |
| అపో.కా॥ 13:10-11 | - గ్రుడ్డివానిగా చేసెను |

- పరిశుద్ధాత్మ శక్తిగల వ్యక్తియైయున్నాడు.

3. **పరిశుద్ధాత్మ దేవత్వము (God head Diety)లో ఒక వ్యక్తి :-** (తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు) - మత్తయి 3:16-17; యోహాను 14:16, 15:26; 1పేతురు 1:1-2

## I. అన్నికాలములలో పరిశుద్ధాత్ముడు ఉన్నాడు మరియు పనిచేయుచున్నాడు :

- పరిశుద్ధాత్ముడు నిత్యుడు - హెబ్రీ 9:14 - అన్నికాలములలో వున్నాడు మరియు పనిచేసెను. పరిశుద్ధాత్ముడు లేని కాలము లేదు.

1. సృష్టి సమయంలో వున్నాడు - ఆది. 1:2
2. సాక్ష్యపు గుడారపు నిర్మాణములో - నిర్గమ 35:30-33
3. న్యాయధిపతులకాలంలో - న్యాయాధి. 3:10, 6:34, 11:29, 14:6
4. రాజులకాలంలో - 1సమూ. 10:10, 11:6, 16:13; కీర్తన 51:11
5. బాప్తిస్మమిచ్చు యోహాను పుట్టుకలో - లూకా 1:14-15
6. యేసుక్రీస్తు : జననంలో (లూకా 1:34)
7. సంఘస్థాపనలో - అపొ.కా॥ 2అధ్యా॥
8. అపొస్తలులు ద్వారా - 9 కృపావరములు అనుగ్రహించుటలో-1కొరింథీ. 12:4-11.
9. ఆది క్రైస్తవులలో - అపొ.కా॥ 8:5-6, 12-17 - అపొస్తలుల హస్తనిక్షేపణ ద్వారా 1 లేదా 2 కృపావరములు పొందిరి (అపొ.కా॥ 19:6; రోమా 1:12)
10. నేడు క్రైస్తవులలో పనిచేయుచున్నాడు - అపొ.కా॥ 2:38-39, 2కొరింథీ. 1:22, గలతీ. 4:6, 1కొరింథీ. 6:19

## II. పరిశుద్ధాత్మ ద్వారా యేసుప్రభువు చేసిన కార్యములు :

(పరిశుద్ధాత్మ యేసుప్రభువుతో ఎలా పనిచేసెను)

1. జననంలో - లూకా 1:34-35, మత్తయి 1:20
2. సువార్త ప్రకటించెను - లూకా 4:17-18
3. దయ్యములను వెళ్ళగొట్టెను - మత్తయి 12:28
4. అద్భుతములు, స్వస్థతలు చేసెను - అపొ.కా॥ 2:22
5. చనిపోయిన వారిని బ్రతికించెను - యోహాను 11:43, 44
6. క్రీస్తును సిలువకు అప్పగించెను - హెబ్రీ 9:14
7. క్రీస్తు పునరుత్థానములో - రోమా 8:11

- ఎందుకు పరిశుద్ధాత్మ యేసుతో ఈ పనులు చేయించెను.
- యేసుక్రీస్తు దేవుని కుమారుడని విశ్వసించుటకు - యోహాను 20:30-31

## III. అపొస్తలులతో పరిశుద్ధాత్మ ఎలా పనిచేసెను :

1. అగ్నివలె పొందిరి - అపొ.కా॥ 2:1-4
2. 9 కృపావరములు ఇయ్యబడెను - 1కొరింథీ. 12:4-11
3. అన్యభాషలు మాట్లాడిరి - అపొ.కా॥ 2:4
4. వాక్యము బోధించిరి - అపొ.కా॥ 4:8, 13:9; 1కొరింథీ. 2:13
5. స్వస్థతలు, అద్భుతాలు చేసిరి - అపొ.కా॥ 5:15, 19:11,12, 14:3
6. గ్రుడ్డివానిగా చేసిరి - అపొ.కా॥ 13:10-11
7. ఆత్మలను వివేచించిరి - అపొ.కా॥ 5:3-5
8. కృపావరమును ఇచ్చిరి - అపొ.కా॥ 8:17-18, 19:6
9. వాక్యము వ్రాసిరి - ఎఫెస్సీ. 3:5
10. సర్వలోకమునకు పంపబడిరి - అపొ.కా॥ 13:2-4

- పరిశుద్ధాత్మ అపొస్తలులతో ఎందుకు ఈ పనులు చేయించెను.
- దేవుని వాక్యము స్థిరపరచుటకు-మార్కు 16:20; అపొ.కా॥ 14:3; హెబ్రీ 2:2-4

## IV. ఆది క్రైస్తవులలో పరిశుద్ధాత్మ చేసిన కార్యములు :

1. హస్తనిక్షేపణ ద్వారా పొందిరి - అపొ.కా॥ 8:14-18, 6:6
2. ఒకటి లేదా రెండు కృపావరములు పొందిరి - అపొ.కా॥ 19:6, రోమా 1:12, 1కొరింథీ. 14:13
3. సువార్త ప్రకటించిరి - అపొ.కా॥ 8:4-5, 6:10
4. పంపబడిరి - అపొ.కా॥ 13:4
5. అద్భుతములు, సూచకక్రియలు చేసిరి - అపొ.కా॥ 8:6

- సంఘము క్షేమాభివృద్ధి చెందుటకు - 1కొరింథీ. 14:3-26

## V. కృపావరములు నిలిచిపోయెను :

1. కృపావరములు - 9 : 1కొరింథీ. 12:8-10
    1. బుద్ధి వాక్యము
    2. జ్ఞాన వాక్యము
    3. విశ్వాసము
    4. స్వస్థపరచుట
    5. అద్భుత కార్యము
    6. ప్రవచన వరము
    7. ఆత్మల వివేచన
    8. నానావిధ భాషలు
    9. భాషల అర్థము చెప్పుశక్తి

2. అపొస్తలులు హస్తనిక్షేపణ ద్వారా యిచ్చిరి – అపొ.కా॥ 8:14–18, 6:, 19:6, రోమా 1:12
3. 1 లేదా 2 కృపావరములు పొంది పనిచేసిరి – అపొ.కా॥ 8:6, 8:4–5, 6:10, 13:4; 1కొరింథీ. 14:1–4
4. వాక్యము స్థిరపరచబడుటకు ఇచ్చెను – మార్కు 16:20
5. వాక్యము వ్రాయబడుటకు ఇచ్చెను – ఎఫెసీ. 3:5
6. కృపావరములు పూర్ణమైనది (బైబిలు) వచ్చిన తరువాత నిలచిపోవును – 1కొరింథీ. 13:8–12. భాషలు నిలిచిపోవును – 1కొరింథీ. 13:8.
7. వాక్యము స్థిరపరచబడెను – హెబ్రీ 2:2–4
8. వాక్యము పూర్ణము – 2తిమోతి 3:16
9. దేవుని వాక్యమునకు కలుపరాదు, తీసివేయరాదు – ప్రకటన 22:18–19

- సంఘము స్థాపించబడిన తరువాత దేవుడు పరిశుద్ధాత్మ ద్వారా కృపావరముల నిచ్చెను. అవి అన్నియు మొదటి శతాబ్ధంలో పనిచేసెను. క్రొత్తనిబంధనను సంపూర్తి చేసిరి. వాక్యము స్థిరపరచబడెను. అద్భుతములు శాశ్వతంగా నిలిచిపోయెను.
- 2తిమోతి 4:20 – త్రోఫీము రోగియాయెను. మొదటి శతాబ్దపు చివరిలోనే కృపావరములు నిలిచిపోయెను. ద్వితీ. 13:1–4; మత్తయి 24:23–24; 1థెస్స. 2:8–12.

## VI. నేడు క్రైస్తవులతో పరిశుద్ధాత్మ చేయు కార్యములు :

1. అపొ.కా॥ 2:38–39 – బాప్తిస్మము పొందితే పరిశుద్ధాత్మ వరం పొందుదుము.
2. రోమా 8:14–16 – దేవుని పిల్లలమని గుర్తింపు (గలతీ. 4:6; రోమా 8:16).
3. ఎఫెసీ. 1:14 – పొందబోవు మన స్వాస్థ్యమునకు సంచకరువు.
4. గలతీ. 4:6 – మన హృదయములో నివసించును.
5. రోమా 8:4 – వాక్యము ద్వారా నడిపించును.
6. రోమా 8:26 – మన పక్షముగా విజ్ఞాపన చేయును.
7. ఎఫెసీ. 6:18 – ప్రార్థనలో సహాయం చేయును.
8. 1పేతురు 1:1 – పరిశుద్ధపరచును (2థెస్స. 2:13)
9. ఎఫెసీ. 3:15 – అంతరంగ పురుషుని బలపరచును.
10. తీతు 3:5 – నూతన స్వభావం కలుగజేయును.
11. 2కొరింథీ. 3:18 – క్రీస్తు పోలికగా మార్చును.
12. రోమా 8:11 – రెండవ రాకడలో మృతులలో నుండి లేపును.
13. ఎఫెసీ. 4:30 – విమోచన దినమువరకు అనగా మనము నిత్యజీవమును స్వతంత్రించుకొనేంత వరకు పనిచేయును.

## VII. పరిశుద్ధాత్మ ఎవరికి ఎలా అనుగ్రహించబడెను :

1. బాప్తిస్మమిచ్చు యోహానుకు పుట్టుకతోనే అనుగ్రహించబడెను - లూకా 1:15
2. యేసుక్రీస్తు పావురమువలె పొందెను - మత్తయి 3:16, లూకా 3:22
3. అపొస్తలులు అగ్నివలె - అపొ.కా॥ 2:1-4
4. ఆది క్రైస్తవులకు హస్త నిక్షేపణ ద్వారా - అపొ.కా॥ 8:14-18, 6:6
5. కొర్నేలి యింటిలో కూడికొనినప్పుడు - అపొ.కా॥ 10:44-46
6. అందరికి వర్తించేది - బాప్తిస్మము పొందితే - అపొ.కా॥ 2:38-39

- ఒక్కొక్కరు పరిశుద్ధాత్మను ఎలా పొందిరో, ఆలాగు మరొకరికి జరుగలేదు. అయితే, నేడు అందరికి వర్తించేది - బాప్తిస్మము పొందినప్పుడు పరిశుద్ధాత్మను పొందుదుము.

## VIII. క్రైస్తవునిలోనున్న పరిశుద్ధాత్మను కాపాడుకొనుము :

1. ఎఫెసీ. 4:30 - దుఃఖపడునట్లు
2. మత్తయి 12:31-32 - పరిశుద్ధాత్మకు వ్యతిరేకముగా పాపము చేస్తే క్షమాపణ లేదు.
3. కీర్తన 51:11 - పాపము చేస్తే వెళ్ళిపోవును.
4. 1థెస్స. 5:19 - ఆత్మను ఆర్పకుడి.

**ముగింపు :**

- అన్నికాలములలో పరిశుద్ధాత్ముడు పనిచేసెను, నేడు కూడా పనిచేయుచున్నాడు.
- క్రీస్తు సంఘములో మరియు విశ్వాసులలో నివసించును.
- నీవు బాప్తిస్మము పొందినప్పుడు నీలోనికి వచ్చి, నీలో నివసించును. నీలో ఉండి నిన్ను బలపరచును. శక్తినిచ్చి క్రీస్తు స్వరూపము ఏర్పడునట్లు చేయును.
- నిన్ను పరలోకం చేర్చును.

* * *

# 23. సంఘము

**ఉపోద్ఘాతము :**

- సంఘమును గూర్చి కూడా మనకు దేవుడు బైబిలునందు బోధించుచున్నాడు.
- మనము బైబిలునందలి అనేక అంశాలను నేర్చుకొనుచున్నట్లు గాని, బైబిలు అంశమైయున్న సంఘమును గూర్చి కూడా నేర్చుకొనవలెను.
- ఈ రోజులలో సంఘమును గూర్చి ఎవరూ, ఎక్కడా బోధించుట లేదు.
- ఇది బైబిలు అంశము కాదా !
- బైబిలు అంశమైయున్న సంఘమును గూర్చి ఈ పాఠములో నేర్చుకొందము.

**I. సంఘము అనగానేమి ?** 1కొరింథీ. 1:2


Ekklesia (ఎక్లేషియ) = called out, బయటకు పిలువబడినవారు

Church (English)

సంఘము (తెలుగు)

- బయటకు పిలువబడిన వారియొక్క సమూహము. రక్షింపబడినవారి గుంపు, బిల్డింగు కాదు.

**II. ఎక్కడ నుండి ఎక్కడికి పిలువబడిన వారు ?**




1. కొలస్సీ. 1:13 – అంధకారములో నుండి క్రీస్తులోనికి
2. అపో.కా॥ 26:16–18 – చీకటిలో నుండి వెలుగులోనికి,
   – సాతాను అధికారంలో నుండి దేవుని వైపునకు
3. 1పేతురు 2:9 – చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన వెలుగులోనికి
4. అపో.కా॥ 2:40 – మూర్ఖులగు ఈతరము వారికి వేరై రక్షణ పొందినవారు.
5. హెబ్రీ 3:1 – పరలోకంలో వెళ్ళేందుకు పిలువబడినవారు.

## III. ఎందుకు పిలువబడ్డారు :

1. 1కొరింథీ. 1:2 – పిలువబడినవారు (సంఘము)

    (1) పరిశుద్ధపరచబడినవారై

    (2) పరిశుద్ధులుగా ఉండుటకు (జీవించుటకు).
2. 1పేతురు 2:9 – పిలిచిన వారి గుణాతిశయములను ప్రచురము చేయు నిమిత్తము (సువార్త ప్రకటన చేయుటకు).
3. 1థెస్స. 4:7 – పరిశుద్ధులగుటకు (రోమా 1:2).
4. ఎఫెసీ. 4:3 – ఒక్కటే నిరీక్షణ యుండుటకు (నిరీక్షణతో బ్రతుకుటకు)
5. రోమా 1:7 – క్రీస్తు వారుగా (క్రైస్తవులుగా) వుండుటకు పిలువబడ్డాము.
6. 1కొరింథీ. 7:24 – దేవునితో సహవాసము కలిగివుండుటకు
7. ఎఫెసీ. 4:2 – దీర్ఘశాంతముతో, సంపూర్ణ వినయముతో, సాత్వీకముతో నడుచుకొనుటకు.
8. కొలస్సీ. 3:15 – సమాధానముగ బ్రతుకుటకు (1కొరింథీ. 7:15)
9. 1థెస్స. 4:7 – పరిశుద్ధులుగా బ్రతుకుటకు (1పేతురు 1:16)
10. 1తిమోతి 6:12 – నిత్యజీవము పొందుటకు (హెబ్రీ 9:15).
11. 1తిమోతి 2:19–23 – అన్యాయము సహించుటకు, దూషింపబడి బదులు దూషింపకుండుటకు, శ్రమ పెట్టబడి బెదిరింపకుండుటకు, న్యాయముగా తీర్పు తీర్చు దేవునికి అప్పగించుకొనుటకు.
12. 1పేతురు 3:8–9 – ఏక మనస్కులై యుండుటకు, ఒకరి సుఖదుఃఖములలో పాల్గొనుటకు, సహోదరప్రేమ కలగియుండుటకు, కరుణా చిత్తులుగా వుండుటకు, ఆశీర్వాదమునకు వారసులగుటకు, కీడుకు ప్రతికీడు, దూషణకు ప్రతిదూషణ చేయక దీవించుటకు,
13. 1పేతురు 5:16 – నిత్యమహిమకు

- క్రైస్తవులు లోకములోనుండి వేరై పాపము లేకుండా, పరిశుద్ధులుగా, నీతిమంతులుగా బ్రతుకుటకు పిలువబడ్డారు.

## IV. సంఘమును గూర్చిన ప్రవచనములు :

1. ఎఫెసీ. 3:8–11 – జగత్తుపునాదికి ముందే నిర్ణయించెను.
2. ఆది. 22:18–19 – భూలోక వంశములన్నియు ఆశీర్వదింపబడును (సంఘము నందు).
3. 2సమూ. 7:12 – దావీదు సంతానములో నుండి వచ్చిన వ్యక్తి (క్రీస్తు) మందిరము (సంఘము) కట్టును.
4. యెషయా 2:2–3 – అంత్యదినములలో సీయోను (యెరూషలేము)లో స్థాపించబడును, అప్పుడు అన్యులు దానిలోనికి గుంపులుగా వస్తారు (మీకా 4:1–2).

5. దానియేలు 2:44 – రోమా రాజుల కాలంలో స్థాపించబడును.
6. మత్తయి 16:18 – క్రీస్తు వాగ్దానము చేసెను.
"ఈ బండ మీద నా సంఘమును కట్టుదును"
7. అపో.కా॥ 1:6–8, 12 – యెరూషలేములో వేచి వుండమని చెప్పెను.

- సంఘము దేవుని యొక్క హృదయంలోనికి వచ్చిన ఆలోచనయైయున్నది, ఒక మానవ ఆలోచన కాదు. దానిని గూర్చి ముందుగానే ప్రవచించెను.

## V. సంఘస్థాపన - అపో.కా॥ 2 అధ్యా॥

- యుగయుగములలో ప్రవచించబడిన సంఘము అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయములో స్థాపించబడెను.

1. స్థాపకుడు – క్రీస్తు
2. ఏ పట్టణంలో – యెరూషలేము
3. ఏ సంవత్సరం – క్రీ॥శ॥ 33 1/2
4. ఏ దినం – పెంతెకోస్తు పండుగ దినం
5. ఎంతమందితో – 3000 మంది చేర్చబడిరి (సంఘములో)
6. ఏ సంఘము – "క్రీస్తు సంఘము" స్థాపించబడెను

## VI. సంఘమును ఎందుకు స్థాపించెను ?

- క్రొత్తనిబంధనయందు "క్రీస్తునందు" అనగా "క్రీస్తు సంఘము"నందు అని అర్థము

1. ఎఫెస్సీ. 1:4–6 – దేవుని కుమారులుగా తయారయ్యే చోటు.
2. ఎఫెస్సీ. 4:11 – క్రీస్తు సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత సాధించుటకు
3. ఎఫెస్సీ. 4:15 – క్రీస్తు వలె ఉండుటకు ఎదుగుచోటు.
4. ఎఫెస్సీ. 4:16 – ఆత్మీయ అభివృద్ధి చెందేచోటు.

- ఎందుకు పిలువబడితిమి అను అంశము క్రింద చెప్పబడిన వచనములు కూడా చూడుము.
- సంఘము ఒక వ్యక్తి ఆత్మీయంగా అభివృద్ధి చెంది, పరలోకం వెళ్లే చోటైయున్నది. అంతేగాని, మరింతగా పాడైపోవు చోటుకాదు.

## VII. సంఘమును క్రీస్తు సంఘమనే ఎందుకు పిలువవలెను ?

1. మత్తయి 16:18 – క్రీస్తు "తన" సంఘమును కట్టెను (స్థాపకుడు)
2. ఎఫెస్సీ. 1:22, కొలస్సీ. 1:18 – సంఘమను శరీరమునకు "క్రీస్తు శిరస్సు".
3. ఎఫెస్సీ. 1:22 – "సంఘము క్రీస్తు శరీరము"
4. అపో.కా॥ 20:28 – స్వరక్తమిచ్చి సంపాదించిన "తన సంఘము"
5. 1పేతురు 2:6 – మూలరాయి క్రీస్తు – దీని మీద కట్టబడెను.

6. 1కొరింథీ. 3:11 – పునాది క్రీస్తు – దీని మీద కట్టబడెను.
7. ఎఫెస్సీ. 5:22-33 – సంఘమను భార్యకు భర్త (శిరస్సు) క్రీస్తు.
8. ఎఫెస్సీ. 5:25-27 – సంఘము కొరకు క్రీస్తు తన్నుతాను అప్పగించుకొనెను.
9. రోమా 16:16 – "క్రీస్తు సంఘము"


## VIII. ఎవరైనను ఇంకొక సంఘమును స్థాపించవచ్చునా ?

1కొరింథీ. 1:13 – పౌలు అడిగిన ప్రశ్నలు :

1. క్రీస్తు విభజింపబడెను ? – లేదు
2. పౌలు సిలువవేయబడెనా ? – లేదు
3. పౌలు నామమును బాప్తిస్మము పొందితిరా ? – లేదు


## IX. సంఘము వీటితో పోల్చబడెను :

**1. క్రీస్తు శరీరముతో పోల్చబడెను** – ఎఫెస్సీ. 1:23, కొలస్సీ. 1:18




- శిరస్సు–క్రీస్తు మరియు శరీరము–సంఘము (ఎఫెస్సీ. 1:23; కొలస్సీ. 1:18), అవయవాలు – సంఘసభ్యులు (1కొరింథీ. 12:27; ఎఫెస్సీ. 5:25-30, 4:25).
- **ఎందుకు పోల్చబడెను :** క్రీస్తును నీ శిరస్సుగా అంగీకరించాలి. శిరస్సు పరిపాలనలో వుండాలి. ప్రతి అవయవం పనిచెయ్యాలి (రోమా 12:6-8). సభ్యులందరు సమానము (1కొరింథీ. 12:12-13). ఒకరికొకరు పరిశుద్ధమైన సంబంధాలు కలిగి యుండవలెను (ఎఫెస్సీ. 4:25, 31-32).

**2. దేవుని కుటుంబముతో పోల్చబడెను –**




**దేవుని కుటుంబము**

దేవుని కుటుంబము – ఎఫెస్సీ. 2:19, 3:14
తండ్రి – దేవుడు, మత్తయి 23:8-9
జ్యేష్ఠుడు – క్రీస్తు, రోమా 8:29
మనము – సహోదరులము, మత్త. 23:8, హెబ్రీ 2:11-12

- **ఎందుకు పోల్చబడెను :** సంఘము కుటుంబము వలె జీవించవలెను, కుటుంబ వాతావరణము – ప్రేమ, ఆప్యాయత, ఆనందము, సమాధానము, క్షమాపణ, ఓర్పు, సహనం, బాధ్యత వుండవలెను.

**3. దేవుని మందిరముతో పోల్చబడెను –** 1కొరింథీ. 3:16–17; 1తిమోతి 3:14,15




- **ఎందుకు పోల్చబడెను :** దేవాలయం పరిశుద్ధముగా వుండాలి, సభ్యులు చక్కగా అమర్చబడాలి, దేవునికి నివాస స్థలముగా కట్టబడాలి. మరొక పునాది వేయరాదు. వేయబడిన ఆ పునాది మీద కట్టబడాలి. మందిరములో ఆరాధన జరుగవలెను.

4. భార్యభర్తల సంబంధముతో – ఎఫెసీ 5:22–33

    భార్య – క్రీస్తు

    భర్త – సంఘము

- **ఎందుకు పోల్చబడెను :** సంఘానికి శిరస్సు క్రీస్తు, భార్యకు శిరస్సు భర్త, శరీరము శిరస్సుకు లోబడును, నియంత్రణలో వుండును, క్రీస్తు సంఘమును సంరక్షించును, పోషించును, ప్రాణము పెట్టెను.

## X. విశ్వాస భ్రష్టత్వము :

క్రీ॥శ॥ 33 1/2 సం॥లో యేసుక్రీస్తుచే క్రీస్తు సంఘము స్థాపించబడెను. క్రీస్తు ఒక్క తన సంఘమును స్థాపిస్తే (క్రీ॥శ॥ 33 1/2 సం॥) మరి అనేక సంఘాలు ఏలాగు వచ్చెను.

విశ్వాసభ్రష్టము (Apostacy)లో పుట్టుకొని వచ్చెను. విశ్వాస భ్రష్టత్వము అనగా సత్యములోనుండి తొలగిపోవుట (1తిమోతి 4:1–3; అపొ.కా॥ 20:29–30; 2థెస్స. 2:1–12).

విశ్వాసభ్రష్టత్వములో వచ్చిన మొట్టమొదటి మతశాఖ రోమన్ కథోలిక్ సంఘము, తరువాత అనేక మతశాఖలు వచ్చెను.

క్రీ॥శ॥ 606 – రోమన్ కథోలిక్ సంఘం – బోనఫేస్ III

క్రీ॥శ॥ 1054 – ఈస్ట్రన్ ఆర్థొడాక్స్ – మైఖేల్ సెరులేరియస్

క్రీ॥శ॥ 1520 – లూథరన్ సంఘము – మార్టిన్ లూథర్

క్రీ॥శ॥ 1525 – మెన్నోనైట్ – మెన్నో సైమన్

క్రీ॥శ॥ 1534 – చర్చ్ ఆఫ్ ఇంగ్లాండ్ – కింగ్ హెన్రీ VIII

క్రీ॥శ॥ 1536 – ప్రెస్బుటేరియన్ – జాన్ కాల్విన్
క్రీ॥శ॥ 1607 – బాప్టిస్టు – జాన్స్మిత్
క్రీ॥శ॥ 1789 – ఎపిస్కోపల్ చర్చ్ – విలియం వైట్
క్రీ॥శ॥ 1739 – మెథడిస్ట్ చర్చ్ – జాన్వెస్లీ
క్రీ॥శ॥ 1820 – బ్రదరన్ అసెంబ్లీ – జార్జ్ ముల్లర్
క్రీ॥శ॥ 1821 – ప్లైమౌత్ బ్రదరిన్ – ప్లైమౌత్
క్రీ॥శ॥ 1826 – చర్చ్ ఆఫ్ గాడ్ – జాన్వేన్ బ్రేసర్
క్రీ॥శ॥ 1830 – అడ్వన్టిస్ట్ – విలియమ్ మిల్లర్
క్రీ॥శ॥ 1844 – సెవెంత్ డే – ఎలెన్ జి. వైట్
క్రీ॥శ॥ 1872 – యెహోవా విట్నెస్ – ఛార్లెస్ రసెల్
క్రీ॥శ॥ 1878 – సాల్వేషన్ ఆర్మీ – విలియమ్ బూత్
క్రీ॥శ॥ 1880 – మార్మోను (లేటర్ డే సెయింట్స్) – జోసఫ్ స్మిత్
క్రీ॥శ॥ 1900 – పెంతెకోస్తు – ఛార్లెస్ స్కాట్
క్రీ॥శ॥ 1907 – చర్చ్ ఆఫ్ గాడ్ ఇన్ క్రైస్ట్ – చార్లెస్ హారిసన్ మేసన్
క్రీ॥శ॥ 1914 – అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ – కొన్ని పెంతుకోస్తు సంఘాలు కలిసి
క్రీ॥శ॥ 1923 – ప్రవచన దేవుని సంఘము – ఎ.జె. టామ్లిన్సన్
క్రీ॥శ॥ 1926 – జి.డి.యమ్. – బౌడెన్ & బీర్
క్రీ॥శ॥ 1938 – హెబ్రోను – భక్తసింగ్
క్రీ॥శ॥ 1938 – ఎల్.ఇ.ఎఫ్. – జాషువా డానియేల్
క్రీ॥శ॥ 1938 – బైబిల్ మిషన్ – దేవదాసు
క్రీ॥శ॥ 1938 – జీసస్ కాల్స్ – దినకరన్
క్రీ॥శ॥ 1938 – ఐ.పి.సి. – పి.యమ్. సామ్యేలు
క్రీ॥శ॥ 1938 – మన్నా పెంతెకోస్తు – పి.యల్. పరంజ్యోతి
క్రీ॥శ॥ 1947 – సి.ఎస్.ఐ. – కొన్ని మతశాఖలు కలిసి
క్రీ॥శ॥ 1957 – యునైటెడ్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ – ఎవాంజిలికల్ చర్చ్ & రిఫార్మడ్ చర్చ్ కలసి
క్రీ॥శ॥ 1970 – సి.యన్.ఐ. – కొన్ని మతశాఖలు కలిసి

**ముగింపు :**

- క్రీస్తు తన స్వరక్తమిచ్చి క్రీస్తు సంఘమును స్థాపించెను.
- క్రీస్తు సంఘము క్రీస్తు రక్తముచే రక్షించబడిన వారియొక్క సమూహమైయున్నది.
- మతశాఖలు దేవుని యేర్పాటు కాదు, మానవులు స్థాపించిరి, అందులో రక్షణలేదు.
- క్రీస్తు సంఘము మానవులు రక్షించబడి, ఆత్మీయంగా అభివృద్ధిచెంది పరలోకమునకు వెళ్లు చోటైయున్నది.

# 24. క్రొత్త జన్మ (బాప్తిస్మము)

- క్రొత్త జన్మ = దేవునికి జన్మించుట, యోహాను 1:12-13, 3:6-9

## I. క్రొత్తగా జన్మించుటను గూర్చి యేసు బోధించెను. యోహాను 3:3-6

- ఒకడు క్రొత్తగా జన్మించితేనే గాని అతడు దేవునిరాజ్యమును చూడడు.
- ఒకడు నీటిమూలముగాను, ఆత్మమూలముగాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశించడు.
- శరీరమూలముగా జన్మించినది శరీరమును (భౌతిక జన్మ), ఆత్మమూలముగా జన్మించినది ఆత్మయునై (ఆత్మీయ జన్మ) యున్నది.
- క్రొత్తగా జన్మించుట అనగా బాప్తిస్మము పొందుట.

## II. బాప్తిస్మము అనగానేమి ?

- బాప్టైజో (baptizo) – ముంచుట, పాతిపెట్టుట (immerse, die, burry)
- రాంటెజో (rantizo) – చిలకరింపు (sprinkling)
- కటాచియో (katacheo) – కుమ్మరింపు (pouring)

## III. బాప్తిస్మము ఎవరి ఆజ్ఞయైయున్నది

1) దేవుని సంకల్పమైయున్నది – లూకా 7:29-30
2) యేసుక్రీస్తు ఆజ్ఞయైయున్నది – మత్తయి 28:16-20
3) పేతురు ఇచ్చిన ప్రత్యుత్తరమైయున్నది – అపో.కా॥ 2:38

- బాప్తిస్మము దేవుని ఏర్పాటైయున్నది, మానవులు పెట్టినది కాదు.

## IV. బాప్తిస్మము ఎందుకు పొందవలెను ?

ఎ. ఎందుకొరకు కాదు :

1. పెండ్లి చేసుకొనుట కొరకు
2. ఉద్యోగాల కొరకు
3. కాలేజీలో సీట్లకొరకు
4. భౌతిక దీవెనల కొరకు, విజయాల కొరకు
5. అనారోగ్యం పోవుటకొరకు
6. సమాదుల దొడ్డిలో స్థలం కొరకు
7. తల్లిదండ్రులను సంతోషపెట్టుటకు
8. భార్యను/భర్తను సంతోషపెట్టుటకు
9. సువార్తకుని సంతోషపెట్టుటకు
10. క్రైస్తవుడనే సర్టిఫికెట్ కొరకు
11. రాజకీయాల కొరకు
12. పోస్టులు / పదవుల కొరకు

బి. ఎందుకు పొందవలెను ? :

1. అపో.కా॥ 2:38 – పాపక్షమాపణ కొరకు
2. అపో.కా॥ 22:16 – పాపములు కడిగివేసుకొనుటకు

3. మార్కు 16:16 – రక్షింపబడుటకు
4. యోహాను 3:3–6 – దేవునికి పుట్టుటకు (పైనుండి)
5. యోహాను 3:3–6 – దేవుని రాజ్యంలో ప్రవేశించుటకు
6. గలతీ. 3:27 – క్రీస్తును ధరించుకొనుటకు
7. 1కొరి:తీ. 12:13 – క్రీస్తుశరీరం(సంఘము)లో అవయవము(సభ్యుడు)అగుటకు
8. అపొ.కా॥ 2:38 – పరిశుద్ధాత్మను పొందుటకు
9. రోమా 6:4 – నూతనజీవం పొంది నడచుకొనుటకు
10. గలతీ. 3:24 – నీతిమంతుడగుటకు
11. ఎఫెస్సీ. 2:1, 4–5–ఆత్మీయముగా చచ్చిపోయిన మనము బ్రతుకుటకు (జీవం)
12. అపొ.కా॥ 2:40 – సంఘముతో చేర్చబడుటకు (సభ్యుడగుటకు)
13. 1కొరింథీ. 12:12–13 – క్రీస్తు శరీరం (సంఘము)లో చేర్చబడుటకు
14. మత్తయి 28:19–20 – క్రీస్తు శిష్యులగుటకు

## V. బాప్తిస్మములో యేమి జరుగును - రోమా 6:3-6

రోమా 6:3–6 – క్రీస్తుతో పాటు :–

1. సిలువ వేయబడుతున్నావు (పాపముల విషయంలో చచ్చిపోతున్నావు).
2. పాతిపెట్టబడుతున్నావు (పాపములను పాతిపెట్టుచున్నావు)
3. తిరిగి లేస్తున్నావు (నూతనజీవము / నూతన సృష్టి / నూతన జన్మ)

## VI. బాప్తిస్మము ఎవరు పొందవలెను.

1. సువార్త ప్రకటించబడవలెను – రోమా 10:15
2. వినువారు – రోమా 10:14
3. విశ్వసించినవారు – రోమా 10:17
4. మారుమనస్సు పొందినవారు – అపొ.కా॥ 2:38
5. క్రీస్తును ఒప్పుకొనినవారు – అపొ.కా॥ 8:36–38; మత్తయి 16:16–18
6. బాప్తిస్మము పొందవలెను – మార్కు 16:16; అపొ.కా॥ 2:38
7. సంఘములో చేర్చబడవలెను – అపొ.కా॥ 2:47

## VII. సరియైన బాప్తిస్మము ఏది.

- సత్యము విని, గ్రహించిన తరువాత పొందు బాప్తిస్మము.
- బాప్తిస్మములో ఇంతవరకు చెప్పిన విషయములన్నియు జరిగినట్లయిన అది సరియైన బాప్తిస్మమైయున్నది (IVబి).
- క్రీస్తుయొక్క సంఘములో పొందవలెను.

## VIII. బాప్తిస్మము ఎప్పుడు పొందవలెను :

**ఎ. ఎప్పుడు పొందరాదు :** జనవరి 1, పుట్టినరోజు, పెండ్లిరోజు, ఉద్యోగం వచ్చినరోజు, బిడ్డ పుట్టినాడని, మేలు జరిగినప్పుడు, అని ఒకరోజు పెట్టుకొని పొందరాదు. ... (సహజంగా) జరుగవలెను.

**బి. ఎప్పుడు పొందవలెను :**

1. అపొ.కా॥ 2:37-38 - వాక్యం అర్థమైన వెంటనే
2. అపొ.కా॥ 8:36 - త్రోవలోనే, ప్రయాణం మధ్యలోనే
3. అపొ.కా॥ 16:30-33 - అర్ధరాత్రి వేళ
4. అపొ.కా॥ 2:37-41 - వాక్యము అర్థమైన వెంటనే

## IX. ఒకవేళ తప్పుగా బాప్తిస్మము పొందితే యేమి చేయవలెను :

- బాప్తిస్మము ఎందుకు పొందవలెనో IV-బి లో చూసాము.
- ఒకవ్యక్తి బాప్తీస్మము పొందునప్పుడు అవియన్నియు జరుగవలెను, లేకపోతే ఆవ్యక్తి రక్షించబడలేదు.
- వాక్యం వినకుండ తెలియక బాప్తిస్మము పొందితే అది బాప్తిస్మమే కాదు.
- ఎందుకు పొందకూడదో అందుకొరకు పొందితే (IV-ఎ చూడుము) అది బాప్తిస్మమే కాదు.
- మతశాఖలు తప్పు అని తెలియక అందులో పొందితే అపొ.కా॥ 19:1-7 - సరియైన బాప్తిస్మము పొందవలెను.

**ముగింపు :**

- బాప్తిస్మము ఒక దైవ కార్యము. దేవుడు మానవులను రక్షించుటకు ఏర్పరచెను.
- దేవుని సంకల్పమంతయు నేర్చుకొని, బాప్తిస్మము పొందుదము.
- పరలోకము వెళ్లుదము.

* * *